

విజయవాడలో పుస్తక ప్రదర్శన సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సమావేశాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, చిత్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, మేయర్ శ్రీధర్, కలెక్టర్ లక్ష్మీకాంతం తదితరులు

ఈనాడు అమరావతి

మంగళవారం 2 జనవరి 2018 | 20 పేజీలు

కార్పొరేషన్‌లో... కొను 'గోల్‌మాల్'...

- తోపుడు బండ్ల కొనుగోలులో అధిక ధరలు
- గుంటూరు కంటే రూ.1786 అధికం
- స్వచ్ఛాంధ్ర మిషన్ నిధులతో భారీ వాహనాలు
- రూ.41 కోట్లు వెచ్చించి భారీగా కొనుగోలు



ఈనాడు, అమరావతి

ఒకే రకమైన పరికరం.. అక్కడ కేవలం రూ.8,893.61 ధర పలికింది. అదే పరికరం కేవలం 30 కిలోమీటర్ల దూరంలో రూ.10,680 వరకు పలికింది. అవును ఇది నిజం. ఒక్క పరికరంపై దాదాపు రూ.1786 వరకు నష్టం. అంటే 1204 పరికరాలపై రూ.21.50లక్షలు నష్టం. అంతే మొత్తం ఆ సరఫరాదారుకు లాభం. ఒక వైపు రాష్ట్ర వ్యాప్తంగా ధర విషయంలో వివాదం నెలకొంటే ఘనత వహించిన విజయవాడ నగరపాలక సంస్థ అత్యధిక మొత్తానికి కొనుగోలు చేసింది. పైగా తమకు ప్రభుత్వ ధర కంటే 10.9శాతం తక్కువకే వచ్చినట్లు జబ్బలు చరుచుకుంటోంది.

ఇదంతా ఒక పథకం ప్రకారం జరిగింది. కేవలం సింగిల్ టెండర్‌ను ఆమోదించి ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా పారదర్శకంగా నిర్వహించామని చెబుతోంది. కేవలం చెత్తను ఎత్తే తోపుడు బండ్ల వ్యవహారంలోనే ఇంత గోల్‌మాల్ జరిగితే.. రూ. 40 కోట్లు వెచ్చించి కొనుగోలు చేస్తున్న భారీ యంత్రాల్లో ఎంత దాగున్నదోనన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. చెత్తను ఎత్తే తోపుడు బండ్ల(పుష్‌కార్టులు) కొనుగోలులో జరుగుతున్న అవినీతి వ్యవహారాన్ని గతంలోనే 'ఈనాడు' బయటపెట్టింది. దీనిపై విజిలెన్సు విచారణ జరుగుతోంది. అయినా ఎవరూ ముందుకు రాలేదని టెండర్లను రద్దు చేసినట్లే చేసి అధిక మొత్తానికే కొనుగోలు చేశారు. ఇప్పటికే గుత్తేదారు సగానికి పైగా సరఫరా చేశారు. ఇదే పుష్‌కార్టులు గుంటూరు నగరపాలక సంస్థ కేవలం రూ. 8,893కే కొనుగోలు చేసింది. మరోవైపు స్వచ్ఛాంధ్ర మిషన్‌ద్వారా గుర్తింపు పొందిన కొన్ని ఏజెన్సీలు రూ. 11,650కు నామినేషన్‌పై కొన్ని పురపాలక సంఘాలకు సరఫరా చేశారు. వాస్తవానికి ఈ పుష్‌కార్ట్ మార్కెట్‌లో తయారు చేస్తే కేవలం రూ.6,500 నుంచి రూ.7,500 వరకు పడుతుంది. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఇతర గుత్తేదారులు పాల్గొనకుండా చేసి టెండర్ దక్కించుకున్నట్లు తెలిసింది. దీని వెనుక కొంతమంది పెద్దలు సూత్రధారులుగా (మిగతా 19లో)

ప్రకృతి సేద్యంపై రైతుల చర్చ



పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంపై రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా నిర్వహిస్తున్న రైతు శిక్షణ శిబిరం రెండో రోజు సోమవారం విజయవంతంగా కొనసాగింది. శిక్షణలో భాగంగా రసాయన సాగు వల్ల కలిగే నష్టాలను పద్మశ్రీ సుభాష్ పాలేకర్ వివరించారు. రైతులు బృందాలుగా విడిపోయి ప్రకృతి సేద్యంపై చర్చించారు.

వివరాలు 8లో

'జన్మభూమి'కి... సర్వం సిద్ధం...



- భారీగా రుణాల పంపిణీ
- 32వేల కొత్త పింఛన్లు, 20,269 రేషన్ కార్డులు...
- రూ.604 కోట్ల బ్యాంకు లింకేజీ

ఈనాడు, అమరావతి

ఐదో విడత జన్మభూమి కార్యక్రమం మంగళవారం జిల్లాలో ప్రారంభం కానుంది. ఈ నెల 11వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. సంక్షేమ పథకాల్లో భాగంగా రూ.604 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు, రేషన్ కార్డులు, కొత్తగా పింఛన్లు అందించనున్నారు. కుటుంబ, సమాజ వికాసానికి అధిక ప్రాధాన్యమివ్వనున్నారు. ఆయా కుటుంబాలకు రూ.1300 కోట్ల మేర వ్యక్తిగత లబ్ధి చేకూర్చాలన్న లక్ష్యం పెట్టుకున్నారు. ప్రతి కుటుంబానికి నెలకు కనీసం రూ. 10వేలు ఆదాయం సమకూర్చే విధంగా కుటుంబ వికాసానికి ప్రాధాన్యం ఇచ్చి పలు సంక్షేమ పథకాలను అమలు చేయాలని నిర్ణయించారు. కుటుంబ వికాసంలో భాగంగా ప్రభుత్వం 15 హామీలు, సామాజిక వికాసానికి 10 హామీలు ఇచ్చి వాటి అమలుకు కృషి చేయనుంది.

భారీగా లబ్ధి...

సబ్సిడీ పథకాల కింద పరికరాలు, వ్యవసాయ పరికరాలు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. గత కొంతకాలంగా ఎదురు చూస్తున్న పింఛనుదారులకు కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నారు. నియోజకవర్గానికి 2వేల పింఛన్ల చొప్పున జిల్లాలో 16 నియోజకవర్గాల్లో 32వేల పింఛన్లు మంజూరు చేస్తారు. పింఛన్లపై సగటున రూ.3.5 కోట్లు అదనంగా భారం పడనుంది. కొత్తగా రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలో 20,269 కార్డులు అందించనున్నారు. వీరందరికీ చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు.

గ్రామ అభివృద్ధి, మౌలిక వసతులు..!

జన్మభూమి-మావూరులో భాగంగా మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నారు. చంద్రన్న బాట కింద సీసీ రహదారులు, తాగునీరు విద్యుత్తు, ఇతర వసతులు కల్పించనున్నారు. అందరికీ వ్యక్తిగత మరుగుదొడ్ల కల్పన, గ్రామ పరిశుభ్రత, తదితర అంశాలను చేర్చుతున్నారు. ఉపాధి హామీ కింద చేయవల్సిన పనులను ఈ సందర్భంగా గుర్తించనున్నారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం (మిగతా 19లో)

కాసుల... గలగలలు..!



జిల్లాలో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. పల్లె నుంచి పట్టణం వరకు.. నిరుపేద నుంచి ధనికుల వరకు ఎవరి స్థాయిలో వారు ఘనంగా చేసుకున్నారు. విజయవాడ నగరంలో అయితే ఈ హడావుడి మరింత ఎక్కువగా ఉంది. యువత నుంచి పెద్దల వరకు ఒకటే హంగామా. అర్ధరాత్రి వరకు చిందులేశారు. మద్యం ఏరులై పారింది. తినుబండారాల కంటే ఎక్కువ మందు సందడి కనిపించింది. దీంతో మద్యం ఆదాయం గణనీయంగా పెరిగింది. డిసెంబరు 31వ తేదీ రాత్రి ఒక్క రోజే జిల్లా వాసులు మద్యం కోసం రూ.9కోట్లు ఖర్చు చేశారు.

- సంవత్సరాంతాన ఏరులై పారిన మద్యం
- కృష్ణా జిల్లాలో రూ.9 కోట్ల అమ్మకాలు



ఈనాడు - అమరావతి

నూతన సంవత్సరం సందర్భంగా కృష్ణా జిల్లాలో పలు చోట్ల వేడుకలు నిర్వహించారు. వీటిని పలు సంస్థల ఆధ్వర్యంలో జరిగాయి. వీటికి పోలీసుల నుంచి అనుమతి ఇచ్చారు. ప్రధానంగా మద్యం వినియోగించే ఉత్సవాలకు ఎక్సైజ్ అధికారుల నుంచి కూడా అనుమతి తెచ్చుకున్నారు. జిల్లాలో 12 చోట్ల మద్యంతో ప్రమేయం ఉన్న వేడుకలు జరిగాయి. విజయవాడ నగరంతో పాటు చుట్టుపక్కల ఏర్పాటయ్యాయి. బహిరంగ ప్రదేశాలు, ఫంక్షన్ హాళ్లలో వీటిని నిర్వహించారు. డిసెంబరు 31న ఒక్క రోజు వేడుకలకే మద్యం అనుమతి వచ్చింది. ఉత్సవాలలో పాల్గొనే వారు ముందుగానే డబ్బు (మిగతా 19లో)









1,2,3) ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్, డీజీపీ మాలకొండయ్య, విజయవాడ పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్

4) ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ దైనందిని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆ సంస్థ ఎండీ వెంకయ్య చౌదరి

'చర్చ' సవాళ్లతో పోలీసులు అప్రమత్తం

ప్రకాశం బ్యారేజీ వద్ద సిబ్బంది మోహరింపు

కృష్ణలంక, న్యూస్‌టుడే: అవినీతిపై బహిరంగ చర్చకు ఇటీవల తెదేపా, వైకాపా నాయకులు సవాళ్లు విసురుకున్న నేపథ్యంలో సోమవారం ప్రకాశం బ్యారేజీ వద్ద పోలీసులు మోహరించారు. తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ వర్ల రామయ్య విసిరిన సవాల్‌ను స్వీకరించిన వైకాపా నాయకులు ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి బయలుదేరనున్నట్లుగా వచ్చిన ముందస్తు సమాచారంతో పోలీసులు శనీశ్వరాలయం, ప్రకాశం బ్యారేజీ పరిసర ప్రాంతాల్లో వెస్ట్‌జోన్ ఏసీపీ రామకృష్ణ, కృష్ణలంక సీసీ చంద్రశేఖర్‌ల నేతృత్వంలో సిబ్బంది బందోబస్తు చేపట్టారు. అయితే ఆయా పార్టీల నాయకులెవ్వరూ బ్యారేజీ పరిసరాలకు రాకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

జగన్ లేదా విజయసాయిరెడ్డి హాజరవ్వాలి

జగన్ అవినీతిపై తాను విసిరిన సవాల్‌ను స్వీకరించి ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ లేకుంటే విజయసాయిరెడ్డి మాత్రమే చర్చకు హాజరవ్వాలని అప్పుడే స్పష్టం చేశానని సోమవారం వర్ల రామయ్య పేర్కొన్నారు. చర్చావేదికను సిద్ధార్థ కళాశాల ఆడిటోరియం, బార్ అసోసియేషన్ హాలుగా పేర్కొంటూ న్యాయకోవిదులు, సీనియర్ పాత్రికేయుల సమక్షంలో నిర్వహించాలని చెప్పానని తెలిపారు. ఆ పార్టీకి చెందిన దిగువ స్థాయి నాయకులతో చర్చలో పాల్గొనేది లేదని స్పష్టం చేశారు.



ప్రకాశం బ్యారేజీ వద్ద పోలీసుల బందోబస్తు

పారిపోయారు: వైకాపా

బహిరంగ చర్చకు తాము సిద్ధమైనా.. సవాల్ విసిరిన వర్ల రామయ్య పారిపోయారని వైకాపా నాయకులు వ్యాఖ్యానించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ చంద్రబాబు అవినీతిపై తాము సాక్ష్యాధారాలతో సిద్ధంగా ఉన్నామని.. ప్రకాశం బ్యారేజీ, బార్ అసోసియేషన్ వద్ద తమ పార్టీ నాయకులు ఉన్నారని.. ఎక్కడ వెతికినా ఆయన జాడ కనిపించలేదన్నారు. ఈ ఏడాది డిసెంబరు 31 దాకా సమయాన్ని ఇస్తున్నామని.. చర్చలో సహకరించేందుకు మంత్రి లోకేష్‌నుగానీ, ఇతరులను గానీ వెంట తెచ్చుకోవచ్చని చెప్పారు. వైకాపా నాయకులు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్, టీజేఆర్ సుధాకర్ బాబు, పైలా సోమినాయుడు, భవకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైకాపా నాయకులు

కనుల పండువగా నటరాజస్వామి కల్యాణం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై నటరాజ స్వామి ఆర్ద్రోత్సవాల్లో భాగంగా సోమవారం శివకామసుందరీదేవి సమేత నటరాజ స్వామి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉదయం మూలమంత్ర హవనాలు, మండప పూజలు నిర్వహించారు. రాత్రి 10.30 గంటలకు శివకామ సుందరీ దేవి సమేత నటరాజస్వామి వార్ల కల్యాణాన్ని రుత్వికులు వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య నిర్వహించారు. రాత్రి 10.30 నుంచి 12.30 గంటల వరకు నటరాజస్వామికి అభిషేకం, అన్నాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం, ఈవో సూర్యకుమారి, ప్రధానార్చకుడు దుర్గాప్రసాద్, మల్లేశ్వరశాస్త్రి, వైదిక కమిటీ సభ్యులు శంకరశాండిల్య, రామకృష్ణశాస్త్రి పాల్గొన్నారు.

శాశ్వత ధర్మకర్తకు దక్కని ఆహ్వానం

నటరాజస్వామి ఆలయాన్ని దేవస్థానాన్ని స్వాధీన పరిచిన శాశ్వత ధర్మకర్త వారసులకు కల్యాణానికి సంబంధించిన ఆహ్వానం అందలేదు. వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత ధర్మకర్త వారసురాలైన విశ్రాంత ఏఈవో విజయలక్ష్మి కల్యాణంలో పాల్గొనేందుకు రాగా టిక్కెట్టు కొన్న ఉభయదాతలకు మాత్రమే పాల్గొనేందుకు అవకాశం ఇవ్వమని అధికారులు ఆదేశించారని చెప్పడంతో ఆమె నిరాశగా వెనుదిరిగారు.



కల్యాణం నిర్వహిస్తున్న రుత్వికులు

3న డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ ఫెన్సింగ్ జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 3న హైదరాబాద్‌లోని ఉస్మానియా వైద్య కళాశాలలో వర్సిటీ పురుషుల ఫెన్సింగ్ జట్టును ఎంపిక చేస్తామని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఇ.త్రిమూర్తి తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్సిటీకి అనుబంధంగా ఉన్న వైద్య, దంత, ఆయుర్వేద, హోమియోపతి, యునాని, ఫిజియోథెరపీ, బీఎస్సీ (నర్సింగ్), బీఎస్సీ (ఎంఎల్‌టీ) కళాశాలల విద్యార్థులు ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు తగు అర్హతా పత్రాలతో ఈ నెల 3వ తేదీ ఉదయం 10 గంటలకు ఉస్మానియా వైద్య కళాశాల వ్యాయామ విద్యా సంచాలకునికి రిపోర్టు చేయాలని సూచించారు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి సీనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి మూడు రోజుల పాటు మైలవరంలోని లక్కిరెడ్డి హనిమిరెడ్డి జిల్లా క్రీడాప్రాధికార సంస్థ స్టేడియంలో 3వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సీనియర్స్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తామని ఆ సంఘం కార్యదర్శి జె.వెంకటేశ్వరరావు (కొండా) ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి జట్లు తలపడతాయని, లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించే ఈ ఛాంపియన్‌షిప్ నుంచి ప్రతిభగల క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైనవారు ఈ నెల 17వ తేదీ నుంచి బెంగళూరులో నిర్వహించే దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సీనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

పీఆర్ ఉద్యోగుల సంఘం కాలమానిని ఆవిష్కరణ

ఈనాడు డిజిటల్, విజయవాడ: ఆంధ్రప్రదేశ్ కమిషనరేట్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను సోమవారం పీఆర్, ఆర్‌డీ కమిషనర్ బి.రామాంజనేయులు ఆవిష్కరించారు. ఆ సంఘం సహాయాధ్యక్షుడు బి.బుచ్చిరాజు, ఉపాధ్యక్షుడు టి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీఆర్, ఆర్‌డీ కమిషనర్ బి.రామాంజేయులు

అమరేశ్వరుని సేవలో పూనం మాలకొండయ్య

అమరావతి, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య సోమవారం అమరావతి అమరలింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించి అమరేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆమెను సాదరంగా స్వాగతించారు. అనంతరం తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, స్వామివారి చిత్రపటం అందించారు.



పూనం మాలకొండయ్యకు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందిస్తున్న ఆలయ అర్చకులు

గమనిక:
01.1.2018 నుంచి మ్యాచ్‌లువీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతాయి. క్రీడాకారులు నిర్దేశించిన సమయానికి రావాలి. పదో తరగతి అసలు మార్కుల జాబితా, ఐడీ కార్డులు విధిగా తీసుకు రావాలి.

బ్యాట్స్‌మెన్ జోరు... పరుగుల హోరు

రసవత్తరంగా స్ప్రైట్ ఈసీసీ-కప్

నారాయణ విద్యా సంస్థల సహకారంతో స్థానిక వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న స్ప్రైట్ ఈసీసీ కప్-2017 పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. సోమవారం జరిగిన పోటీలు హోరాహోరీగా సాగాయి. అటు బ్యాటింగ్‌లో పరుగుల వర్షం ఇటు బౌలింగ్‌లో హ్యాట్రిక్ వికెట్లు నమోదవడం అభిమానులను అలరించింది. జూనియర్స్ విభాగంలో జరిగిన పోటీల్లో పీబీ సిద్ధార్థ, కేబీఎన్ కళాశాలల జట్లు విజయం సాధించాయి. సీనియర్స్ విభాగంలో ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల, ధనేకుల ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలల జట్లు ప్రత్యర్థి జట్లపై గెలిచాయి.

– కానూరు, న్యూస్‌టుడే


విజయం సాధించిన పీబీ సిద్ధార్థ జట్టు

తొలి మ్యాచ్‌లో పీబీ సిద్ధార్థ జట్టు విజయం

జూనియర్స్ విభాగంలో జరిగిన తొలిమ్యాచ్‌లో పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల జట్టు ఆంధ్ర లయోలాపై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన లయోలా బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేపట్టిన పీబీ సిద్ధార్థ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసింది. ఆ జట్టులో ప్రసాదు 17, కల్యాణ్‌కుమార్ 13 పరుగులతో రాణించారు. లయోలా బౌలర్ సాయి 3 వికెట్లు తీశాడు. ఛేదనలో లయోలా వైఫల్యం చెందింది. నిర్ణీత ఓవర్లలో 47 పరుగులకు ఆలౌట్ అయింది. పీబీ సిద్ధార్థ బౌలర్ పవన్ నిప్పులు చెరిగే బంతులతో 6 వికెట్లు తీయగా, మరో బౌలర్ హరికిరణ్ 2 వికెట్లతో విజయంలో పాలు పంచుకున్నాడు. బౌలర్ పవన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.


పవన్


ఎస్ఆర్ఆర్‌సీవీఆర్ జట్టు జయకేతనం

ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ జయకేతనం

సీనియర్స్ విభాగంలో ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల జట్టు, పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాలపై 7 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది. టాస్ గెలిచిన పొట్టి శ్రీరాములు జట్టు బౌలింగ్ ఎంపిక చేసుకుంది. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 65 పరుగులు చేసింది. ఆ జట్టులో బ్యాట్స్‌మెన్ పవన్, హరి చెరో 16 పరుగులు చేశారు. పొట్టి శ్రీరాములు జట్టులో బౌలర్లు సూర్య, ఓబులేసు చెరో రెండు వికెట్ల చొప్పున తీశారు. ఛేదనలో పొట్టి శ్రీరాములు జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేసి పరాజయం పాలైంది. ఆ జట్టులో బ్యాట్స్‌మెన్ ప్రకాష్ 17, మురళి 13 పరుగులు చేశారు. ఎస్ఆర్ఆర్ బౌలర్లలో హరి 4, అశోక్ ఒక వికెట్ తీశారు. హరికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.


హరి


కేబీఎన్ జూనియర్ కళాశాల జట్టు ఆనందహేల

సత్తా చాటిన కేబీఎన్ జట్టు

మరో మ్యాచ్‌లో కేబీఎస్ జూనియర్ కళాశాల జట్టు శ్రీవిద్యా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలపై 31 పరుగుల తేడాతో గెలిచింది. టాస్ గెలిచిన కేబీఎన్ జట్టు బ్యాటింగ్ చేపట్టి, నిర్ణీత 10 ఓవర్లలో 69 పరుగులు చేసింది. జట్టులో బ్యాట్స్‌మెన్ పృథ్వీ ప్రశాంత్ 27, సమీర్ 34 పరుగులు చేశారు. శ్రీవిద్య బౌలర్లలో జీవన్ 2 వికెట్లు తీశాడు. 70 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీవిద్యా బ్యాట్స్‌మెన్ 10 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 38 పరుగులు చేసి పరాజయం పాలయ్యారు. కేబీఎన్ బౌలర్లు రియాజ్ 3, పృథ్వీ ప్రశాంత్ 2 వికెట్లు తీశారు. ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరిచిన పృథ్వీ ప్రశాంత్‌ను మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది.


పృథ్వీప్రశాంత్


గెలిచిన దనేకుల ఇంజినీరింగ్ కళాశాల క్రీడాకారులు

6 వికెట్ల తేడాతో ధనేకుల గెలుపు

మరో మ్యాచ్‌లో ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ జట్టుపై 6 వికెట్ల తేడాతో గెలిచింది. టాస్ గెలిచిన ధనేకుల ప్రత్యర్థి జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ధనేకుల బౌలర్లు పొదుపుగా బౌలింగ్ చేస్తూ, క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో నిమ్రా జట్టు 48 పరుగులకు ఆలౌట్ అయింది. ధనేకుల జట్టులోని బౌలర్ రఘు హ్యాట్రిక్ తీసి ప్రత్యర్థి జట్టు వెన్నువిరిచాడు. కాగా రఘు గత మ్యాచ్‌లోనూ హ్యాట్రిక్ తీయడం విశేషం. నిమ్రా జట్టులో బ్యాట్‌సమెన్ షోయబ్ 24 పరుగులు చేశాడు. ఛేదనలో ధనేకుల జట్టు 8 ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి 49 పరుగులు చేసి ఘన విజయం సాధించింది, హ్యాట్రిక్ హీరో రఘు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కైవసం చేసుకున్నాడు.


రఘు

నేటి మ్యాచ్‌లు

జూనియర్స్ విభాగం

- ఎంవీఆర్ పాలిటెక్నిక్ కళాశాల × నలందా విద్యానికేతన్
- శ్రీగాయత్రి జూనియర్ కళాశాల × ఉషారామా పాలిటెక్నిక్ కళాశాల

సీనియర్స్ విభాగం

- పీబీ సిద్ధార్థ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ × నలందా డిగ్రీ కళాశాల
- లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ×నిమ్రా కాలేజీ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్

రేపటి మ్యాచ్‌లు

జూనియర్స్ విభాగం

- రాజీవ్‌గాంధీ ఐఐఐటీ × కాకతీయ జూనియర్ కళాశాల
- పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల × 2వ తేదీ రెండో మ్యాచ్ విజేత

సీనియర్స్ విభాగం

- ఎన్ఆర్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ × శ్రీవిద్యాఅకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్
- ఆంధ్ర లయోలా డిగ్రీ కళాశాల × ఆంధ్ర లయోలా ఇంజనీరింగ్ కళాశాల


పారాయణంలో పాల్గొన్న భక్తులు

అమ్మవారికి కుంకుమార్చన

సత్యనారాయణపురం (విజయవాడ), న్యూస్‌టుడే: అమ్మవారికి ప్రీతిపాత్రమైన పసుపు, కుంకుమలతో పెదపులిపాక గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి అమ్మవారికి సోమవారం ఆలయ వ్యవస్థాపకులు వాసుదేవానందగిరి స్వామి సమక్షంలో 500కిలోల పసుపు, కుంకుమలతో పూజలు జరిగాయి. అనంతరం సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలోని శ్రీవిష్ణుసహస్రనామ పారాయణ జరిగింది. ఇందులో వందలాదిమంది భక్తులు పారాయణం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవానంద గిరిస్వామి భక్తులనుద్దేశించి అనుగ్రహభాషణం చేస్తూ అమ్మవారి సన్నిధిలో పసుపు, కుంకుమల పూజలు చేసినవారికి అమితమైన పుణ్యఫలం సిద్ధిస్తుందన్నారు. ఏటా ఆంగ్లసంవత్సరం ప్రారంభదినాన తమ ఆలయ ప్రాంగణంలో పారాయణం జరపాలని పారాయణ మండలి కన్వీనర్ సత్యశ్రీహరిని కోరారు.


అనుగ్రహభాషణం చేస్తున్న వాసుదేవానందగిరిస్వామి

బంగారం కోసం
వృద్ధురాలి హత్య!

వింజరంపాడు (పెదపారుపూడి), న్యూస్‌టుడే : బంగారం కోసం ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని హత్య చేసిన ఘటన పెదపారుపూడి మండలంలోని వింజరంపాడు గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచోసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గోగంటి గంగాభవాని (60) ఆదివారం రాత్రి సమీపంలో ఉన్న తన కుమార్తె ఇంటికి వెళ్లి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని తిరిగి ఇంటికి వచ్చింది. అనంతరం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆమె ధరించిన విలువైన బంగారు ఆభరణాల కోసం ఆమెను హతమార్చారు. ఈ విషయాన్ని సోమవారం వేకువజామున స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు పెదపారుపూడి ఎస్సై దుర్గాప్రసాద్ సీఐ శివశంకర్ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం క్లూస్ టీం రంగంలో దిగి ఆమె శరీరంపై ఉన్న రక్తపు మరకలను పరిశీలించింది. జాగిలంతో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.



గంగాభవాని మృతదేహం



వివరాలు సేకరిస్తున్న సీఐ శివశంకర్

అల్లుడి చేతిలో అత్త హతం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే : పిల్లనిచ్చిన అత్తను అల్లుడే దారుణంగా నరికి చంపిన ఘటన సోమవారం సాయంత్రం ఆగిరిపల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు. . ముసునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన చాటరాతి లక్ష్మి(38) తన కూతురు మనీషాను ఆగిరిపల్లి మండలం ఎం.సూరవరం గ్రామానికి చెందిన జక్కుల ఏసుబాబుకు ఇచ్చి వివాహం చేసింది. సుమారు నాలుగేళ్ల క్రితం ఘనంగా పెళ్లి చేసింది. అప్పటి నుంచి ఏసుబాబు మనీషాను అనుమానిస్తూ తరచూ వేధిస్తున్నాడు. ఈ విషయమై చాలా సార్లు పెద్దల సమక్షంలో పంచాయితీలు నడిచాయి. ఆఖరికి ఏసుబాబుకు సర్ధిచెప్పారు. ఈ నేపథ్యంలో ఇంటి వద్ద శుభకార్యక్రమం ఉంది, ఇంటికి రావాలంటూ అల్లుడు అత్తను ఆహ్వానించాడు. దీంతో ఆమె సోమవారం ఎం.సూరవరం గ్రామానికి వచ్చింది. సాయంత్రం కూతురు మనీషా, మరిది రంగారావుతో కలిసి ద్విచక్ర వాహనంపై గోపవరం వెళ్లేందుకు బయలుదేరింది. అల్లుడు ఏసుబాబు మరో ద్విచక్రవాహనంపై వారిని వెంబడించాడు. మార్గమధ్యం మండల పరిధిలోని కొమ్మూరు గ్రామానికి వచ్చేసరికి అత్త వెళుతున్న బండిని ఆపాడు. మీతో మాట్లాడాలంటూ.. మాట కలపగా ఆమె కిందకు దిగింది. అప్పటికే తనతోపాటు తెచ్చుకున్న కత్తితో ఏసుబాబు విచక్షణ రహితంగా అత్తను నరికాడు. దీంతో లక్ష్మి అక్కడికక్కడే మృతిచెందింది. ఘటన అనంతరం నిందితుడు పరారైయ్యాడని, నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు ఎస్సై ఎం.లక్ష్మణ్ తెలిపారు.



ఘటనా స్థలంలో మృతిచెందిన లక్ష్మి

అజ్ఞాతవాసి సంచారంపై
ప్రధానార్చకుడికి తాఖీదు?

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గగుడి మూసి వేసిన తరువాత అంతరాలయంలో దేవస్థానానికి సంబంధం లేని సంచరించడంపై వివరణ కోరుతూ ప్రధానార్చకుడు బద్రీనాథ్ బాబుకు ఈవో తాఖీదు ఇచ్చినట్లు తెలిసింది. అజ్ఞాతవాసి సంచారంపై పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో కథనాలు రావడంతో పాటు పాలకమండలి సభ్యులు కూడా ప్రశ్నించిన నేపథ్యంలో ఈవో సూర్యకుమారి స్పందించి ప్రధానార్చకుడికి మెమో ఇచ్చినట్లు సమాచారం. అర్ధరాత్రి వరకు గుడి తలుపులు తీసి శుభ్రం చేసిన విషయం దేవస్థానంలోని వైదిక కమిటీకి కూడా తెలియదని అంటున్నారు. లోపల మహిషాసురమర్ధని దేవి అలంకారం చేశారనే ప్రచారం కూడా సాగుతోంది. అసలు ఆ వ్యక్తి ఎవరో? ఎందుకు వచ్చినట్లు? అర్ధరాత్రి వేళ అతనికి అక్కడ ఏం పని తదితర విషయాలు తెలియాల్సి ఉంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించాలని దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు దృష్టికి కూడా తీసుకువెళ్లారు. అర్ధరాత్రి దుర్గగుడి అంతరాలయ తలుపులు తీసిన విషయాన్ని ఆయన తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. అయితే ఈవో అనుమతి తీసుకున్న తరువాతే అంతరాలయాన్ని శుద్ధి చేసి మాలిన్యాలను తొలగించామని ప్రధానార్చకుడు బద్రీనాథ్ చెబుతున్నారు.

గొట్టిపాడులో ఉద్రిక్తత

- రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ
- రాళ్లు, కర్రలతో దాడులు, పలువురికి గాయాలు
- గ్రామంలో 144 సెక్షన్ విధింపు

గొట్టిపాడు (ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి జరిగిన సంఘటన, సోమవారం ఇరు సామాజిక వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదానికి దారి తీసింది. దీంతో ఇరువర్గాలు గుంపులు, గుంపులుగా చేరి కర్రలు, రాళ్లతో ఒకరికపై ఒకరు దాడి చేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... గొట్టిపాడు గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి ఓ సామాజిక వర్గానికి చెందిన యువకులు ద్విచక్ర వాహనంపై చక్కెర్లు కొడుతున్నారు. ఈ సమయంలో ఓ ద్విచక్ర వాహనం ఉన్న ఇద్దరు యువకులు జారీ పడ్డారు. పక్కనే ముగ్గులు వేస్తున్న మరో సామాజిక వర్గానికి చెందిన ఓ మహిళ, ఆమె కుమార్తె భయాందోళనకు గురై, పక్కనే ఉన్న కాల్వ పక్కన జారిపడటంతో గాయాలయ్యాయి. మరోవైపు వాహనం పైనుంచి పడిన యువకులకు బలమైన గాయాలు తగిలాయి. ఇంతలో మహిళ కుటుంబ సభ్యులు యువకులను గట్టిగా మందలించారు. ఆడవారిపై దురుసుగా ప్రవర్తించడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే ఆ యువకులు వెళ్లిపోయారు. కొద్ది సేపటికి తమ సామాజిక వర్గానికి చెందిన యువకులను పెద్ద సంఖ్యలో తీసుకొచ్చి, మహిళ ఇంటిపై దాడి చేయడంతో వివాదం తలెత్తింది. సమాచారం అందుకున్న ఎస్సై భార్గవ్ వెంటనే అక్కడికి చేరుకొని, స్థానిక పెద్దలతో చర్చించి పరిస్థితిని చక్కదిద్దారు. కాగా, సోమవారం ఉదయం మహిళకు సంబంధించిన సామాజిక వర్గం, నిన్న రాత్రి తమవారి ఇంటిపై ఎవరు గొడవకు వచ్చారంటూ, యువకుల సామాజిక వర్గానికి చెందిన వారిపై దాడికి పాల్పడ్డారు. దీంతో వివాదం మళ్లీ రాజుకుంది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం ఇరు సామాజిక వర్గాలు కర్రలు, రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టడానికి ప్రయత్నించారు.



ఇరు వర్గాలను అదుపు చేస్తున్న పోలీసు బలగాలు

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

గొట్టిపాడు (ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధిలో మీరందరూ భాగస్వాములు కావాలని, గొడవలు పడకూడదని కలెక్టరు శశిధర్ అన్నారు. గొట్టిపాడులో జరిగిన ఘర్షణ నేపథ్యంలో సోమవారం రాత్రి కలెక్టరు శశిధర్, అర్బన్ ఎస్పీ విజయరావు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడారు. సమస్యలను సామరస్య పద్ధతుల్లో పరిష్కరించుకోవాలని, గొడవలకు దిగటం తగదన్నారు. ఘటనపై నిష్పాక్షపాతంగా వ్యవహారించి, జ్యుడిషియల్ విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని, తప్పు చేసిన వారికి చట్టప్రకారం శిక్ష పడేలా చేస్తామని భరోసా ఇచ్చారు. అర్బన్ ఎస్పీ విజయరావు మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించనున్నట్లు చెప్పారు. అనంతరం ప్రత్తిపాడు పోలీస్టేషన్‌లో విలేఖరులతో కలెక్టరు శశిధర్ మాట్లాడుతూ శాంతిభద్రతలు అదుపులోకి వచ్చేంత వరకు పికెట్ కొనసాగుతుందని చెప్పారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న కలెక్టరు శశిధర్, చిత్రంలో అర్బన్ ఎస్పీ విజయరావు

పోలీసుల తీరుకు నిరసన

అప్పటికీ ఇరు వర్గాలు పట్టు విడవకుండా బాహాబాహికి తలపడటంతో, పరిస్థితి అదుపు తప్పుతుందని గ్రహించిన పోలీసు అధికారులు పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలను రప్పించారు. అనంతరం వారు ఇరు వర్గాలపై లాఠీఛార్జి చేశారు. దీనిపై మండిపడిన ఓ సామాజిక వర్గం మా ఇళ్లలోకి పోలీసులు చొరబడి కొట్టడానికి ఎవరు అధికారం ఇచ్చారంటూ ఎదురుదాడికి దిగింది. ఇంతలో అక్కడికి చేరుకున్న అడిషినల్ ఎస్పీ వైటీ నాయుడు, గుంటూరు ఉత్తర డీఎస్పీ కె.శ్రీనివాసరావు, దక్షిణ మండల డీఎస్పీ మూర్తి, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ సీతారామయ్య ఇరు వర్గాలను శాంతింపచేయడానికి ప్రయత్నించారు. తదుపరి తహసీల్దారు ప్రసాదరావు సూచనల మేరకు 144 సెక్షన్ విధించారు. ప్రస్తుతం పోలీసులు గ్రామంలో పికెట్ నిర్వహిస్తున్నారు.

వేడుకల పేరుతో నిర్వాహకుల మోసం
పోలీసులకు ఫిర్యాదు

కృష్ణలంక, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం వేడుకల నిమిత్తం ఈవెంట్ పేరుతో నిర్వాహకులు మోసగించారనే ఫిర్యాదుపై కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం. . రాజేష్, మున్నా, కేఆర్కే అనే ముగ్గురు నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఏ1 కన్వెన్షన్ సమీపంలోని వజ్ర మైదానంలో ఆదివారం రాత్రి ఈవెంట్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొనే నిమిత్తం ప్రవేశ రుసుము రూ.600గా నిర్ణయించారు. వేడుకల్లో భాగంగా ప్రముఖ గాయనిలతో విభావరి, విందులో పలు రకాల ఫుడ్ ఐటమ్స్‌ను అందించనున్నట్లు ప్రకటించారు. దీంతో పటమటకు చెందిన బోరుగడ్డ విజయకుమార్ రూ.30 వేలు చెల్లించి స్నేహితులతో వేడుకల్లో పాల్గొనే నిమిత్తం 50 టిక్కెట్లను కొనుగోలు చేశారు. కాగా నిర్వాహకులు పేర్కొన్న విధంగా కార్యక్రమాలు లేవని, ఫుడ్ ఐటమ్స్ కూడా అందించకుండా మోసగించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నాటకం అజరామరం

సాంఘిక నాటకోత్సవాల ప్రారంభ సమావేశంలో వక్తలు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఎన్ని ప్రసారమాధ్యమాలు వచ్చినా, ఎంతటి సాంకేతిక దృశ్యవిధానాలు ఆవిష్కృతమైనా నాటకానికి దీటుగా నిలవలేవని, నాటకానికి మరణం లేదని విఖ్యాత రంగస్థల, చలనచిత్ర నటుడు డి.ఎస్.దీక్షితులు అన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మకత, సంస్కృతి సమితి సౌజన్యంతో మహతి క్రియేషన్స్ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు నిర్వహించనున్న సాంఘిక నాటకోత్సవాలు సోమవారం మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో దీక్షితులు మాట్లాడుతూ నాటకం అమ్మఒడి లాంటిదని, తనను చేరవచ్చిన అందరినీ ఆదరిస్తుందన్నారు. ఇప్పటి నాటకాలు మంచి నాణ్యతతో వస్తున్నాయని, దీనికి సాంకేతిక నైపుణ్యాన్ని జోడిస్తే మరింత ప్రజారంజకంగా మారుతాయన్నారు. విశ్రాంత నాటకరంగ ఆచార్యులు మొదటి నాగభూషణశర్మ మాట్లాడుతూ నాటకాన్ని సమాజప్రతిబింబంగా అభివర్ణించారు. చలనచిత్ర నటుడు సుబ్బరాయశర్మ మాట్లాడుతూ విజయవాడ తనకు పుట్టినిల్లని, ఇక్కడే తొలిగా నాటకం వేసినట్లు చెబుతూ అప్పటి రోజులను గుర్తుచేసుకున్నారు. ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు పి.పాండురంగ, ఆకాశవాణి విశ్రాంత వ్యాఖ్యాత మాడుగుల రామకృష్ణ కూడా ప్రసంగించారు. రంగస్థల నటుడు, దర్శకుడు చింతా కబీర్‌దాసును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.



కబీర్‌దాస్‌ను సత్కరిస్తున్న సుబ్బరాయశర్మ, దీక్షితులు, రామకృష్ణ తదితరులు

సందేశాత్మకంగా సాగిన నాటకాలు.. మొదటిరోజు తొలి ప్రదర్శనగా కొండెవరానికి చెందిన మణికంఠ ఆర్ట్స్ బృందం 'బంధాల బరువెంత' నాటకాన్ని ప్రదర్శించింది. జాస్తి రమాదేవి మూలకథకు చెలికాని వెంకట్రావు నాటకీకరణ, దర్శకత్వం వహించారు. ధనవ్యామోహంతో అనుబంధాలను దూరం చేసుకుంటున్న అన్నదమ్ములకు కనువిప్పు కలిగించేలా నాటకం సాగింది. సాంకేతిక విజ్ఞానం రోజురోజుకీ కొత్తపుంతలు తొక్కుతున్న నేటి యుగంలో మంత్రాలు, భూతాలు, దెయ్యాలంటూ మూఢనమ్మకాలతో జీవిస్తున్నవారికి కనువిప్పు కలిగించేలా సాగిన 'సారీ! రాంగ్ నెంబర్' నాటికను దిల్లీకి చెందిన లలిత కళావాహిని సభ్యులు ప్రదర్శించారు. ఎస్.ఎ.రావు రచనకు ఎం.కుసుమ దర్శకత్వం వహించారు.



'బంధాల బరువెంత' నాటకంలోని సన్నివేశం

నిరుపయోగం!

- ప్రభుత్వ ఆసుపత్రులకు ఫిజియోథెరపీ పరికరాలు
- వైద్యులను నియమించని ప్రభుత్వం
- ప్రజలకు అందని వైద్య సేవలు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

ప్రభుత్వ వైద్యశాలల్లో ఫిజియోథెరపీ సేవలను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావించింది. అవసరమైన పరికరాలు కూడా కొనుగోలు చేసి ఆసుపత్రులకు పంపించింది. కానీ వైద్యులను మాత్రం నియమించలేదు. ఫలితంగా పరికరాలన్నీ నిరుపయోగంగా మారాయి. ఎవరైనా ప్రమాదాలకు గురైనపుడు ఎముకలు విరిగినా.. కండరాలు పట్టేసినా.. ఇతర కారణాల వల్ల ఎముకలకు సంబంధించి ఇబ్బందులు ఎదురైనా ఫిజియోథెరపీ అవసరం. ఆ సేవలు ప్రైవేటు ఆసుపత్రుల్లో పొందాలంటే ఖర్చుతో కూడుకున్న పని. సామాన్యులు ఆ సేవలు పొందడం కష్టమే. అటువంటి వారిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫిజియోథెరపీ సేవలు అందించాలని నిర్ణయం తీసుకున్నా.. నేటికీ కార్యాచరణకు నోచుకోలేదు.

ఖర్చుతో కూడిన పని

ఫిజియోథెరపీ సేవలు ప్రైవేటు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ వైద్యశాలల్లో మాత్రం వైద్యులు లేరు. విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలో లెప్రసీ విభాగంలో ఒకరు ఉన్నారు. ప్రభుత్వ పరంగా ఎక్కడా ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో లేనందున ఎక్కువ మంది ప్రైవేటును ఆశ్రయిస్తున్నారు. ప్రమాద తీవ్రతకనుగుణంగా ఫిజియోథెరపీ చేయించుకోవాలి. కొంతమంది నెలల తరబడి సేవలు పొందుతారు. ప్రస్తుతం ప్రైవేటు పరంగా చూస్తే ఒక రోజు ఫిజియోథెరపీ చేయించుకోవాలంటే రూ. 450 చొప్పున తీసుకుంటున్నట్లు సమాచారం. నెలల పాటు సేవలు పొందాలంటే పేదలకు తడిసిమోపెడవుతుంది. అందుకే జిల్లాలోని 88 ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఫిజియోథెరపీ సేవలు ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. సుమారు రూ. 70 వేల నుంచి రూ. 1.20 లక్షలకు పైగా వెచ్చించి స్థాయికనుగుణంగా ఒక్కో ఆసుపత్రికి పరికరాలు అందించారు. దాదాపు ఏడాది క్రితమే సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నం చేశారు. కానీ నేటికీ పట్టాలు ఎక్కలేదు. వాస్తవానికి ఆసుపత్రిలో పనిచేసే సిబ్బందికే శిక్షణ ఇచ్చి సేవలు ప్రారంభించాలని భావించారు. కానీ వారి నుంచి స్పందన రాకపోవడంతో ఒప్పంద పద్ధతిలో నియమించుకోవాలని నిర్ణయించారు. ఆ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సేవలు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే ఆ పరికరాలు ఎందుకూ పనికిరాకుండా పోయి ప్రజాధనం వృథా అయ్యే అవకాశం ఉంది.





ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫిజియోథెరపీ పరికరాలు

వైద్యులను నియమించాలి

ఫిజియోథెరపీ పరికరాలు జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్యశాలల్లో ఉంచాం. అయితే వైద్యులను నియమించాల్సి ఉంది. ఒప్పంద పద్ధతిలో నియమించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. నిర్ణయం తీసుకున్న వెంటనే వైద్యులను నియమించి సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. **- టి. పద్మజారాణి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి**

కలెక్టరుకు సీఎం ప్రశంసలు.. సత్కరించిన గ్రామ కార్యదర్శులు



కలెక్టరు లక్ష్మీకాంతంను సత్కరిస్తున్న జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘ నాయకులు

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు చర్యలు తీసుకుంటూ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలుస్తూ, సీఎం చంద్రబాబుచే ప్రశంసలు పొందిన క్రమంలో, కలెక్టరు బి. లక్ష్మీకాంతంను పంచాయతీ కార్యదర్శుల జిల్లా సంఘం నాయకులు విడిది కార్యాలయంలో సోమవారం సత్కరించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరావు, నాయకులు బీఎస్ఆర్ ఆంజనేయులు, వీరబాబు, బొమ్మసాని, బసవలింగేశ్వరరావు, రాధాకృష్ణ, నరసమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి ప్రచార పత్రాల విడుదల

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈనెల 2 వ తేదీ నుంచి 11 వరకూ నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల వివరాలను తెలిపే ప్రచార పత్రాలను నగరంలోని విడిది కార్యాలయంలో కలెక్టరు బి. లక్ష్మీకాంతం సోమవారం సాయంత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ విజయకృష్ణన్, జేసీ-2 బాబూరావు, జడ్పీ సీఈఓ శ్రీదేవి, విజయవాడ ఆర్డీఓ ఎస్. హరీష్ తదితరులున్నారు.

కలెక్టరుకు శుభాకాంక్షలు

విజయవాడ సబ్‌కలెక్టరేట్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరంలోని విడిది కార్యాలయంలో సోమవారం పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. జేసీ విజయకృష్ణన్, విజయవాడ ఆర్డీఓ ఎస్. హరీష్, ఐసీడీఎస్ పీడీ కె. కృష్ణకుమారి, డీఆర్డీఏ పీడీ చంద్రశేఖరరాజు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపారు.

మతిస్థిమితం లేని బాలికపై అత్యాచారం

భవానీపురం, న్యూస్‌టుడే: మతిస్థిమితం లేని బాలిక(16)పై వీర్ల సాంబశివరావు(55) అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడినట్లు భవానీపురం స్టేషన్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఈ ఘటన విజయవాడ నగరానికి సమీపంలోని గొల్లపూడి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వీర్ల సాంబశివరావు గొల్లపూడిలో కూతురు వద్ద ఉంటున్నాడు. కృష్ణా జిల్లా చల్లపల్లికి చెందిన ఓ వివాహిత భర్త నుంచి దూరంగా ఉంటూ సాంబశివరావు కూతురు ఇంట్లో అద్దెకు ఉంటోంది. ఇళ్లల్లో పనులు చేసుకుంటూ జీవిస్తోంది. ఆమెకు ఇద్దరు కుమార్తెలున్నారు. పెద్ద కుమార్తెకు వివాహ చేసింది. చిన్న కుమార్తెకు మతిస్థిమితం లేకపోవటంతో ఆమె వద్దనే ఉంచుకుని పోషించుకుంటోంది. బాలికను ఇంటి వద్ద ఉంచి పనులు చేసుకునేందుకు వెళ్తున్న సమయంలో సాంబశివరావు కొన్నాళ్లుగా అఘాయిత్యానికి పాల్పడుతున్నట్లు బాధితురాలి తల్లి ఆరోపిస్తోంది. బాలికకు రక్తస్రావం కావడంతో అనుమానం వచ్చి సాంబశివరావు కుటుంబసభ్యులకు చెప్పగా.. ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోవాలంటూ ఆదేశించారు. దీంతో బాలిక తల్లి భవానీపురం స్టేషన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలికను పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్లు స్టేషన్ సీఐ కె. శ్రీనివాసరావు తెలిపారు.

కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉపరవాణా కమిషనర్ ఇ.మీరాప్రసాద్

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: ఆన్‌లైన్‌లో వస్తున్న అన్ని సర్వీసులను పరిష్కరించటంలో ఉద్యోగుల పాత్ర అభినందనీయమని ఉపరవాణా కమిషనర్ ఇ. మీరాప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఉపరవాణా కమిషనర్ కార్యాలయంలో రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోన్ 2 రూపొందించిన కాలమానిని ఆయన ఆవిష్కరించారు. రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోన్ 2 అధ్యక్ష, ఉపాధ్యక్షులు డి. శ్రీనివాస్, ఎం. రాజబాబు, సుబ్బారావు, భద్రాచలం, ఆర్టీవోలు వెంకటేశ్వరరావు, డి. ఎస్. ఎన్. మూర్తి, బుజ్జి, సరేష్, రామ్మోహనరావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర 91 రిటైల్ ధర - 106, చికెన్ విత్ స్కిన్ - 148, చికెన్ స్కిన్‌లెస్ - 175

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 96, 104, 115 చికెన్ విత్ స్కిన్- 184, చికెన్ స్కిన్‌లెస్- 194

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.72 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

మజ్దూర్ యూనియన్ రన్నింగ్ బ్రాంచి నిరసన



నిరసన తెలుపుతున్న యూనియన్ నాయకులు

రైల్వేస్టేషన్ (విజయవాడ) న్యూస్‌టుడే: ఏఐఆర్ఎఫ్ పిలుపుమేరకు లోకో, రన్నింగ్, ఆపరేటింగ్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజన్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ సహాయ కార్యదర్శి వాసు మాట్లాడుతూ ఆర్ఏసీ 1980 ప్రకారం మైలేజ్ రేటు ఇవ్వాలని, ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని, రన్నింగ్ కార్మికుల పని భారాన్ని తగ్గించాలని కోరారు. రన్నింగ్ బ్రాంచి కార్యదర్శి ప్రతాప్‌కుమార్, ఆపరేటింగ్ బ్రాంచి కార్యదర్శి టి. వి. ఎన్. ఆర్. కుమార్ మాట్లాడుతూ ఏఎల్పీల టూల్‌కిట్, ఎల్పీల జర్నల్స్ మోత ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ధనుంజయరావు, రన్నింగ్, ఆపరేటింగ్, లోకో కార్మికులు, యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గన్నవరం

సినిమాలు

శ్రీవెంకటేశ్వర - ఎంసీఏ
శాంతి - హలో
జంక్షన్‌లో
కృష్ణా : 2 కంట్రీస్
కె.యస్.టాకీస్ : ఒక్క క్షణం

గ్యాస్ సమాచారం

గన్నవరం హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 1న నమోదు చేసుకున్న వారికి 2న సరఫరా చేస్తారు. ఆన్‌లైన్ విధానంలో నమోదు చేసుకునే వారు 96660 23456కు ఫోన్ చేయాలి.

కొత్త వత్సరం.. 2018లో అభివృద్ధి మంత్రం

భావి ప్రణాళికలపై ప్రజాప్రతినిధులు

కొంగొత్త లక్ష్యాలు

కాలక్రమంలోకి మరో ఏడాది వచ్చి పలకరించింది. నూతన సంవత్సరంలో నూతనోత్సాహం పొంగిపొర్లుతోంది. గత సంవత్సరానికి వీడ్కోలు పలికి 12 నెలల జ్ఞాపకాలన్నీ మననం చేసుకున్న ప్రజానీకం, కొత్త ఏడాదిలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇదే క్రమంలో ప్రజాప్రతినిధులు 2018లో తమ ప్రధాన లక్ష్యాలు, కార్యాచరణ నిర్దేశించుకున్నారు. అవేమిటనేది వారి మాటల్లోనే తెల్సుకుందాం..

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే :

ఇళ్ల స్థలాల కేటాయింపుపై దృష్టి



గత రెండేళ్లుగా నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. రూ. కోట్ల వ్యయంతో అంతర్గత రహదారులతో పాటు, కీలక మార్గాలను అభివృద్ధి చేశాం. దీనిని 2018లో కొనసాగిస్తూనే, ఈసారి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలన్నది ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాం. గత ఆరేళ్ల నుంచి నియోజకవర్గంలో పెద్దగా నివాస స్థలాల కేటాయింపు జరగలేదు. ఈ ఏడాది దీనికి తొలి ప్రాధాన్యమిస్తాం. ఇప్పటికే మండలాల వారీగా అందుబాటులో ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలపై నివేదికలు రూపొందించమని తహసీల్దార్‌లకు సూచించాం. లేనిచోట ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తాం. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతుల పెంపు, బుడమేరు వంతెన నిర్మాణం, బ్రహ్మయ్యలింగం చెరువుని రిజర్వాయర్‌గా మార్చే పనిని పూర్తి చేయాలన్నది ప్రధాన అంశాలు. తగు కార్యాచరణతో ముందుకెళతాం. **- వల్లభనేని వంశీ, ఎమ్మెల్యే**

మహిళల ఆరోగ్యంపై అవగాహన



మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే ఈ ఏడాది ప్రధాన ఎజెండాగా చేపట్టదల్చుకున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్, కాల్షియం లోపం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై కనీస అవగాహన లేదు. ఈ ఏడాది విస్తృతంగా అవగాన కల్పించాలని నిర్ణయించుకున్నాం. అందుబాటులో లభించే ఆహారంతోనే కొన్ని అనారోగ్యాలను నివారించుకోవచ్చు. 50 మండలాల్లో స్వయం ఉపాధి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తాం. ఉంగుటూరుకు గతేడాది రూ. 4.60 కోట్లు వరకు కేటాయించాం. ఈ ఏడాది అదే ప్రాధాన్యం ఉంటుంది. మండలంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ ఏడాదిలోనే సొంత భవనాలు సమకూరుస్తాం.

- గద్దె అనూరాధ, జడ్పీ ఛైర్‌పర్సన్, ఉంగుటూరు జడ్పీటీసీ

ప్రతి గ్రామంలోనూ చెత్త సంపద కేంద్రం



గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో చెత్త, వ్యర్థాల పారబోత దురలవాటుగా మారిపోయింది. దీనికి ఘనవ్యర్థ నిర్వహణ కేంద్రాలు చక్కటి పరిష్కారం. పంచాయతీ పాలకవర్గాలు కాస్త చొరవ తీసుకుంటే వీటిని సాకారం చేసుకోవచ్చు. పైగా వీటి వల్ల పంచాయతీలకు ఆదాయం లభిస్తుంది. ఈ ఏడాది 27 గ్రామ పంచాయతీల్లోనూ ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాలు అందుబాటులోకి వచ్చేలా కృషి చేయాలని నిర్ణయించుకున్నాం. సిమెంట్ రహదారులు, ఓడీఎఫ్ సాధనకు చర్యలు తీసుకుంటాం. **- తుమ్మల కోమలి, ఎంపీపీ, బాపులపాడు**

మురుగు సమస్యల పరిష్కారంపై దృష్టి



నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంతో సహా మండలంలోని అన్ని గ్రామాల్లో మురుగు నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేదు. సిమెంట్ రహదారుల నిర్మాణం తర్వాత పలుచోట్ల ఈ సమస్య తీవ్రతరమైంది. ఈ నేపథ్యంలో 2018లో ప్రధానంగా దీనిపైనే ప్రత్యేక శ్రద్ధ వహించాలని భావిస్తున్నాం. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సహకారంతో పక్కా మురుగు కాల్వల వ్యవస్థను నిర్మించేందుకు కృషి చేస్తాం. **- పట్రా కవిత, ఎంపీపీ, గన్నవరం**

వంద శాతం సిమెంట్ రహదారులు



ఉంగుటూరు మండలంలో మొత్తం 27 గ్రామ పంచాయతీలుంటే 19 పంచాయతీల్లో వంద శాతం సిమెంట్ రహదారులు నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభమైంది. 2018లో మిగతా 8 గ్రామాల్లోనూ వంద శాతం అంతర్గత రహదారులను సిమెంట్ రహదారులుగా మార్చాలన్నది మా సంకల్పం. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, దాతల తోడ్పాటుతో దీనిని సాకారం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాం. **- గుదే ఇందిర, ఎంపీపీ, ఉంగుటూరు**

ఆదర్శ పాఠశాలలే లక్ష్యం



సిమెంట్ రహదారులు, పొలాల్లో డొంక రహదారుల నిర్మాణం విస్తృతంగా చేపట్టే ప్రణాళికతో ముందుకెళుతున్నాం. వీటితో పాటు ప్రధానంగా మండలంలోని 14 గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని నిర్ణయించుకున్నాం. ముందుగా ఇబ్రహీంపట్నంలో దీనిని సాధించాం. ప్రవాస భారతీయులు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన దాతల్ని భాగస్వామ్యుల్ని చేసి, కార్పొరేట్‌కు తీసిపోని విధంగా సౌకర్యాలు కల్పించాలన్నదే లక్ష్యం. 2018 చివరికి ఇది సాధించి తీరుతాం. గ్రామాల్లో వివిధ సామాజిక వర్గాల అవసరాలకు అనుగుణంగా కల్యాణ మండపాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

- వడ్లమూడి జగన్మోహనరావు, ఎంపీపీ, విజయవాడ గ్రామీణ

పేదల సేవలో విద్యార్థులు

తేలప్రోలు(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా విభాగం విద్యార్థులు నూతన సంవత్సరం పురస్కరించుకుని పేదలకు చేయూతనిచ్చారు. తమ స్నేహితులు, కుటుంబసభ్యుల నుంచి సేకరించిన సొమ్ముతో 150 దుప్పట్లు, బ్రెడ్లు కొనుగోలుచేశారు. జట్లుగా విడిపోయి బెంజికంపెనీ, పటమట, రామవరప్పాడు, గన్నవరం, పెద్ద ఆవుటపల్లి ప్రాంతాల్లో రోడ్ల పక్కన, బస్‌షెల్టర్లలో నిద్రిస్తున్న వృద్ధులు, నిరుపేదలకు ఆదివారం అర్ధరాత్రి, సోమవారం తెల్లవారుఝామున వాటిని అందించారు. వీరవల్లి శ్రీహరి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ప్రిన్సిపాల్ డా. జీవీకే యస్వీ ప్రసాద్, డైరెక్టరు డా. కె. రాజశేఖరరావు విద్యార్థులను అభినందించారు. దుచేసి దర్యాప్తు చేపట్టారు.



పేదలకు దుప్పట్లు పంచుతున్న విద్యార్థి

'కాంగ్రెస్ బలోపేతం అవుతుంది'

కొండపావులూరు (గన్నవరం), న్యూస్‌టుడే : పార్టీ పగ్గాలు చేట్టిన రాహుల్ గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని ఆ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ అన్నారు. మండలంలోని కొండపావులూరులో నూతన సంవత్సరం పురస్కరించుకుని వృద్ధులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. స్వాతంత్ర్యం నాటి నుంచి కాంగ్రెస్ పేదల కోసం పనిచేస్తోందన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ చూపిన బాటను నేడు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ అనుసరిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు పోలవరం కాలువ నీటిని ఇవ్వటంలేదన్నారు. నివేశనా స్థలం, గృహనిర్మాణం వంటి అవసరాలను జన్మభూమిలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. జెట్టి రవికుమార్‌కు పార్టీ కండువాకప్పి ఆమె కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ కన్వీనర్ కొమ్మినేని మల్లిఖార్జునరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి ప్రదీప్, జెట్టి రాములు, చింతపల్లి నాగరాజు, నక్కానాని తదితరులు పాల్గొన్నారు.



పేదలకు దుస్తులు అందజేస్తున్న పద్మశ్రీ

నూతన కార్యవర్గం ఎన్నిక

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : బాపులపాడు మండల ఆర్యవైశ్య మహిళామండలి నూతన అధ్యక్షురాలిగా చింతా సునీత ఎంపికయ్యారు. సోమవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించిన ఎంపిక కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తగుండు రమేష్ హాజరయ్యారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా చలువాది రాజ్యలక్ష్మి, కోశాధికారిగా మిట్టపల్లి లలిత, ఇతర సభ్యులతో కూడిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పైడి సుధాకర్, కార్యదర్శి కంభంపాటి శ్రీనివాసరావు, తవ్వా కుటుంబరావు తదితరులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.



నూతన కార్యవర్గ సభ్యులు

కాలిన గాయాలతో వివాహిత మృతి

ఏలూరు నేరవార్తలు: ఓ వివాహిత కాలిన గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం చిరివాడకు చెందిన వరలక్ష్మి(25), ఏలూరు ఆర్‌ఆర్‌పేటకు చెందిన మేడిపల్లి జాన్ తంబి దంపతులు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. పండగ సందర్భంగా వరలక్ష్మి ఇటీవల తన పుట్టింటికి వెళ్లారు. సోమవారం తెల్లవారుజామున ఇంటి ముందు చలిమంట కాగుతుండగా వరలక్ష్మి ధరించిన నైటీకి మంటలంటుకున్నారు. ఈ ఘటనలో తీవ్రగాయాలైన ఆమెను కుటుంబీకులు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఇక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి సమయంలో ఆమె మృతి చెందారు. దీనిపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

బ్యాంకు సేవా కేంద్రం ప్రారంభం

నున్న(విజయవాడ గ్రామీణ) : నున్న పరిసర గ్రామీణ ప్రజల కోసం ఎస్‌బీఐ శాఖ తరఫున సేవా కేంద్రాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. విశ్రాంత ఎ.జి.ఎం మేరుగ శివాజీ దీనిని ప్రారంభించారు. బ్యాంకు మిత్ర కొర్నిపాటి వేణుభార్గవ్ మాట్లాడుతూ.. నున్న, సూరంపల్లి, ముస్తాబాద్ తదితర పరిసర గ్రామాల ప్రజలు, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పింఛన్లు పంపిణీ చేస్తామని, శూన్య ఖాతాలు తెరుస్తామన్నారు. ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ పవన్‌కుమార్, జోనల్ కార్యాలయ మేనేజర్ ఎం. వెంకటేష్, నేషనల్ కోఆర్డినేటర్ జి. లవ్‌కుమార్ పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

పాతపాడు(విజయవాడ గ్రామీణ), న్యూస్‌టుడే : నూతన సంవత్సరం పురస్కరించుకుని పాతపాడు తెదేపా ఆధ్వర్యంలో తయారుచేసిన కాలమానిని ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ప్రారంభించారు. సోమవారం ఆయనను పాతపాడు జన్మభూమికమిటీ సభ్యులు కలపాల అబ్రహాం కలుసుకుని సంయుక్తంగా కాలమానిని ఆవిష్కరించారు. నున్న, పి. నైనవరం, అంబాపురంలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేకులు కోశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చర్చీలు, ఆలయాలు భక్తులతో నిండిపోయాయి.

గన్నవరం

నూతన కమిటీ ఎన్నిక

నున్న(విజయవాడ (గ్రామీణ), న్యూస్‌టుడే : విజయవాడ గ్రామీణ మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా పరసా శిఖామణి, అధ్యక్షుడిగా మామిళ్ల ఫణికుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇంద్రగంటి గోపికృష్ణ ఎన్నికయ్యారు. సభ్యులుగా దాసరి కామేశ్వరరావు, సాయి, మరో ముగ్గురిని ఎన్నుకున్నారు.



గన్నవరం : ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన వంశీ



ఉంగుటూరు పీహెచ్‌సీలో కేకు కోస్తున్న రాంబాబు



గన్నవరం : వైకాపా కార్యాలయంలో వెంకట్రావ్..

నూతన సంవత్సరం.. శుభ స్వాగతం

ఉత్సాహంగా వేడుకలు

బుద్దవరం, ముస్తాబాద (గన్నవరం), న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకలు గన్నవరం ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంఘాలు, పార్టీల శ్రేణులు పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. యువకులు ద్విచక్రవాహనాలపై ప్రదర్శనలు చేశారు. కూడళ్లలో కేక్‌లు కోసి మిఠాయిలు పంచుకున్నారు. గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ కార్యాలయంలో కేక్ కోసి వేడుకలు ప్రారంభించారు. తెదేపా నాయకులు పడమట సురేష్, అరవపల్లి బోసు, చిరుమామిళ్ల సూర్యనారాయణ, నిడమర్తి బుజ్జారావు తదితరుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పట్టణ తెలుగు యువత తదితర నాయకుల ఆధ్వర్యంలో కేక్ కోశారు. తెదేపా నాయకులు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల అధికారులు, నాయకులు ఎమ్మెల్యేని కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. భాజపా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమార స్వామి కేక్‌ను కోశారు. కిసాన్ మోర్చా నాయకులు తుమ్మల అంజిబాబు, నాయకులు నాదెండ్ల మోహన్, నెర్సు వెంకట శ్రీనివాసరావు, కానూరి శేషుమాధవి, వల్లూరు చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకట్రావ్, నాయకులు దుట్టా రవిశంకర్ కేకు కోసి పంపిణీ చేశారు. పార్టీ నాయకులు కాసన్నేని గోపాలరావు, కోటగిరి వరప్రసాద్, ఎండీ గౌసాని, నక్కా గాంధీ, మద్దినేని వెంకటేశ్వరరావు, సర్పంచులు నీలం ప్రవీణ్‌కుమార్, తమ్మిశెట్టి రఘుబాబు, కైలే ఆదిలక్ష్మి, కోడెబోయిన బాబి, కూరాటి అరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

✦ మండలంలోని ముస్తాబాద జగ్జీవన్ నగర్ చర్చిలో



మల్లవల్లిలో తెదేపా నాయకుల సంబరాలు

దువ్వూరి సుకుందరావు జ్ఞాపకార్థం కుమారుడు స్టాలిన్‌బాబు వృద్ధులకు, వికలాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చోడవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. బుద్దవరంలో వైకాపా కార్మిక విభాగం నాయకులు వేల్పుల బసవరావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ సేవాసమితి సహకారంతో వృద్ధులకు కొబ్బరి నూనె, ఓఆర్ఎస్ డబ్బాలు పంపిణీ చేశారు. బుద్దవరం రోడ్డులో జిల్లా ఎంపీటీసీల సంఘం కార్యదర్శి పడమట రంగారావు 42 కిలోల కేక్‌ను కోసి గౌడపేట యువతకు పంపిణీ చేశారు.

ఉంగుటూరు, న్యూస్‌టుడే : మండల పరిధిలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రాంబాబు కేకు కోశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముత్యాల శ్రీనివాస్, ఆత్కూరులో వైస్ ఎంపీపీ ఆర్నేపల్లి సింహాచలం వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ ఇందిర, ఎంపీడీవో శివప్రసాద్, ఈవోపీఆర్డీ నరసింహారావు తదితరులు గన్నవరంలోని ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే వంశీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు సైతం ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

మల్లవల్లి, రేమల్లె, వేలేరు, వీరవల్లి (హనుమాన్‌జంక్షన్ (గ్రామీణం), న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు సంబరాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆలయాలు, చర్చిలు, ప్రార్థనా మందిరాలను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. నూతన సంవత్సరానికి స్వాగతం చెబుతూ యువత సందడి చేసింది. మిఠాయిలు పంచుతూ, బాణసంచా కాల్చుతూ కేరింతలు కొట్టారు. మల్లవల్లి, రేమల్లె, వేలేరులో తెదేపా శ్రేణులు కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించాయి. వైకాపా పలు చోట్ల సంబరాలు నిర్వహించింది. వేలేరు వేడుకల్లో వైకాపా నాయకులు యార్లగడ్డ వెంకట్రావు, దుట్టా రామచంద్రరావులు పాల్గొన్నారు. కె.సీతారాంపురం చర్చిలో తెదేపా మండల అధ్యక్షుడు చెన్నుబోయిన శివయ్య ఆధ్వర్యంలో కేకు కోశారు. ప్రార్థనలకు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరయ్యారు. వీరవల్లి షిర్డీ సాయి మందిరం, జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ సందడి కన్పించింది.

హనుమాన్‌జంక్షన్: నూతన సంవత్సరం వేడుకలు హనుమాన్‌జంక్షన్ పరిసర ప్రాంత ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం తెల్లవారుఝాము నుంచి అభయాంజనేయస్వామి దేవాలయం, లక్ష్మీవేంకటేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడాయి. తెదేపా మండల కార్యాలయంలో అధ్యక్షుడు వీరమాచనేని సత్యప్రసాద్, వైకాపా కార్యాలయంలో డా. దుట్టా రామచంద్రరావు కేకులు కోసి కార్యకర్తలకు అందజేశారు. పుట్టగుంట సతీష్ కార్యాలయంలో హాస్య నటుడు కిషోర్‌దాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆహూతులను అలరించారు. కేకుకోసి అందరికీ పంచారు



వీరవల్లిలో సాయి మందిరంలో..



హనుమాన్‌జంక్షన్: కేకు కోస్తున్న హాస్యనటుడు కిషోర్‌దాస్

నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

వీరవల్లి(హనుమాన్‌జంక్షన్ (గ్రామీణం), న్యూస్‌టుడే : మండల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది వీరవల్లి జడ్పీ పాఠశాల ఆతిథ్యం ఇస్తోంది. మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్తు, రెండు ఎయిడెడ్ ఉన్నత పాఠశాలు, రెండు ప్రాథమికోన్నత, రెండు ప్రైవేటు పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఎనిమిది రకాల క్రీడాంశాల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో తలపడనున్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పోటీలను ప్రారంభిస్తారని ప్రధానోపాధ్యాయులు ఎంవీఎల్.నరసింహరావు తెలిపారు. మొత్తం రెండ్రోజుల పాటు నిర్వహించే ఈ పోటీలకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

చంద్రన్న బీమా చేయూత

రంగన్నగూడెం-సింగన్నగూడెం (హనుమాన్‌జంక్షన్ (గ్రామీణం), న్యూస్‌టుడే : తెదేపా ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న బీమా ఎంతో ఉపయుక్తంగా మారిందని జలవనరులశాఖ అపెక్స్ కమిటీ రాష్ట్ర సభ్యుడు ఆళ్ల గోపాలకృష్ణ పేర్కొన్నారు. రంగన్నగూడెం గ్రామానికి చెందిన కాట్రు శ్రీనివాసరావు ప్రమాదంలో, కొలుసు శాంతకుమారి అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయారు. వీరికి చంద్రన్న బీమా మంజూరైంది. ప్రాథమికంగా అందించే రూ.అయిదు వేల పరిహారాన్ని సోమవారం మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. సర్పంచి నత్తా ప్రసన్నరావు, సహకార, పాల సంఘాల అధ్యక్షుడు తుమ్మల దశరథరామయ్య, మొవ్వా శ్రీనివాసరావు, సహకార సంఘ డైరెక్టర్ కసుకుర్తి వేణుబాబు, ఆళ్ల శివశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు

కేసరపల్లి, సావరగూడెం (గన్నవరం), న్యూస్‌టుడే : నూతన సంవత్సరంలో భక్తి ప్రవత్తులతో ముందుకు సాగాలని సీఎస్ఐ ఫాస్టర్ రెవరెండ్ బ్రదర్ రత్నరాజు హితవుపలికారు. స్థానిక సీఎస్ఐ పట్టణ చర్చి ఆవరణలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆదివారం అర్ధ రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన ప్రసంగిస్తూ.. ఏసుక్రీస్తును స్ఫూర్తిగా తీసుకుని నూతన విధానాలు అవలంబించాలని హితవు పలికారు. స్థానిక సంఘ కాపరి బ్రదర్ బండి జీవ మనోహర్ తదితరులు ప్రసంగించారు. స్థానిక ఆర్సీయం చర్చి ఆవరణలో ఫాదర్ మల్లవల్లి బాలస్వామి దివ్యబలి పూజా కార్యక్రమంతోపాటు నూతన సంవత్సర ప్రార్థనలు చేశారు. కేసరపల్లిలో ఫాదర్ పి.కె.జోసఫ్ పర్యవేక్షణలో దివ్యబలిపూజ నిర్వహించారు. సావరగూడెం ఈసీఐ చర్చి ఫాస్టర్ మల్లెల పరమేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. చర్చి పునర్నిర్మాణానికి ముందుకువచ్చిన దాత తోట వెంకయ్యను సత్కరించారు. ఫాస్టర్ బాబు, వసంత్‌కుమార్, పామర్తి మాధవ్, ఆనంద్‌కుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



గన్నవరం సీఎస్ఐ చర్చిలో ప్రసంగిస్తున్న రత్నరాజు, హాజరైన విశ్వాసులు



కేసరపల్లి ఆర్‌సీఎం ఆలయంలో మాట్లాడుతున్న ఫాదర్ జోసెఫ్

ప్రకృతి సేద్యంతోనే భవిష్యత్తు

- రసాయనాల వాడకంతో దెబ్బతిన్న భూమి
- పెట్టుబడి లేని సాగుతో పేదరికం దూరం
- గ్రామాల కేంద్రంగా సాగు ఉత్పాదకాల తయారీ
- రైతు శిక్షణ సదస్సులో సుభాష్ పాలేకర్



ఈనాడు-అమరావతి : మనం ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే పొందాలనేది ఓ సామెత. వ్యవసాయంలో మళ్లీ అదే ఒరవడి కనిపిస్తోంది. ఇన్నాళ్లూ రైతులే స్వచ్ఛంద సేద్యం చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వమే ప్రకృతి వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలిచి ప్రోత్సాహం అందిస్తోంది. దీంతో రైతులు మరింత మంది మొగ్గు చూపుతున్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రకృతి సేద్యాన్ని అనుసరించడానికి వీలుగా రైతులకు శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. ప్రకృతి వ్యవసాయం పితామహుడు పద్మశ్రీ సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా తొమ్మిది రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో 13 జిల్లాల నుంచి వచ్చిన రైతులు ఆసక్తిగా పాల్గొంటున్నారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల వారు, ఐటీ నిపుణులు శిక్షణకు హాజరవుతున్నారు. ఇక్కడ జరుగుతున్న శిక్షణ శిబిరం సహజ వ్యవసాయం దిశను మార్చనుంది.



పాలేకర్ చెబుతున్న విషయాలను రాసుకుంటున్న రైతులు

శూన్యపెట్టుబడితో సహజ వ్యవసాయం : ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెరగడంతో రసాయన రహిత పదార్థాలు కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతున్నారు. రసాయనాల వినియోగంతో పండించిన పంట ఉత్పత్తులతో తయారైన ఆహారపదార్థాలు తిని వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న క్రమంలో ఆరోగ్యంపై వెచ్చించే ఖర్చు పెరిగింది. ఈ క్రమంలో సహజ వ్యవసాయానికి ఆదరణ పెరిగింది. పూర్వీకులంతా పెట్టుబడి లేకుండా సహజ వ్యవసాయాన్ని చేసేవారు. ఆ తర్వాత అధికోత్పత్తి, లాభాల కోసం అంటూ జరిగిన రసాయన ఎరువులు, పురుగుమందుల ప్రయోగం సంప్రదాయ సాగుశైలిని దెబ్బ తీసింది. అధికోత్పత్తి కోసం వాడిన రసాయనాలు భూమిని, ఆహారం ద్వారా మనిషిని గుల్ల చేస్తున్నాయి. చీడపీడలు పోవాలంటే అధిక దిగుబడి రావాలంటే క్రిమిసంహారకాలు వాడాల్సిన దుస్థితిని కల్పించాయి. ఇలా ఏటా క్రిమిసంహారక మందుల వినియోగం, చీడపీడల బెడదతో రైతుల కష్టనష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సుభాష్ పాలేకర్ సహజ వ్యవసాయం రైతుల్లో కొత్త ఉత్సాహం నింపుతోంది. పంటను ఆశించే తెగుళ్లు వాతావరణం, నేలలో తలెత్తే భౌతిక, రసాయన మార్పుల వల్లే వస్తున్నాయి. వాటిని అరికట్టాలంటే సహజసిద్ధ నిర్మూలనే పరిష్కారమని ప్రకృతి వ్యవసాయం చాటి చెబుతోంది. రాష్ట్రంలో 2016-17లో 704 గ్రామల్లో 40,656 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం ప్రారంభించగా 2017-18లో 331 మండలాల్లో 399 క్లస్టర్లలో 972 గ్రామాల రైతులు ఇందులో భాగస్వామ్యులయ్యారు. ఇంత పెద్దఎత్తున ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రాష్ట్రం మనదేనని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడం ఇందుకు నిదర్శనం. ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుతున్నందునే దీనిని ప్రోత్సహిస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతోనూ ఈ విధానంపై చర్చించి సానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటామని చెప్పడంతో రైతులు ప్రకృతి సేద్యంపై మొగ్గుచూపుతున్నారు.



చిన్నారికి భోజనం పెడుతున్న ఓ మహిళా రైతు

రసాయనాలతో దుష్పరిణామాలు : రసాయనాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు అన్నీ ఇన్నీ కావు. వానపాములు అంతరించిపోవడం, భూసారం దెబ్బతినడంతో కొత్త సమస్యలు వస్తున్నాయని సుభాష్ పాలేకర్ రైతులకు వివరిస్తున్నారు. వివిధ ఉదాహరణలు, గణాంకాలతో విశ్లేషించి రైతులకు అర్థమయ్యేలా చెబుతున్నారు. ప్రకృతి వ్యవసాయంలో రైతులు సొంతంగా తయారు చేసుకునే బీజామృతం వల్ల చీడపీడల నుంచి రక్షణ కల్పించే పద్ధతులు సదస్సులో రైతులకు వివరిస్తున్నారు. వివిధ పంటల సాగులో తీసుకోవాల్సిన అంశాలు, అంతర పంటల సాగుపై శిక్షణ ఇస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లకపోతే మరో 200 ఏళ్లకు భూసారం పూర్తిగా దెబ్బతింటుందని యునైటెడ్ నేషన్స్ సంస్థ హెచ్చరించిన నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం వైపు అందరి చూపు కేంద్రీకృతమైంది. ఇప్పటికే సహజ సేద్యం చేస్తున్న రైతులతో పాటు ఔత్సాహిక రైతులు సైతం శిక్షణ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇది తమకు మంచి అవకాశమని, మరిన్ని మెలకువలు నేర్చుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



భోజనాలు చేస్తూ...



వివిధ అంశాలపై చర్చిస్తున్న అన్నదాతలు

కిటకిట లాడిన ఇంద్రకీలాద్రి



కిక్కిరిసిన క్యూలైను



అలరించిన నృత్యం

▲ నూతన సంవత్సరం వేళ పోటెత్తిన భక్తులు ▲ బ్యాటరీ కార్లు పనిచేయక వృద్ధులు, వికలాంగుల అవస్థ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : నూతన ఆంగ్ల సంవత్సరాది మొదటి రోజున వేలాది మంది భక్తులు ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దర్శనానికి సోమవారం తరలివచ్చారు. దేవాలయాల్లో ఆంగ్ల సంవత్సరాన్ని నిర్వహించరాదని దేవాదాయ శాఖ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో దేవస్థానం అధికారులు కనీస ఏర్పాట్లు కూడా చేయలేదు. ఫలితంగా సోమవారం భక్తులు చాలా ఇబ్బంది పడ్డారు. వేకువ జాము నుంచే భక్తులు అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్లలో బారులు తీరారు. మధ్యాహ్నం ఉచిత దర్శనానికి సంబంధించిన క్యూలైన్లు మొత్తం భక్తులతో నిండిపోయాయి. మల్లికార్జున మహా మండపం కింది వరకు భక్తులు వచ్చారు. రెండో వైపున ఘాట్ రోడ్డు మీదకు భక్తులు బారులు తీరారు. ఇదే పరిస్థితి కొనసాగితే తోపులాటలు జరిగే ప్రమాదం ఉందని భావించిన పాలకమండలి సభ్యులు సమస్య తీవ్రతను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రూ.వంద క్యూలైన్లో కూడా ధర్మదర్శనం భక్తులను వదలకుంటే ఇబ్బందులు తలెత్తుతాయని వారు చెప్పడంతో అధికారులు స్పందించి ముఖమండప దర్శనం క్యూలైన్లోకి ధర్మదర్శనం భక్తులను ప్రవేశపెట్టారు. దీంతో మధ్యాహ్నం రెండున్నర గంటలకు పరిస్థితి అదుపులోకి వచ్చింది. భక్తులు తాగు నీటి కోసం ఇబ్బంది పడ్డారు. బ్యాటరీ కార్లు పనిచేయక వృద్ధులు, వికలాంగులు పడిన అవస్థలు వర్ణనాతీతం. కనకదుర్గా నగర్ నుంచి మల్లికార్జున మహామండపం వరకు చేరడానికి చాలా ఇబ్బంది పడ్డారు. ఛార్జింగ్ అయిపోవడంతో నాలుగు బ్యాటరీ కార్లను మల్లికార్జున మహా మండపం వద్ద షెడ్డులో నిలిపివేశారు.



బ్యాటరీ కారు లేక అవస్థలు పడిన దివ్యాంగుడు సతీష్

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

దుర్గాఘాట్‌లో దేవస్థానం అధికారులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. కళాకారులు ప్రదర్శించిన నృత్యం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు కార్యక్రమాలు జరిగాయి. నూతన సంవత్సరం కావడంతో పలువురు భక్తులు దుర్గమ్మ దర్శనం చేసుకున్న తరువాత కళావేదిక వద్దకు చేరుకొని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.

జగన్మాత సేవలో హీరోయిన్ తమన్నా

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను ప్రముఖ హీరోయిన్ తమన్నా, తల్లి రజనీ భాటియాతో కలిసి నూతన సంవత్సరం మొదటి రోజైన సోమవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రైవేటు సెక్యూరిటీ వచ్చినప్పటికీ తమన్నాను గుర్తించిన పలువురు ఆమెతో మాట్లాడేందుకు, సెల్ఫీలు దిగేందుకు పోటీ పడటంతో తోపులాట చోటు చేసుకుంది. అతి కష్టం మీద ఆమెను మల్లికార్జున మహా మండపం లిఫ్టు మార్గం వద్దకు చేర్చారు. తొలుత దేవస్థానం సిబ్బంది కూడా ఆమెను దర్శనం చేయించేందుకు పోటీపడ్డారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేయగా.. దేవస్థానం సిబ్బంది అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. దుర్గగుడి విశిష్టతను వైదిక కమిటీ సభ్యుడు శంకరశాండిల్య ఆమెకు వివరించారు.



పాత ఆశీర్వచన మండపంలో హీరోయిన్ తమన్నా

సంస్థ పురోగతికి కృషి చేయండి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెన్‌కో ఎండీ విజయానంద్

ఇబ్రహీంపట్నం,న్యూస్‌టుడే: ఉద్యోగులంతా సమన్వయంతో సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని జెన్‌కో ఎండీ విజయానంద్ పేర్కొన్నారు. ఏపీ జనరేటింగ్ ఎంప్లాయిస్ యూనియన్(1535) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం ఇబ్రహీంపట్నంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ సంస్థ పురోగతికి ఉద్యోగులు కట్టుబడి ఉండాలన్నారు. విద్యుత్తు ఉత్పత్తిలో ఎన్టీటీపీఎస్‌ను ప్రథమ స్థానంలోనే ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ అన్నే శ్రీనివాస్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.రాధాకృష్ణ, మధుబాబు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ సభ ఏర్పాట్ల సమీక్ష



అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్

అత్తోట (కొల్లిపర), న్యూస్‌టుడే: కొల్లిపర మండలంలోని అత్తోటలో బుధవారం నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి నారాలోకేష్ హాజరు కానుండటంతో ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధికారులతో సోమవారం రాత్రి అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సభ నిర్వహణకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. వైద్యశిబిరం, అంగన్‌వాడీ కార్యకర్తల పోషకాహార ప్రదర్శన, సామూహిక శ్రీమంతాలు, రెవెన్యూ శాఖలోని ఆధార్ నమోదు, పశువైద్యశిబిరం, చంద్రన్న బీమా పథకం అమలు, ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనుల ప్రదర్శన ఏర్పాటు చేయాలని సూచించారు. డ్వాక్రా మహిళలకు రంగవల్లులు, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించాలని సూచించారు. సభకు పెద్దఎత్తున గ్రామస్థులు హాజరు కానున్నందున అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఉండాలన్నారు. సమావేశంలో ఆర్డీవో జి.నరశింహులు, తహశీల్దార్ సిహెచ్‌వీ రమణమూర్తి, ఎంపీడీవో ఎల్.విజయాలక్ష్మణ్, వైద్యులు పవన్‌చైతన్య, తెదేపా మండల అధ్యక్షులు భీమవరపు చినకోటిరెడ్డి, నేతలు కొఠారువరప్రసాద్, తుంగల వీరరాఘవులు, వి.సోమయ్య, దాసరినర్సయ్య పాల్గొన్నారు.

ఆరుద్రోత్సవం ప్రారంభం



శివ లింగానికి విద్యుత్తు అలంకరణ

నరసరావుపేట: ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండలో త్రికోటేశ్వరుని ఆరుద్రోత్సవం సోమవారం రాత్రి ప్రారంభమైంది. శివదీక్షాపరులు సాయంత్రం నుంచి ఇరుముడులు కట్టుకుని కోటప్పకొండకు విచ్చేశారు. రాత్రయినా కూడా భక్తులు కొండకు తరలివస్తూనే ఉన్నారు. అర్ధరాత్రి 12 గంటలకు పాత కోటేశ్వరుని దేవస్థానం సన్నిధిలో జ్యోతి దర్శనంతో ఆరుద్రోత్సవం మొదలైంది. అనంతరం స్వామి వారికి మహాన్యాస పూర్వకంగా ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. వేకువన అన్నాభిషేకంతో కార్యక్రమం పూర్తవుతుంది. తెల్లవార్లు నిర్వహించే అభిషేకాలు తిలకించేందుకు భక్తులు భారీగా హాజరవుతున్నారని దేవస్థాన ఈవో యడ్లపల్లి బైరాగి చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా త్రికోటేశ్వరుని దర్శనానికి ఉదయం నుంచి భక్తులు భారీగా వచ్చారు. స్వామి వారికి 364 అభిషేకాలు నిర్వహించారు. అభిషేక టిక్కెట్లు ద్వారా 80వేలకు పైగా ఆదాయం లభించింది. అన్నదాన కార్యక్రమానికి రూ.10 వేలు విరాళం దాతలు అందచేశారని తెలిపారు. ఆరుద్రోత్సవం సందర్భంగా దేవస్థానానికి విద్యుత్తు అలంకరణ చీరాలకు చెందిన దాసరి రవికుమార్ చేయించారని ఈవో వివరించారు.



తెనాలి మండలం సంగం జాగర్లమూడికి చెందిన రైతు మాతంగి విజయ్‌బాబు వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో వరి కోత యంత్రాన్ని పొందారు. యంత్రం వాస్తవ ఖరీదు రూ.1.20 లక్షలు కాగా, ఆయనకు రాయితీ పోను రూ.63 వేలకే లభించింది. దీనిని ఆయన తన ఎనిమిది ఏకరాల సాగులో వినియోగించారు. ఈమేరకు ఎకరాకు రూ.8 వేలు ఖర్చు తగ్గింది. దీంతో యంత్రం కొనుగోలుకు వెచ్చించిన మొత్తం ఈ ఏడాదే తిరిగి వచ్చేసింది. దీంతో పాటు ఆయన పనులు పూర్తయ్యాక ఇతరులకు యంత్రాన్ని అద్దెకు ఇచ్చారు. దానితోనూ లబ్ధి పొందారు. విజయ్‌బాబు అనుభవం వ్యవసాయ యాంత్రీకరణ ఫలితాలను కళ్లకు కడుతోంది.



రాయితీ యంత్రం...
ఆదా మంత్రం

- అన్నదాతలకు తగ్గుతున్న వ్యయప్రయాసలు
- కలిసి వస్తున్న ఆధునిక వ్యవసాయ పద్ధతులు



రాయితీపై అందజేసిన రైతు రథం (పాత చిత్రం)

తెనాలి(మారీస్‌పేట), కొల్లిపర, న్యూస్‌టుడే

వ్యవసాయ యాంత్రీకరణ సాగులో సానుకూల ఫలితాలను ఇస్తోంది. ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఆరు గాలం శ్రమించే రైతు మోములో ఆందోళనను తగ్గిస్తున్నాయి. వాతావరణ సమస్యలు, ఖర్చులు పెరగడం, కూలీల కొరత వంటి ప్రధాన సమస్యల నుంచి అన్నదాత బయట పడగలుగుతున్నాడు. గత నాలుగేళ్లలో కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వేలాది మంది రైతులు ఈ పథకంలో లబ్ధి పొందారు. వ్యవసాయ ఉపకరణాలు ఉపయోగిస్తున్న రైతులకు, లేని వారికి ఆదాయాలు, చేస్తున్న ఖర్చుల్లో తేడా స్పష్టంగా కనిపిస్తుంది.



ఖరీఫ్ కాలంలో రెండు జిల్లాల్లో అత్యధికంగా సాగు చేసే వరి పంటను ఇంటికి తెచ్చే వరకు రైతు శ్రమలో యంత్రాలు భాగంగా మారాయి. వ్యవసాయంలో పెట్టుబడులను, ఖర్చులను తగ్గించేందుకు యాంత్రీకరణ బాగా ఉపయోగపడుతుంది. వరి నాట్లకు, కోత యంత్రాలు, నూర్పిడి యంత్రాలు, తైవాన్ స్ప్రేయర్లు, చివరకు నూర్పిడిలో పశుగ్రాసాన్ని కట్టలు కట్టడానికి యంత్రాల సాయం ఉపయోగపడుతోంది. వరి సాగులో యంత్ర పరికరాలను వినియోగించడంతో రైతుకు కూలీల కొరతతో పాటు ఎకరాకు రూ.7 నుంచి 8 వేల వరకు ఖర్చులు తగ్గుతున్నాయి. అన్నింటికంటే మిన్నగా వాతావరణ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు యాంత్రీకరణ ఉపయుక్తంగా ఉంది.

మూడేళ్లలో లబ్ధిదారులైన రైతులు, పొందిన రాయితీ వివరాలు

	గుంటూరు జిల్లా		కృష్ణాజిల్లా	
సంవత్సరం	రైతులు	పొందిన రాయితీ (రూ.కోట్లలో)	రైతులు	పొందిన రాయితీ (రూ.కోట్లలో)
2015-16	8753	14.68	5241	12.65
2016-17	24,320	28.92	12,021	17.66
2017-18 (ఇప్పటివరకు)	5,877	27.60	2,187	9.00

రాయితీకి పరిమితులు లేవు

రాయితీ యంత్రాలను పొందేందుకు రైతులకు ప్రభుత్వం ఎటువంటి పరిమితులు విధించలేదు. యంత్ర పరికరాలను రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన(ఆర్‌కేవీవై), నార్మల్ స్టేట్ ప్లాన్(ఎన్‌యస్పీ), స్టేట్ డెవలప్‌మెంట్ ప్లాన్(ఎస్డీపీ) అనే మూడు పద్ధతులను అమలు చేస్తుంది. సన్న, చిన్నకారు రైతులు, పెద్ద రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులుగా విభజించి రాయితీని కేటాయిస్తుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు 70శాతం, సన్న, చిన్నకారు, మహిళా రైతులకు 50శాతం, పెద్ద(5ఎకరాల కంటే ఎక్కువ) రైతులకు 40శాతం రాయితీతో యంత్ర పరికరాలు అందజేస్తున్నారు. గత నాలుగేళ్ల కాలంలో పిచికారి యంత్రాలు, వరికోత యంత్రాలు, టార్పాలిన్ పట్టాలు, నేల చదును చేసే యంత్రాలకు రాయితీలను ఇచ్చిన ప్రభుత్వం ఈఏడాది రైతు రథం పేరుతో ట్రాక్టర్లను ఇచ్చేందుకు నిధులు కేటాయించింది. రెండు జిల్లాల్లో 8064 మంది రైతు రథాలను రూ.36.6 కోట్ల రాయితీతో సొంతం చేసుకున్నారు.

యంత్ర పరికరం	అసలు ధర రూ.లలో	రాయితీ రూ.లలో
ట్రాక్టర్ మోడల్ 1	9 లక్షలు	1.5లక్షలు
ట్రాక్టర్ మోడల్ 2	6 లక్షలు	1.5 లక్షలు
వరికోత యంత్రం	1.29 లక్షలు	63వేలు
కంబైన్డ్ హార్వెస్టర్	25లక్షలు	10లక్షలు
తైవాన్ స్ప్రేయరు	19,500	9,500
టార్పాలిన్ పట్టాలు	2,500	1,250

కూలీల సమస్య నుంచి విముక్తి

రైతుల ప్రధాన సమస్యగా భావిస్తున్న కూలీల బెడద నుంచి విముక్తి కలుగుతుంది. దీనితో పాటు వరికోత యంత్రాలు, ట్రాక్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు వాడటంతో సమయం కలిసి వస్తుంది. ఎకరానికి రూ.8 వేలకు పైగా ఖర్చు ఆదా అవుతుంది. గత నాలుగు సంవత్సరాల్లో చూసుకుంటే వరి సాగులో 10 నుంచి 20 శాతం యాంత్రీకరణ అమలు పెరుగుతుంది. విపత్కర పరిస్థితిలో, తుపానుల సమయంలోనూ రైతును గట్టెక్కించే అవకాశం యాంత్రీకరణతో సాధ్యం. రైతు రథాలకు ఈఏడాది బాగా డిమాండ్ ఉంది. వ్యవసాయంలో యంత్ర సాయం బాగుంది.

–ఎం.విజయభారతి, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకురాలు



సోనోవిజన్ లక్కీ డ్రా విజేతలు వీరే..

పటమట, న్యూస్‌టుడే: సోనోవిజన్ క్రిస్మస్, నూతన సంవత్సరం అమ్మకాల్లో భాగంగా సోమవారం కొనుగోలుదారులకు నిర్వహించిన లక్కీ డ్రాలో గొల్లపూడికి చెందిన షేక్ ముజాహిద్ (కూ.నెం.078528) హోండా అమేజ్ కారును గెలుపొందారు. విజయవాడలోని డిజిటల్ విజన్, పానావిజన్, పటమట, గొల్లపూడి షోరూముల్లో కొనుగోలుదారులకు లక్కీ డ్రా నిర్వహించారు. పటమటలోని సోనోవిజన్ షోరూంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పాల్గొని కొనుగోలుదారుల సమక్షంలో డ్రా తీశారు. లక్కీ డ్రాలో ఎల్‌ఈడీ టీవీని నున్నకు చెందిన నాగసురేష్ (కూ.నెం. 008057), రిఫ్రిజరేటర్‌ను మల్లేశ్వరి రవి (కూ.నెం.135521) గెలుపొందారు. ఈ సందర్భంగా సోనోవిజన్ మేనేజింగ్ పార్టనర్ పి.భాస్కరమూర్తి మాట్లాడుతూ అందరి కన్నా తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను కొనుగోలుదారులకు అందజేస్తున్నామని పేర్కొన్నారు.




లక్కీ డ్రా కూపన్‌ను చూపుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

రూ.25లక్షలతో అధునాతన క్రికెట్ నెట్స్ ఏర్పాటు

✦ ఆసక్తిగల చిన్నారులకు ఉచిత శిక్షణ ✦ ఏసీఏ కార్యదర్శి అరుణ్‌కుమార్ వెల్లడి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో రూ.25 లక్షల వ్యయంతో అధునాతనమైన ఎనిమిది క్రికెట్ నెట్స్‌ను ఏర్పాటుచేశామని ఆంధ్రా క్రికెట్ సంఘం కార్యదర్శి చుక్కపల్లి అరుణ్‌కుమార్ తెలిపారు. ఐజీఎంసీ స్టేడియంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంగా అందుబాటులో లేని నెట్స్‌ను మూడు అడుగుల ఎత్తు మెరకచేసి, చుట్టూ కంచెను ఏర్పాటుచేసి ఆధునికీకరించామని చెప్పారు. కంచె లోపల ఒక బోర్‌ను ఏర్పాటు చేశామని, పూర్తి గ్రీనరీతో ఉన్న నెట్స్‌ను స్ప్రింకర్స్‌తో ఎప్పటికప్పుడు వాటరింగ్ చేస్తారన్నారు. ఈ నెట్స్‌లో ఒకేసారి వంద మంది క్రికెటర్లు సాధన చేసుకునేందుకు వీలుందని, ఆరు టర్ఫ్, ఒక ఆస్ట్రో టర్ఫ్, సిమెంట్ వికెట్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు క్రీడాకారుల శిక్షణకు అవసరమయ్యే రెండు బౌలింగ్ యంత్రాలు కూడా ఏర్పాటు చేశామని, కేడీసీఏ ఆధ్వర్యంలో ఎనిమిది శిక్షకులు, ఒక ట్రైనర్ అందుబాటులో ఉంటారని వెల్లడించారు. గత ఏడాది కేడీసీఏ జట్లు మంచి ఫలితాలు సాధించాయని, 2018లో మరిన్ని విజయాలు సాధించే అవకాశాలున్నాయన్నారు. కార్యక్రమంలో కేడీసీఏ కార్యదర్శి ఎ.యల్లారావు, సంయుక్త కార్యదర్శి బి.బాపూజీ, ఏసీఏ ప్రతినిధి సీఆర్‌మోహన్, పలువురు శిక్షకులు పాల్గొన్నారు.



పుస్తకాలు లేకుంటే భాష, చరిత్ర లేవు..


భాష, చరిత్రను కాపాడుకునే కార్యక్రమం ఈ పుస్తక మహోత్సవం. మన సంస్కృతి, భాష, చరిత్ర ఏది నిలబడాలన్నా.. పుస్తకం ప్రధానం. ఏడాది మొదటి రోజు నుంచి ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయం. పుస్తక చైతన్యానికి కేంద్రం విజయవాడ. కవులు, కళాకారులకు పుట్టినిల్లు ఈ ప్రాంతం. మన సంస్కృతి, సంప్రదాయాలు, భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. వాటిని అలాగే మన తర్వాత తరాలు, పిల్లలకు అందించాలి. మన గొప్ప తెలుగు చరిత్రను కాపాడుకోవాలంటే పుస్తకాలు చాలా అవసరం. పుస్తకాలు లేకుంటే.. మనకు చరిత్రే లేదు. విజయవాడ పుస్తక మహోత్సవాన్ని గత రెండున్నర దశాబ్దాలుగా ఉద్యమ స్ఫూర్తితో చేస్తూ వస్తున్నారు. పుస్తకాన్ని ప్రోత్సహించాలంటే.. ఇలాంటివి మరిన్ని చేయాలనే.. రాష్ట్ర వ్యాప్తం చేశాం. ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో వీబీఎఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం. భాషను సైతం కాపాడుకోవాల్సిన అవసరం ప్రస్తుతం ఉంది. అది పుస్తకాల ద్వారానే సాధ్యం.

– ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు మాత్రమే

– నెల్సన్ మండేలా



మంచి పుస్తకం మన దగ్గర ఉంటే, మంచి మిత్రులు లేని లోటు ఉండదు.

– మహాత్మాగాంధీ

గొప్ప పుస్తకాల్లో గొప్ప వ్యక్తులు మనతో మాట్లాడతారు

– ఏపీజే అబ్దుల్ కలామ్



మంచి స్నేహితులు..

పుస్తకాలు మన స్నేహితులు. మంచి పుస్తకాలు మన జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తాయి. మంచి మిత్రులు ఉంటే మంచిగా వెళ్తాం. చెడు స్నేహితులుంటే చెడుగా పోతాం. అందుకే మంచి పుస్తకాలను ఎంచుకోవాలి. మనం బాధల్లో ఉన్నప్పుడు, కుంగిపోయినప్పుడు, నష్టపోయినప్పుడు, కష్టాల్లో ఉన్నప్పుడు మంచి పుస్తకం చదివితే.. మంచి దారి చూపిస్తాయి. ఒక పుస్తకాన్ని చదవడమంటే కొత్త ప్రపంచాన్ని చూడడం లాంటిదే. ఎంతో విజ్ఞానం వచ్చి మనకున్న అజ్ఞానం పుస్తకాల ద్వారా తొలగిపోతోంది. అది సమాజానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పుస్తక పఠనం అనేది చాలా ప్రధానం. అందుకే భవిష్యత్తు తరాలైన మన పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేయాలి. సమాజంలో ఎంత బాగా చదువుకుని విజ్ఞానం సంపాదిస్తే అంత విలువ ఉంటుంది. అవంతం అక్షరం నాస్తి.. అంటే అక్షరాలన్నీ మంత్రాలే.. వాటిని సాధన చేసే ప్రయత్నశీలురు కావాలి. అందుకే పుస్తకాలు పట్టం కట్టేలా జరుగుతున్న విజయవాడ పుస్తక మహోత్సవానికి మరింత విలువను పెంచాలనే నేను స్వయంగా వచ్చి ప్రారంభించడం జరిగింది. ఈ యజ్ఞం ఇలా నిరంతరం కొనసాగాల్సిన అవసరం ఉంది. పుస్తకాలపై నాకున్న ప్రేమతోనే మా సొంతూరిలో మా ఇంటిని ప్రస్తుతం గ్రంథాలయంగా మార్చి అందరికీ అందుబాటులో ఉంచాను. మా అమ్మ అంటే నాకు చాలా ఇష్టం. నేను ఏడాదిన్నర వయసులో ఉండగానే ఆమె స్వర్గస్తులయ్యారు. అందుకే.. నా తల్లిదండ్రుల పేరుతో గ్రంథాలయాన్ని సొంతూరిలో ఏర్పాటు చేశాను. అది ఎంతకాలమైనా కొనసాగించాలని పిల్లలకు సైతం చెప్పాను.

– ఎం.వెంకయ్యనాయుడు, భారత ఉపరాష్ట్రపతి



పుస్తక మహోత్సవం
విజ్ఞాన దీపోత్సవం



విజయవాడ పుస్తక మహోత్సవ సంఘ అధ్యక్షుడు వెంకటనారాయణను సత్కరిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



జనవరి 1

జనవరి ఒకటో తేదీ.. కొత్త సంవత్సర వేడుకలతోపాటు బెజవాడలో పుస్తక సంబరం ఆరంభమైంది.. విజయవాడ నగరం కాస్తా పుస్తకవాడగా మారింది.. విజయవాడ పుస్తక మహోత్సవం (వీబీఎఫ్) ఘనంగా ఆరంభమైంది. ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలిసి 29వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని సోమవారం ఉదయం ప్రారంభించారు. గత ఏడాది కంటే విభిన్నంగా.. సరికొత్తగా విజయవాడలోని స్వరాజ్యమైదానంలో పుస్తక మహోత్సవం కోసం వీబీఎఫ్ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మైదానంలో 300 స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈనెల 11 వరకూ రోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9గంటల వరకూ పుస్తక మహోత్సం కొనసాగుతుంది. గత ఏడాది నుంచి నవ్యాంధ్ర పుస్తక సంబరాలు పేరిట ఈ వేడుకను రాష్ట్ర వ్యాప్తం చేశారు. విజయవాడలో ఇలా గత రెండున్నర దశాబ్దాలుగా పుస్తక మహోత్సవాన్ని నిర్వహించడం సాధారణ విషయం కాదని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పుస్తక మహోత్సవ సంఘం ప్రస్తుత అధ్యక్షులు ఎస్.వెంకటనారాయణను ఈ సందర్భంగా సత్కరించారు.

– ఈనాడు, అమరావతి

ప్రారంభించిన ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి

300 స్టాళ్లలో కొలువుదీరిన లక్షల పుస్తకాలు

ఈ నెల 11 వరకూ కొనసాగనున్న మహోత్సవం

వందల మంది పుస్తక ప్రచురణ సంస్థలు, విక్రేతలు తరలివచ్చి భాగస్వాములయ్యారు. సాహిత్యం, కథలు, కవితలు, సాంకేతికం, ఆధ్యాత్మికం, విప్లవం, వ్యవసాయ అనుబంధమైన, విజ్ఞాన సంబంధమైన పుస్తకాలు లక్షల సంఖ్యలో విజయవాడకు తరలివచ్చాయి. తెలుగు, ఆంగ్ల మాధ్యమ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే అనేక ప్రముఖ ప్రచురణ సంస్థలు రాయితీలను ప్రకటించాయి. పుస్తక ప్రదర్శనలో పాల్గొనే సంస్థలన్నీ తప్పనిసరిగా పది శాతం రాయితీని ఇస్తాయి. గతంలో మాదిరిగా పుస్తక స్టాళ్ల విషయంలో అయోమయం లేకుండా ఈ ఏడాది మార్పులు చేశారు. స్వరాజ్యమైదానంలో చుట్టూ ప్రదర్శనశాలను ఏర్పాటు చేసి.. గేట్ల వద్ద అడ్డంగా గతంలో ఉన్న వాటిని ఈసారి తొలగించారు. ఒక మూల నుంచి ప్రారంభించి ఒక్కో స్టాల్‌నూ పరిశీలిస్తూ ముందుకెళితే.. మళ్లీ ప్రారంభించిన దగ్గరకు అయోమయానికి గురి కాకుండా తిరిగొచ్చేలా ఏర్పాట్లు చేశారు.

మూడు దశాబ్దాలకు చేరువ..

విజయవాడ పుస్తక మహోత్సవం మరో ఏడాదిలో మూడు దశాబ్దాలను పూర్తి చేసుకుంటోంది. వీబీఎఫ్ సంఘం దృఢ సంకల్పానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. వీబీఎఫ్, ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఏడాది 13 జిల్లాల్లోనూ పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేసింది. 30 వేల పుస్తకాలతో పుస్తక మహోత్సవం సంఘం ఆధ్వర్యంలో నగరంలో ఓ గ్రంథాలయాన్ని సైతం నిర్వహిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పుస్తకాల సంఖ్యను పెంచుకుంటూ వెళుతున్నారు. ఇదో పవిత్ర కార్యంగా భావించి మూడు దశాబ్దాలుగా కొనసాగిస్తున్నట్లు వీబీఎఫ్ సంఘం ప్రతినిధులు వెల్లడించారు.



ఏటా వేచిచూస్తుంటాం..



విజయవాడ పుస్తక మహోత్సం కోసం ఏటా జనవరి ఎప్పుడొస్తుందా అని అంతా ఎదురుచూస్తుంటాం. విజయవాడతో పాటూ కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి సైతం పుస్తక ప్రియులు వస్తుంటారు. ఏడాదంతా డబ్బులు దాచుకుని మరీ వచ్చి పుస్తకాలను కొనుగోలు చేస్తుంటారు. మా గ్రంథాలయాలకు అవసరమైన అరుదైన పుస్తకాలను సైతం వీబీఎఫ్‌లో కొనుగోలు చేస్తుంటాం. ఇతర నగరాల్లో మాత్రమే దొరికే అనేక పుస్తకాలు ఈ పదకొండు రోజులూ అందుబాటులో ఉంటాయి. పుస్తక ప్రియులకు ఇంతకంటే గొప్ప వేడుక మరొకటి ఉండదు. ప్రధానంగా విజయవాడ నగరంలో ఉండేవారికి సంక్రాంతి కంటే.. పుస్తక మహోత్సవం అంటేనే ఎక్కువ ఆసక్తి.

– డాక్టర్ జి.ఎ.ప్రసాదరావు, ఆంధ్ర లయోలా కళాశాల లైబ్రేరియన్

దేశంలోని ప్రధాన మహోత్సవాల్లో ఒకటి



పుస్తక మహోత్సవాన్ని ప్రారంభించిన తొలి నాళ్లలో ఎంత ఉత్సాహంగా నిర్వహిస్తూ వచ్చామో.. ఇప్పుడూ అదే ఉంది. పుస్తకాలను నేటి తరానికి చేరువ చేసే యజ్ఞంలో భాగంగా పుస్తక మహోత్సవాన్ని 29 ఏళ్లుగా నిర్వహిస్తున్నాం. దేశంలోని ప్రధాన పుస్తక మహోత్సవాలలో ఒకటిగా మనదీ ఉండాలనే ప్రయత్నం నిర్విరామంగా చేస్తూ వస్తున్నాం. అనుకున్నట్టుగానే ప్రస్తుతం దేశంలో జరిగే ప్రధాన పుస్తక మహోత్సవాలలో మనదీ ఒకటిగా నిలుస్తోంది. దేశంలోని పలు ప్రాంతాల నుంచి ప్రచురణ సంస్థలు, పుస్తక విక్రేతలు ఏటా వచ్చి వీబీఎఫ్‌లో పాల్గొంటున్నారు. ఏటా 11 రోజులు జరిగే వేడుకల్లో కనీసం పది లక్షల మంది వచ్చి సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈసారి కూడా ఎలాంటి ఇబ్బంది రాకుండా పక్కాగా ఏర్పాట్లు చేశాం. పుస్తక ప్రియులంతా సందర్శించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

– బాబ్జీ, 29వ పుస్తక మహోత్సవం మీడియా కన్వీనర్, మాజీ అధ్యక్షులు

ప్రదర్శనలో రాయితీల జోరు

విజయవాడ పుస్తక మహోత్సవంలో పాల్గొనే ప్రతి స్టాల్ నిర్వాహకుడూ ఖచ్చితంగా పది శాతం రాయితీని ఇస్తారు. దానితో పాటూ కొందరు ప్రత్యేక రాయితీలను సైతం ప్రకటిస్తున్నారు. ఇది కాకుండా పాత పుస్తకాలను తక్కువ ధరకు అందించే స్టాల్స్ సైతం ఏర్పాటయ్యాయి. 92 పీకాక్ క్లాసిక్స్ 30 శాతం రాయితీని ఇస్తున్నారు. మరికొన్ని స్టాళ్లలో నాలుగైదు పుస్తకాలను ప్యాకేజీగా అందిస్తున్నారు. సాహిత్యం, కథలు, కవితలు, ఆధ్యాత్మికం, సాంకేతికం, ఇంజినీరింగ్, ప్రభుత్వ రంగ సంస్థల ముద్రణలు, మానసికశాస్త్రం, వైద్యం, ఆర్ట్స్, విప్లవం, వ్యవసాయ సంబంధమైన పుస్తకాలు, పాఠ్య ప్రణాళికలకు సంబంధించిన తెలుగు అకాడమీ సహా అన్ని రకాల పుస్తకాలూ అందుబాటులో ఉన్నాయి. తెలుగు ప్రచురణల స్టాళ్లకు రూ.9 వేలు, ఆంగ్ల ప్రచురణలకు రూ.18వేలను ఈ 11 రోజుల ప్రదర్శనలో అద్దెగా వీబీఎఫ్ నిర్వాహకులు నిర్ణయించారు. వీటిపై పన్ను అదనం. కేవలం పుస్తకాల స్టాళ్లే కాకుండా.. సీడీలు, చిన్నపిల్లలకు సంబంధించిన సామగ్రిని విక్రయించే వారికీ కొందరికి స్టాళ్లను కేటాయించారు.



విద్యార్థుల కోసం ఓ ప్రతిభా వేదిక

విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి వివిధ రకాల పోటీలను నిర్వహించేందుకు ప్రత్యేకంగా అబ్దుల్ కలాం పేరుతో ఒక వేదికను ఏర్పాటు చేశారు. ఈ అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై మంగళవారం నుంచి విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహిస్తారు. కవితాపఠనం, చిత్రాల ఆధారంగా కథ రచన, క్విజ్ పోటీలు, వక్తృత్వపోటీలు, విజువల్ క్విజ్ పోటీలు నిర్వహిస్తారు. జనవరి 7న సాయంత్రం 6 గంటలకు ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసారు. 'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం' అనే అంశంపై ఐఏఎస్ అధికారులు లక్ష్మీపార్థసారథి, అజయ్‌కుమార్, ఎ.బి.వెంకటేశ్వరరావు, ఎ.వి.రాజమౌళి, జి.శ్రీనివాస్, విజయరావు, డాక్టర్ వై.పూర్ణచంద్రరావు, సి.హెచ్.కుటుంబరావు తమ అనుభవాలను వివరిస్తారు.

పిల్లలతో ఆసక్తికర సంభాషణ


ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వరాజ్యమైదానానికి రావడంతో అక్కడ ఉన్న విద్యార్థులు ఉత్సాహంగా హ్యాపీ న్యూ ఇయర్ చెప్పారు. దీంతో తెలుగులో చెప్పమంటూ వెంకయ్యనాయుడు అనగానే.. పిల్లలంతా ఒక్కసారిగా నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ అంతా కలిసి చెప్పారు. మాతృభాషలో చెబితే ఆనందంగా ఉంటుంది కదా.. అంటూ ఉపరాష్ట్రపతి అనడంతో పిల్లలు ఆసక్తిగా విన్నారు. తర్వాత వారు తెలుగులోనే కొత్త ఏడాది శుభాకాంక్షలు చెప్పడం కనిపించింది.



పుస్తకాలు... స్ఫూర్తికి నిలయాలు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: పుస్తకం... ఓ నిశ్శబ్ద విప్లవం. తలరాతను మార్చే ఆధునిక బ్రహ్మ.. అక్షరాలే ఆయుధాలుగా దుర్మార్గాలు.. దుశ్చేష్టలపై పోరాడే సైనికుడు.. సమాజాన్ని తట్టి లేపే విప్లవకారుడు.. ఆనందాన్ని, అనుభూతుల్ని, బంధాలను పొదివి పట్టుకునే అమ్మఒడి. అక్షరం నేర్చినవారు ఏదో ఒక పుస్తకాన్ని తప్పక చదువుతారు. కాలక్షేపానికి చదివినా జీవితంలోని ఏదో ఒక సందర్భంలో అతడ్ని చైతన్యపరుస్తుంది. బడి గుమ్మం తొక్కకపోయినా కేవలం పుస్తకాలు చదివి చరిత్రలో నిలిచిపోయేలా ఎదిగిన మహనీయులున్నారు. ఇలా, ప్రతి ఒక్కరినీ ఏదో ఒక పుస్తకం, ఏదో ఒక సందర్భంలో అక్కున చేర్చుకుంటుంది. అందరిలో ఒకడిగా కాకుండా, అందరి కోసం ఒకడిగా మారుస్తుంది. అందుకే ప్రతి మనిషి విజయం వెనుకా పుస్తకం ఉంటుందనేది నేటి నినాదంగా మారింది. ఎందరో మహనీయుల విజయగాథల వెనుక స్ఫూర్తినిలయాలుగా ఉన్న పుస్తకాల గురించి వారి మాటల్లోనే....

చదివిన ప్రతీసారి ఓ కొత్త కోణం






బాలగంగాధర తిలక్ రాసిన 'అమృతం కురిసిన' రాత్రి నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది. అందులోని గేయాలన్నీ గొప్ప అనుభూతి కలిగిస్తాయి. అందులోని ప్రతి గేయాన్నీ 50 సార్లకు పైగా చదివాను. ఆ గేయాల భాష, శైలి, భావ వ్యక్తీకరణ నన్ను కట్టిపడేశాయి. ఒక్కో గేయాన్ని చదువుతున్నప్పుడు తెలియని ఆనందం కలుగుతుంది. ఏదో చైతన్యం మనసును తట్టిలేపుతుంది. సత్యం శంకరమంచి రాసిన 'అమరావతి కథలు' నన్ను రచయితగా ఎంతో ప్రభావితం చేసిన పుస్తకం. కనీసం వందసార్లు ఆ పుస్తకాన్ని చదివి ఉంటాను. చదివిన ప్రతిసారీ కొత్త కోణం అందులో కనిపిస్తుంది. గుండె తడవటం అనే భావానికి అక్షర రూపం కలిగిస్తే అది అమరావతి కథలు అవుతుంది. నేను నాటకరచయితగా మారటానికి, ఒక భావాన్ని ఎలా వ్యక్తీకరించాలో స్ఫూర్తిదాయకంగా తెలిపిన పుస్తకం అమరావతి కథలు. చదివిన ప్రతిసారీ కొన్ని గంటల పాటు ఆ అనుభూతి నుంచి నేను బయటకురాలేకపోతాను.

– డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఉపాధ్యక్షుడు

వ్యక్తిగా తీర్చిదిద్దింది





తెలుగు సాహిత్యంలో వచ్చిన రామాయణాలన్నీ నాకు స్ఫూర్తినిచ్చాయి. వాటి స్ఫూర్తితోనే 'కాటమరాజు కథలు - సాంస్కృతిక అధ్యయనం' పేరుతో పరిశోధన గ్రంథం రాశాను. రామాయణ కథానాయకుడైన రాముడి ద్వారా ధర్మం, న్యాయం ఎలా ఆచరించాలో తెలుసుకున్నాను. బిడ్డగా, తండ్రిగా, సోదరుడిగా, సమాజంలో ఒక వ్యక్తిగా ఎలా మెలగాలో తెలుసుకుని నన్ను నేను తీర్చిదిద్దుకున్నాను. ఆ భావాలన్నిటినీ పునాదిగా చేసుకుని నలభై సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా నా బాధ్యతలు నిర్వహించారు. అన్నిటినీమించి మహిళల పట్ల సోదరభావంతో, ఉత్తమ సంస్కారంతో ఎలా మెలగాలో నేర్చుకున్నాను. ఎన్ని కష్టాలు వచ్చినా ధర్మం తప్పకూడదనే రాముడి బోధనను నా జీవితంలోనూ ఆచరించాను. నా ఉన్నతికి రామాయణమే పునాది.

– డాక్టర్ వి.వి.భానుమూర్తి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, గుంటూరు.

రచయితగా మారడానికి ప్రేరణ



తెన్నేటి సూరి రచించిన ఛంఘీజ్ ఖాన్ నవల నాలో ఉత్తేజాన్ని కలిగించిన తొలి పుస్తకం. నేను రచయితగా మారి, ఉత్తమ రచనలు చేయటానికి పునాది, ప్రేరణ.. అన్నీ ఈ పుస్తకమే. సూరి రచనలో సాధారణ పాఠకుడే కాదు, రచయిత కూడా ఊహించని ఎన్నో పదప్రయోగాలు ఉంటాయి. రచయితగా మారిన తర్వాత ఒక సన్నివేశాన్ని ఎలా రాయాలి? అనే సందేహం వచ్చినప్పుడల్లా సూరి రచన చదివేవాడిని. అలాగే, లత రాసిన మోహనబంతి కూడా నా మీద ఎంతో ప్రభావం చూపించింది. నూటపాతిక పుస్తకాల రచయితగా నేను నిలదొక్కుకోవటానికి పునాది ఈ రెండు పుస్తకాలే. ప్రతి సన్నివేశాన్ని ఎలా తీర్చిదిద్దాలి? ఏ సందర్భంలో ఎలాంటి పదాలు వాడాలి? సన్నివేశాన్ని ఎలా మలుపుతిప్పాలి వంటి అనేక పాఠాలు ఈ పుస్తకాలు నేర్పాయి. రచయిత అవ్వాలనుకున్న ప్రతి వ్యక్తీ తప్పకుండా చదవవాల్సిన పుస్తకాలు ఇవి.


– డాక్టర్ జి.వి.పూర్ణచందు, ప్రధాన కార్యదర్శి, కృష్ణాజిల్లా రచయితల సంఘం



పుస్తక మహోత్సవంలో నేటి కార్యక్రమాలు

- సి.వి.సాహిత్య వేదిక: మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.45 వరకు 'తెలుగు భాష - వికాసం' అంశంపై ప్రసంగ సదస్సు. శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్ కీలకోపన్యాసం చేయనున్నారు. గౌరవ అతిథిగా సామల రమేష్‌బాబు పాల్గొంటారు.
- సాయంత్రం గం.6 నుంచి 7 వరకు సి.వి. సాహిత్య సమీక్ష. కొత్తపల్లి రవిబాబు, ఎన్.అంజయ్య ప్రధాన వక్తలు
- రాత్రి గం.8 నుంచి 9 వరకు ఉపాధి అవకాశాలు అనే అంశంపై సదస్సు
- అబ్దుల్ కలామ్ ప్రతిభ వేదికపై: ఎల్.కె.జి నుంచి 6వ తరగతి విద్యార్థులకు కవితా పఠన పోటీలు.

స్ఫూర్తి నింపిన కారా మాస్టారి కథలు



మాది శ్రీకాకుళం జిల్లాలోని అంపోలు గ్రామం. కారా మాస్టారు (కాళీపట్నం రామారావు) కథల్లో ఒక చోట మా ఊరు పేరు కనిపించింది. అలాగే, మా ఉత్తరాంధ్ర యాస, జీవనవిధానం అన్నీ అందులో ఉన్నాయి. దాంతో ఆసక్తిగా అనిపించి, కారా మాస్టారి కథలు చదవటం ప్రారంభించాను. క్రమంగా అవి నన్ను ప్రభావితం చేయడం ప్రారంభించాయి. డిగ్రీ చదివే రోజుల్లో నాటకాలు వేసేవాడిని. అందుకోసం రావిశాస్త్రి నాటకాలు చదివేవాడిని. ఇలా, ఈ ఇద్దరి రచనలు నాలో తెలియని స్ఫూర్తి నింపాయి. తర్వాతికాలంలో నేను నాటక రచయితగా మారిన తర్వాత కారా మాస్టారి ప్రభావం నా మీద స్పష్టంగా కనిపించింది. సన్నివేశాన్ని ఎంపిక చేసుకోవటం మొదలు సంభాషణల వరకు ఆయన ప్రభావం నా మీద స్పష్టంగా పడింది. కథా శిల్పం, జీవితాన్ని రచనలో ప్రతిబింబించటం, వాస్తవికతను సాహిత్య సౌందర్యంగా మలచటం వంటి ఎన్నో నైపుణ్యాలు కారా మాస్టారి నుంచే తెలుసుకున్నాను. ఇప్పుడు జిడ్డు కృష్ణమూర్తి, ఓషో రచనలు చదువుతున్నాను.

– డాక్టర్ డి.విజయభాస్కర్, సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ



ఏ పరిజ్ఞానం అవసరమో దానినే అందిస్తాయి..



పుస్తకాలతో సహవాసం చేస్తే జీవితంలో మంచి స్థానాలకు చేరుకోవచ్చు. నా వరకూ నేను సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చినా.. పుస్తకాలే ఇంతవరకూ తీసుకొచ్చాయి. సాంకేతికంగా ఎంత ముందుకు వెళుతున్నా.. నేటికీ పుస్తకాన్ని వీడని వారినే విజయం వరిస్తోంది. జీవితంలో ఉన్నతమైన భావాలను పెంపొందించేవి పుస్తకాలే. మనకు ఏ పరిజ్ఞానం అవసరం దానినే ఖచ్చితంగా అందించేవి పుస్తకాలు. అంతర్జాలంలోనికి వెళ్లి ఓ విషయంపై వెతుకుతుంటే.. అది కచ్చితంగా దొరుకుతుందనే నమ్మకం ఉండదు. ఒక విషయం తెలుసుకునేందుకు వెతికితే.. పది కనిపిస్తాయి. వాటిలో ఏది అసలు.. ఏది కాదనేది నిర్ణయించుకోవడం చాలా కష్టం. అదే పుస్తకమైతే ఇలాంటి అయోమయం ఉండదు. ఏది వెతుకుతామో అదే కనిపిస్తుంది. అందుకే ఇప్పటికీ పుస్తకాలంటేనే నాకు ఇష్టం. కానీ.. ప్రస్తుతం పుస్తక పఠనంపై ఆసక్తి సన్నగిల్లుతోంది. ప్రధానంగా తల్లిదండ్రులు సైతం పుస్తకాలను పిల్లలకు దరిచేర్చేందుకు పెద్దగా ప్రయత్నం చేయడం లేదు. అది వారి భవిష్యత్తునే దెబ్బతీస్తోందనే వాస్తవాన్ని గుర్తించడం లేదు పిల్లలకు ఆధునిక విజ్ఞానం అందించడంలో తప్పులేదు.. కానీ.. మూలాలను వదిలేసి వెళ్లడం వల్ల జరిగే అనర్థాలనూ గుర్తించాలి. పుస్తక మహోత్సవాలను నిర్వహించడం వల్ల భవిష్యత్తుతరాలకు పుస్తకాలను దగ్గర చేసేందుకు ఓ మార్గం ఏర్పడుతుంది.

– డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్

మొదటి రోజు జరిగిన కార్యక్రమాలు..

పుస్తక మహోత్సవం తొలి రోజున సి.వి.సాహిత్య వేదికపై సాయంత్రం 6గంటల నుంచి 7గంటల వరకూ యు.ఎన్.యోగి సంస్మరణసభను నిర్వహించారు. సాయంత్రం 7గంటల నుంచి 9 వరకూ 'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం' అంశంపై సమావేశం. మొదటి రోజు కావడంతో స్టాళ్ల నిర్వాహకులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసుకునేందుకు రాత్రి వరకూ సమయం పట్టింది. కొన్ని స్టాళ్ల నిర్వాహకులు మాత్రం ముందురోజే సిద్ధం చేసుకోవడంతో.. ఆ స్టాళ్లను పుస్తక ప్రియులు సందర్శించి కొనుగోళ్లు చేశారు. గత ఏడాదితో పోలిస్తే.. తొలి రోజు సైతం సందర్శకులు ఈసారి బాగానే వచ్చారు. గత ఏడాది పెద్దనోట్ల రద్దు ప్రభావంతో పుస్తక మహోత్సవంపైనా కొంత ప్రభావం పడింది. డిజిటల్ పద్ధతిలో స్వైపింగ్ యంత్రాలను ఏర్పాటు చేసినప్పటికీ కొనుగోళ్లపై ప్రభావం పడింది. ఈసారి తొలి రోజు నుంచే కొనుగోళ్లు ఊపందుకున్నాయి.

తొలి భాషోద్యమ కార్యకర్త త్యాగరాజస్వామి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: తన కీర్తనలన్నిటినా అచ్చమైన తెలుగుదనాన్ని నింపి, తెలుగు భాషకు చిరంజీవత్వాన్ని సాధించిన త్యాగరాజ స్వామి తొలి భాషోద్యమ కార్యకర్త అని, ఉద్యమాలు, నినాదాలు చేయకుండా, ఆచరణాత్మకంగా తెలుగును తరతరాలపాటు సంరక్షించే కార్యాన్ని ఒంటిచేతి మీద నిర్వహించిన తెలుగు తల్లి ముద్దుబిడ్డ త్యాగరాజు అని విఖ్యాత సంస్కృత విద్వాంసుడు డాక్టర్ ధూళిపాళ రామకృష్ణ అన్నారు. సంగీత సన్మండలి ఆధ్వర్యాన దుర్గాపురంలోని ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో వారం రోజుల పాటు నిర్వహించనున్న త్యాగరాజ ఆరాధనోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో రామకృష్ణ ప్రధానోపన్యాసం చేస్తూ భాషాభిమానం అధికంగా ఉన్న తమిళనాడులో తెలుగువాడుగా ఉంటూ, వారితో పాటు కన్నడిగులు, మహారాష్ట్రీయుల ఆదరణ కూడా పొందిన ఒకే ఒక వ్యక్తిగా త్యాగరాజ స్వామిని కొనియాడారు. తన కీర్తనల నిండా అపారమైన భక్తిరసాన్ని నింపి, తెలుగుజాతి నడవడికను తీర్చిదిద్దారన్నారు. రామాయణ, భాగవత, ఉపనిషత్తుల భావాలను తేట తెలుగుపదాల్లో తన కీర్తనల్లో పొందుపరచారని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన ప్రాంతాల్లో త్యాగరాజ స్వామి విగ్రహం పెట్టాలని, త్యాగరాజ నగర్‌గా ప్రధాన ప్రాంతాలకు పేర్లు పెట్టాలని ఆయన సూచించారు. సన్మండలి కార్యదర్శి మోదుమూడి సుధాకర్ మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా సన్మండలి ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విఖ్యాత సంగీత విద్వాంసుడు పెమ్మరాజు సూర్యారావు మాట్లాడుతూ కర్నాటక సంగీత కచేరీలకు త్యాగరాజ స్వామి చూపించిన మార్గాన్నే ఇప్పటికీ అనుసరిస్తున్నట్లు చెప్పారు. విదుషీమణి కామరాజు అన్నపూర్ణ జ్యోతిప్రకాశన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కచేరీల్లో పోపూరి శ్యామసుందర్ (గుడివాడ), మల్లాది కార్తిక త్రివేణి, వడ్లమాని సుజనా సుబ్రహ్మణ్య శర్మ (చెన్నై), డాక్టర్ ద్వారం వి.కె.జి.త్యాగరాజు (విశాఖపట్నం) పలు త్యాగరాజ కృతులను గానం చేశారు. ఆయా కళాకారులకు గండూరి శ్రీనివాసమూర్తి, పెరవలి నందకుమార్, వి.మధుసూదన్ వాయులీనంతో, ఇంగువ ఆంజనేయశాస్త్రి, డాక్టర్ కందుల అనిల్‌కుమార్, పారుపల్లి సుబ్బరాయఫల్గుణ్, ఆర్.సుధాకర్ మృదంగంతో సహకరించారు.



మాట్లాడుతున్న సుధాకర్. పక్కన అన్నపూర్ణ, రామకృష్ణ

రాజధాని నిర్మాణానికి పునరంకితం కావాలి

సీఆర్డీఏ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: గత మూడేళ్లలో ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఈ నూతన సంవత్సరంలోనూ అదే కృషిని మరింతగా కొనసాగిస్తూ రాజధాని నిర్మాణానికి పునరంకితం కావాలని సీఆర్డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆకాంక్షించారు. సీఆర్డీఏ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి, అధికారులు, ఉద్యోగులు, రాజధానికి భూములిచ్చిన రైతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఐదు నెలల్లో గ్రీవెన్స్ సెల్ పనులన్నీ పూర్తిచేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి నూతన సంవత్సరం తొలి రోజే అప్పగించామని చెప్పారు. 2018.. రాజధాని నిర్మాణాలు పూర్తి చేసే సంవత్సరమని కమిషనర్ అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఈ ఎం.ఎ.షుకూర్, ఇంజినీరింగ్ బృందాన్ని అభినందించారు. ప్రత్యేక కమిషనర్ వి.రామమనోహరరావు, అదనపు కమిషనర్లు సగిలి షణ్మోహన్, బీఎల్ చెన్నకేశవరావు, వివిధ విభాగాల డైరెక్టర్లు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



సహోద్యోగికి కేక్ తినిపిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్

నగరంలో నేడు

దుర్గాపురంలోని ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో సంగీత సన్మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో కార్యక్రమాలు:

- ❖ ఉదయం గం.9లకు అండవిల్లి శారద వీణ కచేరీ
- ❖ ఉదయం గం.9.20 నుంచి 12.30 వరకు వి.రామ్మోహన్, ఎ.ఐశ్వర్య, టి.చిదంబరి, బి.సాయి తరుణ్, ఆర్.అమూల్య, కె.ఆర్.సుధారాణి, పప్పు సదాశివశాస్త్రి గాత్ర కచేరీలు
- ❖ సాయంత్రం గం.5 నుంచి పి.లావణ్య బృందం, చివుకుల ఉష, రఘురామ్ హరి, కె.గీతాలక్ష్మి, మల్లాది నాగలక్ష్మి, వడ్లమాని శ్రీవిద్య (చెన్నై), అంజనా సుధాకర్ గాత్ర కచేరీలు
- ❖ రాత్రి గం.8లకు ఎన్.సి.హెచ్.బుచ్చయాచార్యులు, పాటిబండ్ల జానకి గాత్ర కచేరీ

- ❖ ఉదయం 10.30 గంటలకు హనుమాన్‌పేటలోని దాసరిభవన్ వద్ద సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎ.బి.బర్ధన్ ప్రథమ వర్ధంతి సభ.
- ❖ సాయంత్రం 6.30 గంటలకు మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో మహతీ క్రియేషన్స నాటకోత్సవాల్లో భాగంగా రసఝురి పొన్నూరు (నిడుబ్రోలు) సమర్పణలో జనశ్రేణి విజయవాడ వారి ఆధ్వర్యంలో 'గుర్తు తెలియని శవం' నాటిక ప్రదర్శన

- న్యూస్‌టుడే, గవర్నర్‌పేట, విజయవాడ సాంస్కృతికం

రవాణా రంగ సమస్యల పరిష్కారానికి కృషి


లారీ యజమానుల సంఘం జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం

పటమట, న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన అనంతరం రవాణా రంగం అనేక ఇక్కట్లను ఎదుర్కొంటోందని ఈ తరుణంలో లారీ యజమానుల సమస్యల పరిష్కారానికి తాను శాయశక్తులా కృషి చేస్తానని కృష్ణా జిల్లా లారీ యజమానుల సంఘం అధ్యక్షులు కోనేరు వెంకట రామారావు అన్నారు. సంఘం నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం బెంజిసర్కిల్ సమీపంలోని లారీ యజమానుల సంఘం హాలులో సోమవారం జరిగింది. అధ్యక్షునిగా కోనేరు వెంకట రామారావు, ఉపాధ్యక్షులుగా ఆళ్ల శ్రీమన్నారాయణ, గాజుల బాలగంగాధర్ తిలక్, ప్రధాన కార్యదర్శిగా అడుసుమిల్లి సదాశివరావు, కార్యదర్శులుగా కుర్రా సాయిరామ్, షేక్ బాషా, కోశాధికారిగా గుళ్లపల్లి రామమోహన్‌లతో ఎన్నికల ప్రధానాధికారి పాలడుగు వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ లారీ యజమానులకు సరైన కిరాయిలు లభించడం లేదని చెప్పారు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే పెట్రోలు, డీజిల్ ధరలు అధికంగా ఉండడం, టోల్ ఛార్జీలు లోపభూయిష్టంగా ఉండడం, థర్డ్ పార్టీ ప్రీమియం పెనుభారం కావడంతో రవాణారంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. ఏఐఎంటీసీతో సంప్రదింపులు జరుపుతూ రవాణా రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు




ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	8:05గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
ఢిల్లీ	9:05	ప్రతి రోజు
ఢిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

నేటి నుంచి పంచాయతీల్లో క్రీడా పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో పలు అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని సూచించారు.

అమరావతి సమాచారం



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై పాతమెట్ల మార్గంలో మంగళవారం మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు మహిళలకు రాహుకేతు పూజ నిర్వహిస్తారు. నిమ్మకాయ డొప్పల్లో ఆవునెయ్యితో దీపారాధన చేసి ఈ పూజ చేస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో వేకువజామున 4గంటల నుంచి 5గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ జరుగుతుంది. స్థలాభావం కారణంగా రూ.5,116టిక్కెట్టు రుసుము చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహా మండపం ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, సహస్ర నామార్చన, అష్టోత్తర పూజలు జరుగుతాయి. ఉదయం 11గంటల నుంచి 12 గంటల వరకు సౌభాగ్యప్రదాయని పూజ జరుగుతుంది. మల్లికార్జున మహామండపంలోని ప్రసాదాల కౌంటర్లలో వేకువ జామున 5గంటల నుంచి రాత్రి 10గంటల వరకు లడ్డు,పులిహోర, భవానీ ప్రసాదం విక్రయాలు జరుగుతాయి.



రూ.300 దర్శనం టికెట్లు : జనవరి 8 నుంచి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉన్న మేరకు జారీ చేస్తారు.

కాటేజీలు : ఫిబ్రవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉన్నవి ఇవ్వనున్నారు.

అర్జిత సేవలు : మార్చి 3, 4వ తేదీకి బుధవారం కేటాయించనున్నారు.

ఈ దర్శనం కేంద్రాల్లో లభ్యమయ్యే సేవలు: కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేష పూజలు

గమనిక : దర్శనం, సేవ టికెట్లు పొందాలనుకునే భక్తులు ఆధార్, పాస్‌పోర్టు, పాన్‌కార్డుల్లో ఒకటి తమ వెంట తీసుకురావాలి.

★ రూ.300 టికెట్లు పొందాలనుకునే భక్తులు ఎంత మందైనా వారికి సంబంధించిన ఆధార్ పత్రాలు తీసుకుని ఒక వ్యక్తి వచ్చి తీసుకోవచ్చు.

★ సేవ టికెట్లు కావాల్సిన భక్తులు ప్రతి ఇద్దరికి ఒకరు విధిగా కేంద్రానికి రావాలి. ★ వాట్సాప్, చరవాణిలో ఉన్న గుర్తింపు పత్రాలు ఆమోదించరు.

★ **కేంద్రం తెరిచి ఉండే వేళలు :** సోమవారం నుంచి శనివారం వరకు, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు. ప్రతి మంగళవారం సెలవు. **- న్యూస్‌టుడే, లబ్బీపేట (విజయవాడ సిటీ)**

స్వరాజ్యమైదాన్ రైతుబజారులో నిన్నటి ధరలు

విజయవాడ సబ్‌కలెక్టరేట్: వంకాయలు రూ.14/18, టమాట రూ.10, బెండ రూ.22, పచ్చిమిర్చి రూ.19, కాకర రూ.20, బీర రూ.26, కాలీఫ్లవర్ 10/12, క్యాబేజి రూ.13, క్యారెట్ రూ.40, దొండ రూ.14, బంగాళదుంప రూ.12, ఉల్లిపాయలు రూ.38, గోరుచిక్కుళ్లు రూ.20, దోస రూ.18, సొర రూ.7/8, పొట్ల రూ.10/8, అరటికాయ రూ.4/5, చామదుంప రూ.33, ములక్కాయ రూ.7/8, ఆకు కూరలు 3 కట్టలు, రూ.5, కంద రూ.24, బీట్‌రూట్ రూ.23, కీరదోస రూ.13, బీన్స్ రూ.28, క్యాప్సికమ్ రూ.42, చింతకాయలు రూ.24, నిమ్మ (డజను) రూ.10/12, కొత్తిమీర కట్ట రూ.3/5, పుదీనా రూ.3/5, ముల్లంగి రూ.5, పచ్చిమామిడి రూ.18/20, అల్లం రూ.32. **గమనిక:** పటమట, కేదారేశ్వరపేట రైతుబజార్లలో కూడా ఇవే ధరలు వర్తిస్తాయి.



2 కంట్రీస్.. స్వర్ణ ప్యాలెస్, అలంకార్, నీలిమ, వెంకటేశ్వర డీలక్స్ (పాయకాపురం), దుర్గామహల్, రామచంద్ర (కంకిపాడు), **జ్యూమాంజి (తెలుగు)..** శైలజ, నవరంగ్, శకుంతల, **ప్రోజెక్ట్ Z..** జయరాం, వెంకటేశ్వర ప్యాలెస్, **ఒక్క క్షణం..** వెంకట స్వర్ణ ప్యాలెస్, కపర్ధి, శ్రీనివాస మహల్, రాఘవేంద్ర, స్వర్ణలక్ష్మి (పాయకాపురం), రాంగోపాల్, విజయలక్ష్మి (కానూరు), శ్రీనివాస (పోరంకి), శ్రీచంద్ర (కంకిపాడు), శివకృష్ణ (కొండపల్లి), **హలో..** అన్నపూర్ణ, రాజకుమారి, బాలాజీ సినివిల్లా (పోరంకి), స్వర్ణ (ఇబ్రహీంపట్నం), **ఎం.సి.ఎ. (మిడిల్ క్లాస్ అబ్బాయి)..** అప్సర, సౌమ్య, స్వాతి, వినాయక్, వెంకట కృష్ణ (పోరంకి), విజయలక్ష్మి (కంకిపాడు), బాలాజీ (ఇబ్రహీంపట్నం), **IO..** కళ్యాణచక్రవర్తి, **టార్జాన్..** రామకృష్ణ,

రవీంద్రసినిమాస్ (పాయకాపురం): 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో. ఎం.సి.ఎ. (మిడిల్ క్లాస్ అబ్బాయి)..

జి3 - రాజ్, యువరాజ్: 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, ఎం.సి.ఎ. (మిడిల్ క్లాస్ అబ్బాయి).. **మీరజ్ సినిమాస్ (గాంధీనగర్):** జ్యూమాంజి (తెలుగు), 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, ఎం.సి.ఎ. (మిడిల్ క్లాస్ అబ్బాయి),

క్యాపిటల్ సినిమాస్ (బెంజిసర్కిల్): 2 కంట్రీస్, COCO (3D ఇంగ్లీషు), ఒక్క క్షణం, మళ్లీ రావా.. హలో, జ్యూమాంజి (3D ఇంగ్లీషు, తెలుగు), ఎం.సి.ఎ. (మిడిల్ క్లాస్ అబ్బాయి), ది గ్రేటెస్ట్ షోమాన్ (ఇం.), ప్రోజెక్ట్ Z, టైగర్ జిందాహై (హిందీ).. **Y. Screens: (బస్టాండ్):** 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, ఎం.సి.ఎ. (మిడిల్ క్లాస్ అబ్బాయి)

ఆకర్షణ.. ఆధ్యాత్మికత

మేరీమాత పుణ్యక్షేత్రానికి నూతన సొబగులు | గుణదలలో అభివృద్ధి పనులు | ఉత్సవాల నాటికి సిద్ధం


సాగుతున్న అంతర్గత రహదారి పనులు

గుణదల, న్యూస్‌టుడే

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుణదల మేరీమాత ఆలయం నూతన రూపు సంతరించుకోనుంది. సుమారు వంద సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ గుడిని అధునాతన సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నారు. తమిళనాడులోని నాగపట్నంలోని వేళాంగణి మాత ఆలయం మాదిరిగా అభివృద్ధి చేయనున్నారు. నాగపట్నంలో అధిక శాతం ప్రజలు తమ కోరికలు తీర్చాలంటూ మొక్కుబడుల నిమిత్తం ఇసుకలో నడుస్తుంటారు. ఇక్కడ కూడా ఇలాంటి సంప్రదాయాన్ని అమల్లోకి తేవాలని ఏర్పాట్లు చేస్తున్నారు. రూ.80లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఫిబ్రవరిలో నిర్వహించే మేరీమాత ఉత్సవాల నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు రెక్టార్ యేలేటి విలియం జయరాజ్ అన్నారు.

సమష్టి దివ్యపూజాబలి పీఠం ఆధునికీకరణ

ఫిబ్రవరిలో మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించే మేరీమాత తిరునాళ్లలో సమష్టి దివ్యపూజా బలి ప్రత్యేకతగా నిలుస్తోంది. దీనిని నిర్వహించే పీఠం వేదికను విస్తరిస్తున్నారు. ఈ వేదికపై ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఇప్పుడు దానిని గతంలో కంటే విస్తీర్ణం పెంచి మరింత శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు.

ఆహ్లాదకరంగా అంతర్గత రహదారి

భక్తులకు ప్రధాన రహదారి వద్ద నుంచే నేరుగా ఆలయం కనపడేలా నూతనంగా ఇరువైపులా రహదారి, మధ్యలో ఇసుకతో మార్గం ఏర్పాటు చేస్తున్నారు. గుణదలలో భక్తులు మోకాలిపై కొండ ఎక్కుతూ మొక్కులు చెల్లించుకుంటారు. ఈ నేపథ్యంలో వారు ఇబ్బందులు పడకుండా ఇసుక మార్గంలో మోకాళ్లపై మొక్కుబడులు తీర్చుకునే విధంగా వీలు కల్పిస్తున్నారు. దీంతో పాటు నడిచి వచ్చిన వారి మోకాళ్లను తడిపేలా ఫౌంటేన్లను సిద్ధం చేస్తున్నారు.

ట్రాఫిక్ ఇక్కట్లు తీరేలా..

తిరునాళ్ల సమయంలో భక్తుల రద్దీతో గుణదలలో ట్రాఫిక్ ఇక్కట్లు తీవ్రమవుతున్నాయి. దీనిని నియంత్రించడం పోలీసులకు సవాలుగా మారుతుంది. ఈ సారి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా కారు పార్కింగ్‌కు స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు. ఉత్సవాల నాటిని 70 శాతం పనులు పూర్తయ్యేలా చూస్తామని నిర్వాహకులు తెలిపారు.

వ్యాపారులకు కొత్త దుకాణాలు

కొన్నేళ్ల నుంచి పుణ్యక్షేత్రం ముందు రోడ్డుకు ఇరువైపులా చిరువ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా కార్పొరేషన్ సహకారంతో వాటిని తొలగించారు. బిషప్ గ్రాసీ పాఠశాల వెనుక భాగం ఆవరణలో నూతనంగా కొన్ని దుకాణాలను నిర్మించి వాటిని వ్యాపారులకు కేటాయించారు.


సమష్టి దివ్య పూజాబలి వేదిక విస్తరణ పనులు



గుణదలలో మేరీమాత పుణ్యక్షేత్రం

సినీ ప్రముఖులకు 'కళాదర్బార్' పురస్కారాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కళాదర్బార్ అమరావతి సంస్థ 40వ వార్షికోత్సవాల సందర్భంగా ఫిలిం అవార్డులను, కళాజ్యోతి పురస్కారాలను అందించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు పొత్తూరి రంగారావు తెలిపారు. గుంటూరు అరండల్‌పేట 6వ లేనులోని కళాదర్బార్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. స్థానిక మందిరం ప్రాంగణంలో ఉన్న బళ్లారి రాఘవ ఆడిటోరియంలో ఈనెల 21న సాయంత్రం ఆరు గంటలకు వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఈ వేడుకల్లో ఎన్టీ రామారావు స్మారక అవార్డును రాజేంద్రప్రసాద్, శోభన్‌బాబు అవార్డును సుమన్, దాసరి నారాయణరావు అవార్డును ఆర్.నారాయణమూర్తి, సినీ రంగంలో సేవలందించిన పలువురి పేరున శివాజీరాజా, శివారెడ్డి, మోహనకృష్ణ, రేవంత్, గీతాసింగ్, రాధిక, ప్రభ, రోజారమణి, కల్పన, విజయలక్ష్మి, మధుమణి, సన, రాధాప్రశాంతిలకు అందించనున్నట్లు చెప్పారు. అలాగే కళాజ్యోతి పురస్కారాలను మాదాల సుధాకర్, అరుణాచలం మాణిక్యవేల్, కోవెలమూడి నరేంద్ర, డాక్టర్ పి.వి.రాఘవశర్మ, మద్దాళి గిరిధర్, బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, రావి గోపాలకృష్ణ, కంచర్ల రవిచంద్ర, కొమ్మాలపాటి శ్రీధర్, జి.వి.ఆంజనేయులు, మట్టుపల్లి శివప్రసాద్, డాక్టర్ ఎన్.శరత్‌చంద్రకుమార్, మన్నవ సుబ్బారావు, టి.అరుణ్‌కుమార్, గంటా పున్నారావు, కె.విజయకుమార్‌లు అందుకోనున్నట్లు పేర్కొన్నారు. ఇదేవేదికపై సినీ కళాకారుల హాస్యవల్లరి, సంగీత విభావరి, మిమిక్రీ ప్రదర్శనలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సమావేశంలో బిజినేపల్లి మోహనరావు, జె.మురళీకృష్ణ, చంద్రబాబు పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమాలకు ప్రత్యేక అధికారులు

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ఒక్కో నియోజకవర్గానికి ఐ.ఎ.ఎస్., ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులను నోడల్ అధికారులను నియమిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అధికారులు ఆయా నియోజకవర్గాల్లో జరిగే జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొని రోజు వారి నివేదికలను ప్రభుత్వానికి అందిస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత నెల 29న జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నియోజకవర్గం పేరు	అధికారి
తిరువూరు	కె.శారదాదేవి
నూజివీడు	కె.శారదాదేవి
గన్నవరం	పి.ఉషాకుమారి
గుడివాడ	పి.ఉషాకుమారి
కైకలూరు	డాక్టర్ బి.భాస్కరమూర్తి
పెడన	సుజాతశర్మ
మచిలీపట్నం	సిహెచ్.శ్రీధర్
అవనిగడ్డ	బి.ఉమామహేశ్వరరావు
పామర్రు	ఎం.హరిజవహర్‌లాల్
పెనమలూరు	డి.మురళీధర్‌రెడ్డి
విజయవాడ పశ్చిమ	డి.మురళీధర్‌రెడ్డి
విజయవాడ మధ్య	కె.ప్రవీణ్‌కుమార్
విజయవాడ తూర్పు	జి.అనంతరాము
మైలవరం	ఎం.రామారావు
నందిగామ	బి.రామారావు
జగ్గయ్యపేట	ఎన్.చంద్రమోహన్‌రెడ్డి

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్లో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాటినీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్శీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం,** 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ **గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

ఉదయం: 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్‌ఫెక్ట్.

ఉదయం: 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, మధ్యాహ్నం: 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

జిల్లాలో ప్రథమం.. రాష్ట్ర స్థాయిలో తృతీయం..

పంచాయతీ కార్యదర్శుల ఫలితాల్లో ప్రభుకిశోర్ ప్రతిభ



చందన ప్రభుకిశోర్

ఘంటసాల, న్యూస్‌టుడే: ఏపీపీఎస్సీ ద్వారా 2017 ఆగస్టులో నిర్వహించిన గ్రూపు-3 పరీక్షల్లో ఘంటసాల మండలం అచ్చపాలెం గ్రామానికి చెందిన చందన ప్రభుకిశోర్ ప్రతిభ చాటారు. జిల్లాస్థాయిలో ప్రథమం, రాష్ట్రలో స్థాయిలో మూడో స్థానం సాధించి గ్రామానికి, జిల్లాకి వన్నె తెచ్చారు. గ్రామ కార్యదర్శుల ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2016 డిశంబర్‌లో ప్రకటన విడుదల చేసింది. 2017 ఆగస్టు 6, 7తేదీల్లో నిర్వహించిన ప్రధాన పరీక్షల్లో పేపర్-1, పేపర్-2లో 300 మార్కులకుగానూ 187.6 మార్కులు సాధించడం ద్వారా జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. పరీక్ష ఫలితాలను 2017 డిశంబర్ 29న విడుదల చేసినట్లుగా ప్రభుకిశోర్ తెలిపారు. గ్రూపు-2 పరీక్ష ఫలితాల్లో జోన్-2 విభాగంలో 30 ర్యాంకును కైవసం చేసుకున్నారు.

సాధారణ రైతు కుటుంబంలో జన్నించి.

. సాధారణ రైతు కుటుంబలో జన్మించి బీఎస్సీ డిగ్రీ పూర్తిచేశారు. 'ఈనాడు' ప్రధాన సంచికలో ప్రచురించే ఎడిటోరియల్స్‌తో పాటు జాతీయ, అంతర్జాతీయ విషయాలు ఎంతో విశ్లేణాత్మకంగా ఉంటాయి. పోటీ పరీక్షలకు వాటిని ఉపయోగించుకొని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించానని ప్రభుకిశోర్ 'న్యూస్‌టుడే'తో సోమవారం తెలిపారు.

ఇక్కడ అన్నీ ఉచితమే..

❖ త్వరలో ప్రభుత్వ వైద్యశాలల్లో నేత్ర వైద్యపరీక్షలు

❖ అపోలో వైద్య నిపుణులతో పర్యవేక్షణ

పేద రోగులకు శుభవార్త. ప్రైవేటు నేత్ర వైద్యశాలలకు వెళ్లి రూ.వేలల్లో ఖర్చు చేసి పరీక్షలు చేయించుకునే స్థోమత లేని వారికి ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ వైద్యశాలల్లోనే ఉచితంగా అత్యాధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వైద్య శాఖ అధికారులు తెలిపారు.



ప్రభుత్వ వైద్యశాలలో నేత్ర పరీక్షలకు కేటాయించిన గది

పొన్నూరు, న్యూస్‌టుడే

గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఉచితంగా నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించేందుకు 2016 మార్చిలో ప్రతి నియోజకవర్గంలో విజన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అవసరమైన పరికరాలు సమకూర్చలేదు. కేవలం ట్రైల్‌బాక్సు, అప్తాల్ మాస్కోస్కోప్, డోలోమీటర్ పరికరాలతో వైద్యులు పరీక్షలు చేస్తున్నారు.

❖ అత్యాధునిక పరికరాలతో పరీక్షలు చేయడం లేదని ప్రభుత్వం గుర్తించింది. నూతన పద్ధతుల్లో తనిఖీలు చేసేలా ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఫండస్ కెమెరా, ఆటోరిఫ్రటోమీటర్, కంప్యూటర్‌తో పాటు పరికరాలు ఏర్పాటు చేయనున్నారని వైద్యులు తెలిపారు. పరీక్షలు నిర్వహించే బాధ్యతను ప్రభుత్వ వైద్యులతో పాటు అపోలో వైద్యశాలకు అప్పగించినట్లు వైద్యశాఖ అధికారులు చెప్పారు.

ఫండస్ కెమెరా

కంటికి సంబంధించిన అన్ని వ్యాధులకు సంబంధించిన చిత్రాలను (ఫోటోలను) తీసి వాటిని అపోలో నేత్ర వైద్యులకు అంతర్జాలం ద్వారా పంపిస్తారు. వారి సూచనల మేరకు రోగికి అందించాల్సిన చికిత్సను తెలియజేస్తారు.

ఆటోరిఫ్రటోమీటర్

కంటి లోపల ఉన్న దృష్టి లోపాన్ని కనుగొంటుంది. దీనికి అనుగుణంగా కళ్ల అద్దాలను ఎంపిక చేసే ప్రక్రియకు ఈ పరికరాన్ని వినియోగించనున్నారు.



నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యుడు రాజ్‌కుమార్

❖ వైద్యశాలలో నేత్ర వైద్యులు పరీక్షించిన తర్వాత టెలీఆప్తమాలజీ ద్వారా అపోలో వైద్యులు సైతం రోగిని పరీక్షించే వెసులుబాటును అందుబాటులోకి తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం ఉచితంగా చికిత్స చేయనున్నారు. కళ్లజోళ్లు అవసరమైన వారికి ఉచితంగానే అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుందన్నారు.

సేవలు అందే వైద్యశాలలు

కృష్ణా జిల్లాలో.. : అవనిగడ్డ, పామర్రు, ఉయ్యూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట సామాజిక ఆరోగ్య కేంద్రాలు

గుంటూరు జిల్లాలో.. : అమరావతి, పొన్నూరు, వేమూరు, రేపల్లె, ప్రత్తిపాడు, చిలకలూరిపేట, సత్తైనపల్లి, వినుకొండ, గురజాల, మాచర్ల వైద్యశాలు

గదులు కేటాయించాలని ఆదేశాలు

సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో నేత్ర పరీక్షలు నిర్వహించేందుకు గదులు కేటాయించాలని వైద్య శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. వాటిలో అవసరమైన వసతుల ఏర్పాటుకు అపోలో వైద్యశాల ప్రతినిధులు చర్యలు తీసుకుంటున్నారు. గదుల్లో మరమ్మతులు, ఇతర అవసరాలకు హెచ్‌డీఎస్ నిధుల నుంచి ఖర్చు చేసేందుకు అవకాశమిస్తూ వైద్య విధాన పరిషత్ సంయుక్త కమిషనర్ మార్గదర్శకాలు జారీ చేశారు.

అత్యాధునిక పరికరాలతో వైద్య పరీక్షలు..

త్వరలో ప్రభుత్వ వైద్యశాలల్లో అత్యాధునిక పరికరాలతో నేత్ర పరీక్షలు నిర్వహించడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. అపోలో వైద్య నిపుణులు టెలీఆప్తమాలజీ ద్వారా పరీక్షలు నిర్వహించనున్నారు. దీని వల్ల పేద రోగులకు ఎంతో వెసులుబాటు కలగనుంది.

– రాజ్‌కుమార్, నేత్ర వైద్యుడు

నగరాభివృద్ధికి పాటుపడాలి: మేయర్

విజయవాడనగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, అన్ని పక్షాల కార్పొరేటర్లు సమన్వయంతో పనిచేసి, నగరాభివృద్ధికి పాటుపడాలని మేయర్ కోనేరు శ్రీధర్ సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యవిభాగాల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరరాభివృద్దిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.



మేయర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చీఫ్ ఇంజినీర్ ఆదిశేషు తదితరులు

ప్రజల సమస్యల పరిష్కారంతోనే గుర్తింపు: కమిషనర్

విజయవాడనగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజారోగ్య, ఇంజినీరింగ్ వంటి విభాగాలే కాకుండా మిగిలిన అన్ని విభాగాలు సైతం ప్రజల సమస్యల పరిష్కారం ద్వారా తగిన గుర్తింపును పొందేందుకు సిబ్బంది సమష్టిగా పనిచేయాలని కమిషనర్ జె.నివాస్ సూచించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, దిగువ స్థాయి సిబ్బంది, మున్సిపల్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు, డైరెక్టర్లు, మినిస్టీరియల్ సంఘం సభ్యులు, ఉప మేయర్ గోగుల రమణారావు, కార్పొరేటర్లు సోమవారం కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మినిస్టీరియల్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్‌ను కమిషనర్ కోశారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వివిధ విభాగాల ఉద్యోగులు

నేడు నగరంలో జన్మభూమి

విజయవాడనగరపాలక సంస్థ,న్యూస్‌టుడే: ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి నగరపాలక సంస్థ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సంబంధిత నియోజవర్గాల పరిధిలోని నోడల్ అధికారులు కోటేశ్వరరావు, శ్రీనివాస్, ఐజాక్ ప్రభాకర్ పర్యవేక్షణలో టీం లీడర్ల ఆధ్వర్యంలో జరిగే సభల్లో స్థానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నారు.

సభలు జరిగే ప్రాంతాలివే...

పశ్చిమ నియోజకవర్గం: 27వ డివిజన్ పరిధిలోని భవానీపురం మసీదువీధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ★ 28వ డివిజన్లోని హౌసింగ్ బోర్డుకాలనీ వీఎంసి కల్యాణమండపంలో 12 గంటల నుంచి 2 గంటల వరకు ★ **మధ్యనియోజకవర్గం:** 42వ డివిజన్ గాంధీనగర్ కందుకూరి కల్యాణమండపంలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ★ 44వ డివిజన్ శ్రీనగర్ కాలనీ రిజర్వాయరు కాంపౌండ్ వద్ద సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు.

★ **తూర్పు నియోజవర్గం:** 9వ డివిజన్లోని స్కావెంజర్స్‌కాలనీ కమ్యూనిటీహాల్లో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ★ 7వ డివిజన్ బందులదొడ్డి వీఎంసి పాఠశాల వద్ద ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.

జడ్పీ ఛైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు

కృష్ణలంక, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విజయవాడలోని జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధను సోమవారం జిల్లా పరిషత్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు, అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జడ్పీ సీఈవో కె.శ్రీదేవి, పంచాయతీరాజ్ ఎస్.ఇ. శివకుమార్, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు ఉన్నారు.



అనూరాధకు శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీ సీఈవో శ్రీదేవి

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ఉద్యోగులంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని ఏపీఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.అశోక్‌బాబు అన్నారు. సోమవారం గాంధీనగర్‌లోని ఎన్జీఓ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కోసిన అనంతరం మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ గతంలో ఎన్నడూ లేని విధంగా సమస్యలు పరిష్కరించుకొన్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపేందుకు ఉద్యోగులంతా సమన్వయంతో ముందుకు నడవాలన్నారు. ఉద్యోగుల డీఏ బకాయిలు, పీఆర్సీ ఎరియర్స్ మంజూరు విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని రానున్న సంక్రాంతికి ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వెలువడే అవకాశం ఉందన్నారు. పింఛనర్లకు సంబంధించి 75ఏళ్లు నిండిన ఉద్యోగులకు ప్రత్యేక వెయిటేజీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, ఎన్జీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, కార్యదర్శి ఎం.డి.ఇక్బాల్, పింఛనర్ల సంఘం అధ్యక్షుడు దాలి నాయుడు, సంఘం నాయకులు జి.నారాయణరావు, బాబురెడ్డి, కుమార్, శ్రీనివాసరావు, సి.ఎస్.దాస్, డి.సత్యనారాయణరెడ్డి, బి.ఆనంద్, పి.రమేష్, కోనేరు రవి, రత్నకుమారి, శివలీల, హేమకళ్యాణి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.



కేక్ కోస్తున్న అశోక్‌బాబు చిత్రంలో ఎమ్మెల్సీ నాగేశ్వరరావు, ఎన్జీఓ నాయకులు

TENTH Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: **Foreign trade:** It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.



Writer:
K. Srinivasa Rao
Subject Expert

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

అవనిగడ్డ


ప్రభుకుమారిని సత్కరిస్తున్న ఎంపీపీ తదితరులు

ఉపాధ్యాయ వృత్తి అందరికీ ఆదర్శం

మోపిదేవి,న్యూస్‌టుడే: అన్ని ఉద్యోగాల్లో కంటే ప్రతి ఒక్కరూ గౌరవించేది ఉపాధ్యాయ వృత్తినేనని ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు మెడబలిమి మల్లికార్జునరావు పేర్కొన్నారు. జడ్పీ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న ఇ.ప్రభుకుమారి ఉద్యోగ విరమణ అభినందన సభ సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరిశే వెంకటేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించారు. అనంతరం ప్రభుకుమారి దంపతులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. మండల విద్యాశాఖాధికారి కె.రాజ్‌కుమార్, సర్పంచి కర్లపూడి పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ సభ్యుడు రావి రత్నగిరి, మాజీ సర్పంచి రావి నాగేశ్వరరావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత కొక్కిలిగడ్డ మణిప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి


సంక్రాంతి కానుకలను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కొడాలి (ఘంటసాల), న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని మొవ్వ ఏఎంసీ ఛైర్మన్ తుమ్మల చౌదరి బాబు తెలిపారు. సోమవారం కొడాలిలో కొత్త చౌకడిపోను ఆయన ప్రారంభించారు. అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణారావు, సర్పంచి విజయకుమార్, ఈవో వీరరాఘవులు పాల్గొన్నారు.

నేత్ర దానంతో మరొకరికి కంటి చూపు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక రెండో వార్డుకు చెందిన మానేపల్లి చినకోటయ్య ఆకస్మికంగా మరణించడంతో అతని భార్య, ఇద్దరు కుమారులు ఆయన కంట్లోని రెండు కార్నియాలను దానం చేయడానికి అంగీకరించారు. చల్లపల్లి వాసవీ క్లబ్ అధ్యక్షుడు ద్రోణ పూర్ణచంద్రరావు, ఉరిమి రమేష్, వరదా భరత్ రవికుమార్, స్థానిక మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మానేపల్లి రామమోహన్‌రావు చొరవ తీసుకుని భార్య, కుమారులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. దీంతో రాత్రి విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నిషియన్ సాయిబాబు చినకోటయ్య కార్నియాలను సేకరించి తీసుకువెళ్లారు.

కరకట్ట రహదారి ప్రక్షాళనకు చర్యలు


రహదారి అంచులో ముళ్ల కంపను తొలగిస్తున్న పొక్లెయిన్

పులిగడ్డ(అవనిగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే: పులిగడ్డ- విజయవాడ కరకట్ట రహదారిని ఎట్టకేలకు అధికారులు ప్రక్షాళన చర్యలు చేపట్టారు. రహదారికి రెండు వైపులా పెరిగిన ముళ్ల కంపలను, పిచ్చిమొక్కలను పొక్లెయిన్‌తో తొలగించి శుభ్రం చేసే పనులు ప్రారంభించారు. పులిగడ్డ నుంచి పిచ్చిమొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఇప్పటికే నాటిన మొక్కలకు కుదుళ్లు చేసి నీరు పెట్టే చర్యలు చేపట్టారు. మరో వైపు నీడనిచ్చే మొక్కలను నాటుతున్నారు. రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. కరకట్ట రహదారితో అవనిగడ్డ, విజయవాడ మధ్య ప్రయాణ సమయం తగ్గడంతో అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుంచి బస్సులను నడుపుతున్నారు. దీంతో కరకట్ట రహదారి మరీ రద్దీగా మారింది. కనీస మరమ్మతులు చేపడితే రహదారి మరింత కాలం మన్నుతుందని ప్రయాణికులు అంటున్నారు.

సినిమాలు

చల్లపల్లి: కోమలా: హలో
కమల్: ఎంసీఏ
లక్ష్మీ: గృహం
అవనిగడ్డ: శ్రీవెంకటేశ్వర: హలో
శ్రీరామకృష్ణ: ఎంసీఏ
నాగాయలంక: శాంతి-ఎంసీఏ, హలో

పరిశుభ్రత పాటించాలి

చల్లపల్లి, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం మరుగుదొడ్లను వినియోగించుకొని పరిశుభ్రత పాటించాలని జడ్పీటీసీ సభ్యురాలు పైడిపాముల కృష్ణకుమారి పేర్కొన్నారు. సోమవారం కృష్ణా ఆత్మగౌరదీక్ష కార్యక్రమంలో భాగంగా చేతులు శుభ్రంగా కడుక్కోవడం అలవాటుగా చేసుకోవాలని ఆత్మగౌరవదీక్ష ఆహ్వానపత్రికలను అందిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. రిక్షాపై 'చెంబు సచ్చింది- ఆత్మగౌరవం బతికింది' అంటూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తెలియజేస్తూ పంచాయతీ ఈవో బొల్లినేని ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నారు. సర్పంచి కట్టా పద్మావతి, స్వచ్ఛచల్లపల్లి రథసారథి డాక్టర్ టి.పద్మావతి, స్వచ్ఛకార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.


ఆత్మగౌరవదీక్ష ఆహ్వానపత్రికలతో జడ్పీటీసీ సభ్యురాలు, సర్పంచి, స్వచ్ఛచల్లపల్లి రథసారథి పద్మావతి తదితరులు

మహిళలకు పోటీలు

పెదప్రోలు(మోపిదేవి),న్యూస్‌టుడే: మహిళలు తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకునేలా నిర్మించిన మరుగుదొడ్లు వినియోగించుకోవాలని సర్పంచి నాదెళ్ల రమాదేవి పేర్కొన్నారు. ఆత్మగౌరవదీక్షలో భాగంగా 14వ రోజు కార్యక్రమంలో భాగంగా మహిళలకు బొట్టు పెట్టి, ఆహ్వాన పత్రిక ఇచ్చి, లక్కీడిప్ కార్యక్రమాన్ని పెదప్రోలులో సోమవారం నిర్వహించారు. మరుగుదొడ్డి వాడతామని స్వచ్ఛందంగా సంతకాలు చేశారు. మరుగుదొడ్లు ఉపయోగిస్తున్న మహిళలకు పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతిని శ్రీరమ్యకు, ద్వితీయస్థానంలో నిలిచిన సీహెచ్ శివ నాగజ్యోతికి, తృతీయస్థానంలో నిలిచిన కె.నాగజ్యోతికి బహుమతులు అందించారు. కార్యదర్శి పీవీ మాధవేంద్రరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రెజిమెంటు వేడుకలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: మహర్ రెజిమెంటు 200వ వేడుకలు సోమవారం మాల మహానాడు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన మాట్లాడుతూ 1818వ సంవత్సరానికి పూర్వం మనువాద, పీష్వాల సామ్రాజ్యంలో కొంత మంది బానిసలుగా జీవించేవారని చెప్పారు. ఈ బానిసత్వాన్ని వ్యతిరేకిస్తూ మహర్ రెజిమెంటు తిరుగుబాటుచేసిందని, దీనినే కోరేగావ్ యుద్ధమని పిలుస్తారని చెప్పారు. అంటరానితనం నిర్మూలన కోసం ఈ యుద్ధం జరిగిందని, 500 మంది మహర్ రెజిమెంటు ఆర్మీ తిరుగుబాటు చేసి 28 వేల మంది పీష్వా సైన్యాన్ని హతమార్చినట్లు చెప్పారు. న్యాయవాది పులి శ్రీనివాసరావు కేక్ కోసి పంపిణీ చేశారు. బి.సంజీవరావు, వీరంకి ప్రసాద్, బత్తుల బ్రహ్మం, రాజు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మాలమహానాడు నేతలు

నేడు పులిగడ్డలో 'జన్మభూమి-మా ఊరు'

పులిగడ్డ(అవనిగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే: పులిగడ్డ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తామని పంచాయతీ ఈవో శేషగిరిరావు సోమవారం తెలిపారు. గ్రామస్థులు వివిధ పథకాలకు సంబంధించి లబ్ధిపొందేందుకు దరఖాస్తులు అందజేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. గ్రామస్థాయి అధికారులు విధిగా కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన సూచించారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

నాగాయలంక, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే హెరిటేజ్ డెయిరీ ధ్యేయమని సంస్థ అవనిగడ్డ ఏరియా మేనేజర్ ఆర్.శ్రీనివాసరావు అన్నారు. నాగాయలంక మండలం కమ్మనమోలలో హెరిటేజ్ సంస్థకు చెందిన 30 మంది పాల రైతులకు సంస్థ నుంచి పాలక్యాన్లను అందజేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ హెరిటేజ్ రైతు సంక్షేమ నిధిలో సభ్యులుగా చేరిన పాడి రైతులకు రూ.2 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నామని తెలిపారు.

ఏపీసీపీఎస్ కాలమానిని ఆవిష్కరణ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కంట్రీబ్యూటరీ పింఛను పథకం (ఏపీసీపీఎస్) ఉద్యోగుల సంఘం రూపొందించిన కొత్త సంవత్సరం కాలమానిని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సోమవారం ఆయన గృహంలో ఆవిష్కరించారు. పింఛను వివరాలు, కొత్త విధానంతో ఈపథకంలో నష్టపోతున్న వివరాలను వివరించారు. ఉపాధ్యాయులు, వివిధ శాఖలకు చెందిన పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో...

మోపిదేవి,న్యూస్‌టుడే: యూటీఎఫ్ ముద్రించిన కాలమానిని జడ్పీటీసీ సభ్యుల సంఘం అధ్యక్షుడు మెడబలిమి మల్లికార్జునరావు తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఎంపీడీవో స్వర్ణభారతికి దైనందిని అందించారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గోళ్ల శ్రీధర్, సభ్యులు పాల్గొన్నారు.

అవనిగడ్డ గ్రామీణం,న్యూస్‌టుడే: అర్టీయూ రూపొందించిన కొత్త సంవత్సర కాలమానిని సోమవారం అవనిగడ్డ మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ బండే కనకదుర్గ, ఎంపీడీవో సునీతాశర్మ ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు జీవీఎస్ పెరుమాళ్లు, దేవనబోయిన ఉమామహేశ్వరరావు, అడుసుమిల్లి సాంబశివరావు, కోసూరు జీవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


ఏపీసీపీఎస్ కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉపసభాపతి బుద్ధప్రసాద్


యూటీఎఫ్ కాలమానిని ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జునరావు


కార్యక్రమంలో ఎంపీపీ బండే కనకదుర్గ, ఎంపీడీవో సునీతాశర్మ తదితరులు

105 మందికి ఉచిత హోమియో వైద్య సేవలు

చల్లపల్లి: చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత హోమియోవైద్య శిబిరం నిర్వహించారు. విశ్రాంత వైద్యుడు డాక్టర్ పువ్వల భీమేశ్వరరావు 105 మందికి వైద్యపరీక్షలు చేసి, మందులను ట్రస్ట్‌ద్వారా అందించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు, వికాస కేంద్రం బాధ్యుడు మేకా నరసింహారావు, సీపీఐ నాయకులు పరుచూరి శ్రీనివాసరావు, ఘంటసాల ఆదిశేషులు శిబిరాన్ని పర్యవేక్షించారు.

అవనిగడ్డ



ఉపసభాపతికి జ్ఞాపిక ఇస్తున్న రెవెన్యూ ఉద్యోగులు



కేక్ కోస్తున్న వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త సింహాద్రి రమేష్‌బాబు



పెదప్రోలుచర్చిలో వృద్ధులకు చీరలు అందిస్తున్న శ్యాంకిషోర్ నాయుడు, సురేష్‌బాబు, మాజీ ఎంపీపీ ఏసుబాబు

కొంగొత్త ఆశలతో

కొత్త సంవత్సరానికి స్వాగతం

▲ వాడవాడలా ఘనంగా వేడుకలు ▲ ఆకట్టుకున్న రంగవల్లులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలువురు సోమవారం ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. పలువురు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌ను ఆయన గృహంలో కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, డీఎస్పీ పోతురాజు, సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు, కేకులు కోయించి పంచారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, అధికారులు, ఎమ్మీవోలు, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాలు, అవనిగడ్డ, చల్లపల్లి, కోడూరు, ఘంటసాల, నాగాయలంక, మోపి



ఎంపీపీ,జడ్పీటీసీలకు శుభాకాంక్షలు తెలుపుతున్న వసతిగృహ సంక్షేమాధికారులు

దేవి మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజానీకానికి ఉపసభాపతి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ ఆశయ్య జ్ఞాపిక ఇచ్చి, కేక్ కోయించారు. ఎంపీపీ కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సునీతాశర్మ, చల్లపల్లి జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

☛ వైకాపా కార్యాలయంలో ఆపార్టీ ప్రజాప్రతినిధులు నియోజకవర్గ సమన్వయకర్త సింహాద్రి రమేష్‌బాబుకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, కేక్ కోయించారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

☛ తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బది ఏర్పాటుచేసిన పెద్ద కేక్‌ను తహసీల్దార్ ఆశయ్య నాయక్ కోసి పంపిణీ చేశారు. డీటీ మస్తాన్, సిబ్బంది, డీలర్లు, వీఆర్వోలు, వీఆర్యేలు పాల్గొన్నారు.

రావివారిపాలెం(మోపిదేవి), న్యూస్‌టుడే: కొంగొత్త ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నట్లు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. రావి వారిపాలెంలోని రావి ప్రభుదాస్ చర్చిలో ఆయన ముఖ్యఅతిథిగా కేక్ కోసి చర్చి నిర్వాహకుడు రావి



కొత్త సంవత్సర ముగ్గు

ప్రభుదాస్, సహకార సంఘ అధ్యక్షుడు పరుచూరి అంజయ్యకు తినిపించారు.

కొడాలి, లంకపల్లి, శ్రీకాకుళం(ఘంటసాల): ఘంటసాలపాలెం ఆర్సీఎం చర్చిలో దైవసహాయకుడు పాల్ కేకు కోసి పంపిణీ చేశారు. శ్రీకాకుళం, తెలుగు రావు పాలెం, కొడాలి, లంకపల్లి తదితరగ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాష్టర్లు ప్రసాద్, దేవానందం, డానియేలు క్రీస్తు సందేశాన్ని వినిపించారు.

పెదప్రోలు(మోపిదేవి), న్యూస్‌టుడే: అవనిగడ్డకు చెందిన శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యాంకిషోర్‌నాయుడు 30మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. పెదప్రోలులోని సెవెంత్ డే ఎడ్వెంటిస్టు చర్చిలో ప్రార్థనలు చేసి చీరలు అందించారు. మాదిగ ఉద్యోగుల సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు దేవరపల్లి సురేష్‌బాబు, మాజీ ఎంపీపీ పోలిమెట్ల ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

☛ ఇళ్ల ముంగిట మహిళలు రంగవల్లులు వేసి రంగులు దిద్ది కొత్త సంత్సరానికి స్వాగతం పలికారు. ముగ్గుల మధ్యలో గొబ్బెమ్మలను పేర్చి మంగళహార



నాగాయలంకలో ఆకట్టుకుంటున్న రంగవల్లిక

తులు అందించారు. పెదప్రోలులో అంబేడ్కర్ విగ్రహం వద్ద పుట్టి శ్రీనివాసరావు నేతృత్వంతో కేక్ కోసి సంబరాలు జరిపారు.

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పులిగడ్డ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి మండలిలక్ష్మి భారీ కేకును కోసి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు పంచారు. ఈవో శేసగిరిరావు, తెదేపా సీనియర్ నాయకులు మండలి వెంకట రామోహ్మాహనరావు, మండలిశేషు



ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతున్న మండల పరిషత్తు ఉద్యోగులు

తదితరులు పాల్గొన్నారు.

☛ వేకనూరు పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉపసర్పంచి మురళీకృష్ణ ఆధ్వర్యంలో కేకును కోసి ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు పంచారు.

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణకు ఎంపీడీవో ఎఎల్ఆర్‌కే ప్రసాద్, ఎమ్మీవో టీవీఎం రాందాస్, పలువురు ఉపాధ్యాయులు కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సర ముగ్గుల్లో భాగంగా తల్లి ప్రేమను ప్రతిబింబిస్తూ నాగాయలంక దీనదయాళ్ రహదారిలో పలువురు యువతులు వేసిన ముగ్గు పలువురిని ఆకట్టుకుంది.

వికలాంగులకు దుప్పట్ల పంపిణీ

విశ్వనాథపల్లి(కోడూరు): తెలుగువన్ ఫౌండేషన్ తరపున కంఠంనేని పెదబాబు విశ్వనాథపల్లిలో 30 మంది వికలాంగులకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్త జి.సుధీర్ పాల్గొన్నారు.

స్వచ్ఛ-సుందర చల్లపల్లికి విరాళాలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: స్వచ్ఛచల్లపల్లి అభివృద్ధికి కృషి చేస్తున్న డాక్టర్ డీఆర్కే ప్రసాద్, డాక్టర్ పద్మావతి అభినందనీయులని ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖరప్రసాద్ పేర్కొన్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం 1147వ రోజులకు స్వచ్ఛచల్లపల్లి పారిశుద్ధ్య అభివృద్ధి పనులు చేరుకున్నాయి. 60మంది స్వచ్ఛచల్లపల్లి కార్యకర్తలు చల్లపల్లి-విజయవాడ రహదారిలో పిచ్చిమొక్కలు తొలగించి పరిసరాలను శుభ్రంచేశారు. తొలుత ఎంపీపీ కేక్ కోసి కార్యకర్తలకు అందించారు. స్వచ్ఛచల్లపల్లి అభివృద్ధికి ఎల్ఐసీబాషా రూ. 10వేలు, స్వచ్ఛకార్యకర్త ప్రాతూరి శాస్త్రి రూ. 5వేలు, శ్రీసత్యసాయిధ్యానమండలి వారు రూ. 2,018, దేసు మాధురి రూ. 500, స్వచ్ఛకార్యకర్త ఖాన్ రూ.100ను 'మన కోసం మనం' ట్రస్ట్‌కు విరాళాన్ని అందించారు. సర్పంచి కట్టా పద్మావతి, ఈవో బొల్లినేని ప్రసాద్, స్వచ్ఛకార్యకర్తలు పాల్గొన్నారు.



స్వచ్ఛచల్లపల్లి రథసారథి డాక్టర్ డీఆర్కేప్రసాద్‌కు విరాళాన్ని అందిస్తున్న దాత బాషా

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మోపిదేవి: ఈ ఏడాది పదోతరగతి పరీక్షల్లో వసతి గృహ విద్యార్థులు వంద శాతం ఫలితాలతోపాటు, 10/10 అత్యధిక జీపీఏ సాధించి మండలానికి మంచిపేరు తీసుకురావాలని ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు మెడబలిమి మల్లికార్జునరావు సూచించారు. మోపిదేవి ఆశ్రమ పాఠశాల సంక్షేమాధికారి కేవెల్ వెంకట్రావ్ తదితర సంక్షేమాధికారులు సోమవారం ఎంపీపీ కార్యాలయంలో ఇద్దరికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో స్వర్ణభారతి, సహ ఉద్యోగులు ఎంపీపీకీ శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈవోకు మండల విద్యాకుటుంబం తరపున ఉపాధ్యాయులు, ఏవో శివనాగరాణికి రైతులు, కార్యాలయ సహాయ అధికారులు, ఎంపీఈవోలు శుభాకాంక్షలు తెలిపారు.

ఓఎన్‌జీసీ సౌజన్యంతో ఎస్టీలకు వస్త్రాల పంపిణీ

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక మండలంలోని పలువురు ఎస్టీలకు ఓఎన్‌జీసీ సహకారంతో స్వచ్ఛ నాగాయలంక కార్యకర్తలు రెండో విడత దుస్తులను పంపిణీ చేశారు. సోమవారం స్వచ్ఛ నాగాయలంక కార్యాలయం వద్ద ఎదురుమొండి దీవులకు చెందిన 65 మంది ఎస్టీలకు కొత్త వస్త్రాలను సంస్థ ఉపాధ్యక్షుడు సింహాద్రి కృష్ణప్రసాద్, వేకనూరు సుబ్బారావు, కార్యదర్శులు చిట్టా శ్రీనివాసరావు, అంద్రాజు లోకేష్ తదితరుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంత్యోదయ యానాదుల సమాఖ్య జిల్లా నేత నక్కా విజయ్ బాబు, పొన్నపల్లి చిన్నా, కనిగంటి నారాయణ రావు, తలశిల రఘుశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమూర్తి విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే దివంగత వంగవీటి మోహనరంగా అనుచరుడు ఆరో వార్డుకు చెందిన అవనిగడ్డ కృష్ణమూర్తి (పెద్ద కృష్ణ) విగ్రహాన్ని నాయీ బ్రాహ్మణ కాలనీ సమీపంలో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు చెప్పారు. రామాలయం పక్కన విగ్రహం ఏర్పాటుకు ప్రదేశాన్ని ఎంపిక చేశామని చెప్పారు. దీనిపై శ్రీరామా సంక్షేమ సమితి కన్వీనర్ తోట శ్యామ్‌కిషోర్‌నాయుడు స్పందిస్తూ విగ్రహం తను సమకూరుస్తానని ప్రకటించారు. ఈసందర్భంగా 40 మంది వృద్ధులకు ఆయన దుస్తులు పంపిణీ చేశారు. నారేపాలెం శంకర్‌రావు, అవనిగడ్డ సాంబశివరావు, అవనిగడ్డ వెంకటేశ్వరరావు, పెద్ద కృష్ణ భార్య కుమారి, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల జయకేతనం



ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన క్రీడాకారులతో మోపిదేవి గురుకుల విద్యాకుటుంబం

మోపిదేవి, న్యూస్‌టుడే: మహాత్మా జ్యోతిభా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ విజయవాడ వారు రాష్ట్ర స్థాయిలో విశాఖపట్నం జిల్లా సింహాచలంలో గత నెల 27నుంచి 29 వరకు నిర్వహించిన ఆటల పోటీల్లో మోపిదేవి గురుకుల పాఠశాల క్రీడాకారులు ఆటలు, క్రీడల పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించినట్లు పాఠశాల ప్రధానాచార్యుడు సురేష్‌బాబు, పీఈటీ సత్యనారాయణ తెలిపారు. సోమవారం విలేకరులతో వివరాలు వెల్లడించారు. స్పోర్ట్స్ ఓవరాల్ ప్రథమస్థానం, గేమ్స్‌లో ఓవరాల్ ద్వితీయస్థానంలో నిలిచారన్నారు. వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌లో ఎల్‌టీ నాగవర్మ ద్వితీయస్థానం, 1500మీటర్ల పరుగుపందెంలో ఎల్.సాయి ద్వితీయస్థానం, 800మీటర్ల పరుగులో ఎ.అనిల్, ఎల్.సాయి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. 400 మీటర్ల పరుగు పందెంలో బి.వినోద్‌నాయక్ తృతీయస్థానంలో, లాంగ్‌జంప్‌లో ఎల్‌టీ నాగవర్మ ప్రథమ, పి.సుధీర్ ద్వితీయస్థానం, ట్రిపుల్‌జంప్‌లో ఎల్‌టీ నాగవర్మ, పి.సుధీర్ వరుసుగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో, 200మీటర్ల పరుగులో ఎల్‌టీ నాగవర్మ ద్వితీయ, హైజంప్‌లో బి.వినోద్‌నాయక్ తృతీయస్థానం, 4100 మీటర్ల రిలే పరుగు పందెంలో ద్వితీయస్థానం, వాలీబాల్, షటిల్ పోటీల్లో విన్నర్స్‌గా, కేరమ్స్‌లో రన్నర్స్‌గా విజయకేతనం ఎగురవేసినట్లు వివరించారు. క్రీడాకారులకు ఉత్తమ శిక్షణనిచ్చిన పీఈటీ సత్యనారయణతోపాటు విజేత క్రీడాకారులను అభినందించారు.

ఆలయాల్లో ధనుర్మాస పూజలు

కొడాలి(ఘంటసాల),న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా కొడాలి వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం స్థానిక భక్త బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ చాలీసా పారాయణం, విష్ణుసహస్రనామ పారాయణం చేశారు. అభిషేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుడివాడ

'పార్టీకి నష్టం కలిగించే వారిపై అధిష్ఠానానికి ఫిర్యాదు'

గుడివాడ, న్యూస్‌టుడే : అందరితో సంప్రదింపులు జరిపి సమష్టిగా నిర్ణయం తీసుకోకుండా కౌన్సిలరు చోరగుడి రవికాంత్‌ను రాష్ట్ర మంత్రుల సమక్షంలో పార్టీలో చేర్చి మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పార్టీ పరువును బజారున పడవేశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని అధిష్ఠానానికి ఫిర్యాదు చేయనున్నట్లు మున్సిపల్ ఫ్లోరు లీడరు లింగం ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మున్సిపల్ మాజీ ఛైర్మన్ లంకదాసరి ప్రసాదరావు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్తగా వచ్చినవారి వల్ల పార్టీకి ఎనలేని నష్టం జరుగుతోందని తెలిపారు. యలవర్తి వైకాపాలోంచి తెదేపాలోకి వచ్చిన తరువాత దీర్ఘ కాలంగా పార్టీని అంటిపెట్టుకున్న వారిని సంప్రదించడం మానివేసి సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా కళాకారుల ఆత్మీయ సమ్మేళనం

గుడివాడ, న్యూస్‌టుడే : డివిజన్ మ్యూజిక్ ఆర్టిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నీలామహల్ రోడ్డులో కళాకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం నిర్వహించారు. కళా



నెరుసుచింతయ్యకు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కారుల సమాఖ్య గౌరవాధ్యక్షుడు నూతన సంవత్సర కేక్‌ను కోసి పంచారు. ఆర్గనైజేషన్ అధ్యక్షుడు గాజులపల్లి కొండయ్య, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి ₹ 18,516 వితరణ

గుడివాడ, న్యూస్‌టుడే : శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన పథకానికి ధనలక్ష్మి పుస్తక దుకాణం అధినేత వెన్నిగళ్ల శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి దంపతులు తమ కుమార్తె ధనలక్ష్మి పేరుతో ₹



అన్నదాన పథకానికి చెక్‌ను అందజేస్తున్న దాతలు వెన్నికగళ్ల శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి దంపతులు

18,516లు విరాళం ప్రకటించారు. సోమవారం ఆలయధర్మకర్తల కమిటీ ఛైర్మన్ కామినేని బాబూరాజేంద్రప్రసాద్, ఈవో యార్లగడ్డ వాసులకు సంబంధింత మొత్తానికి చెక్ అందజేశారు. ఆలయ ధర్మకర్తలు చీర్ల ప్రకాశరావు, దొండపాటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైద్యులు విధుల బహిష్కరణ

గుడివాడ, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేసి నేషనల్ మెడికల్ కమిషన్‌ను అమల్లోకి తెచ్చేందుకు మంగళవారం పార్లమెంటులో చర్చించనున్నందున నిరసనగా ఐఎంఏ పరిధిలోని వైద్యశాలలు బ్లాక్‌డేను పాటిస్తున్నట్లు ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సోమూరి రాజా, డాక్టర్ రోజాలు తెలిపారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్యశాలల ఓపీని నిలుపుదల చేయనున్నట్లు చెప్పారు. అత్యవసరమైన కేసులకు మాత్రమే సేవలు అందిస్తామన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.



నాయీ బ్రాహ్మణ సంక్షేమసంఘ క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాని





ఎస్టీయూ కాలమానిని ఆవిష్కరిస్తున్న గోపాలరావు, డీటీఎఫ్ కాలమానిని, దైనందినిలు ఆవిష్కరిస్తున్న కమలకుమారి



వేడుకల్లో చిన్నారులు

సంఘటితంగా ఉంటేనే..

సమస్యలు పరిష్కారం

గుడివాడ, న్యూస్‌టుడే

నాయీ బ్రాహ్మణులు సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) పేర్కొన్నారు. సోమవారం ఏలూరు రోడ్డులోని కొలుసు సుబ్బారావు ఫంక్షన్ హాలులో నాయీ బ్రాహ్మణ నియోజకవర్గ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన కాలమానిని ఆయన ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ అడపా వెంకటరమణ (బాబ్జీ). కౌన్సిలరు రావులకొల్లు హైమావతి, సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. యానాదయ్య, రావులకొల్లు నాగమల్లేశ్వరరావు, యలమంద, పొదిలి కస్తూరి, రావులకొల్లు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే నానికి అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.



గుడ్లవల్లేరు: కేక్ కోస్తున్న నాని

❖ ఎస్టీయూ నూతన సంవత్సర కాలమానిని మున్సిపల్ కార్యాలయంలో కమిషనరు ఎం. గోపాలరావు ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి. చంద్రశేఖర్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పరసా శ్రీను, పీవీఎన్‌డీప్రసాద్, నాయకులు పూజేశ్వరరావు, ఎస్‌వీప్రసాద్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

❖ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 2018నూతన డైరీ, క్యాలెండర్లను డీవైఈవో కార్యాలయంలో ఉప విద్యాశాఖాధికారిణి కమలకుమారి సోమవారం ఆవిష్కరించారు. డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ వరుణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కె. రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి. భానుమతి, సభ్యులు పాల్గొన్నారు.

❖ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గౌరీశంకరపురంలోని వండర్ కిడ్స్ గ్లోబల్ స్కూల్లో ర్యాంపు వాక్ పోటీలు నిర్వహించారు. అన్నితరగతుల చిన్నారులు వివిధ దుస్తులు ధరించి అలరించారు. ప్రిన్సిపల్ వడ్డాది కృష్ణకుమారి, పులపా చంద్రశేఖర్ తదితరులున్నారు.



కేక్ కోస్తున్న నుగలాపు వెంకటేశ్వరరావు

❖ నూతన సంవత్సరం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు ఆకాంక్షించారు. తెదేపా కార్యాలయంలో వారు కేక్ కట్‌చేశారు.

❖ మార్కెట్ యార్డు ఛైర్మన్ అరికేపూడి రామశాస్త్రులు, తెదేపా పట్టణ అధ్యక్షుడు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, జిల్లా ప్రచార కార్యదర్శి అంగడాల సతీష్, వసంతవాడ దుర్గారావు, కిలిమి వెంకటరెడ్డి, పొట్లూరి వెంకటకృష్ణారావు, శొంఠి రామకృష్ణ, వాసే మురళి, తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో అందరికీ శుభం కలగాలని ఏసు ప్రభువు చల్లని చూపు అందరిపై ఉండాలని డీజీఎం ఫాదర్ మైకేల్, ఆర్‌సీఎం చర్చి ఫాదర్ గంటా ప్రవీణ్‌లు ఆకాంక్షించారు.

❖ నెహ్రూ చౌక్‌లో ఆదివారం అర్ధరాత్రి శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ జోగా బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఒకటో పట్టణ సీఐ డీవీరమణ కోశారు. యువత మోటార్ సైకిళ్లపై ర్యాలీ నిర్వహించి హేపీ న్యూ ఇయర్ అంటూ కేరింతలు కొట్టారు.

విన్నకోట(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని విన్నకోటలో సోమవారం గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని నూతనసంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. వైకాపా నాయకులు శాయన రవికుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాని కేక్ కోశారు. శాయన హరిసుధాకర్, నరహరిశెట్టి కిశోర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే : మండలంలోని అంగలూరు ప్రభుత్వ జిల్లా విద్యాశిక్షణ సంస్థ(డైట్)లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా డైట్ ప్రిన్సిపల్ ఆర్‌జేడీ. రాజు కేక్ కోసి విద్యార్థులకు, అధ్యాపకులకు పంపిణీ చేశారు. అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, మోహినీకుమారి, ఏవీడీఎం. ప్రసాద్, బాబు, ప్రకాశం, నీలాంబరం, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కోస్తున్న రావి వెంకటేశ్వరరావు



నెహ్రూ చౌక్‌లో సీఐ డీవీ రమణ..



అంగలూరు డైట్‌లో ప్రిన్సిపల్ రాజు, తదితరులు



గుడివాడ: సందేశం ఇస్తున్న ఫాదర్ ప్రవీణ్



భజనలో పాల్గొన్న అయ్యప్పలు

వైభవంగా పడిపూజ

గుడివాడ: భాజపా ఆధ్వర్యంలో గౌరీశంకరపురంలో ఆదివారం రాత్రి వైభవంగా పడిపూజా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పదునెట్టంబడి వద్ద భాజపా నియోజకవర్గ కన్వీనరు సూరే లక్ష్మీనారాయణ (గాంధీ),మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తి కొండ శ్రీరాజబాబు, రాజశేఖర్, జక్రయ్య తదితరులు అయ్యప్ప మాలాదారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.

గుడివాడ,న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం తెల్లవారు జామునుంచి పట్టణంలోని పలు ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. భీమేశ్వరాలయం, వెంకటేశ్వరస్వామి, వీరాజంనేయస్వామి, శంకరమందిరం, స్వామి అయ్యప్ప, కన్యకాపరమేశ్వరి, కల్యాణ వెంకటేశ్వరస్వామి, గౌరీశంకరస్వామి ఆలయాల్లో భక్తులు బారులు తీరి స్వామి వార్లను, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ప్రత్యేక అలంకరణతో దర్శనమిస్తున్న స్వామి వారు

గుడివాడ

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

యలమర్రు (పెదపారుపూడి), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సూరపనేని వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. యలమర్రులో నూతన చౌక ధరల దుకాణాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు వాకా నాగలక్ష్మీభవాని, ఏఎంసీ డైరెక్టరు సుంకర కుటుంబరావు, నగోళ్ల శ్రీనివాసరావు, తదితరులున్నారు.

తాగునీటి యంత్రం బహూకరణ



కూలర్‌ని ప్రారంభిస్తున్న కార్యదర్శి సాగర్‌రాణి, సర్పంచి రత్నప్రసాద్, దాత వెంకటేశ్వరరావు

తుమ్మలపల్లి(నందివాడ), న్యూస్‌టుడే: తుమ్మలపల్లి గ్రామాభివృద్ధికి గూడపాటి వెంకటేశ్వరరావు కుటుంబం చేస్తున్న సేవలను గ్రామ పెద్దలు కొనియాడారు. పంచాయతీ కార్యాలయానికి ఎల్‌ఎంబీ బ్యాంకు మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచి గూడపాటి వెంకటేశ్వరరావు, అతని మనుమరాలు ఎన్నారై కానురి గీతలు నూతన సంవత్సరం కానుకగా తాగునీటి యంత్రాన్ని బహూకరించారు. సర్పంచి ఎరికపాటి రత్నప్రసాద్, కార్యదర్శి సాగర్‌రాణిలు సోమవారం దానిని ప్రారంభించారు. గ్రామంలోని హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి గూడపాటి కుటుంబం ₹ 3 లక్షలు ఖర్చుచేయగా, విఘ్నేశ్వర ఆలయం, సి.ఎస్.ఐ. చర్చి, కృష్ణ మందిరం ఒక్కోదానికి ₹ లక్ష చొప్పున విరాళంగా అందజేశారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు గూడపాటి విజయలక్ష్మి, మాజీ సర్పంచులు సాదం సాంబయ్య, పరిమె అమృత బాబు, కొల్లి బలరామకృష్ణయ్య, పలువురు పెద్దలు, పాలక సభ్యులు పాల్గొన్నారు.

జమీగొల్వేపల్లిలో శుద్ధజల ప్లాంట్ ప్రారంభం

జమీగొల్వేపల్లి(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే : మండలంలోని జమీగొల్వేపల్లిలో సోమవారం తాగునీటి ప్లాంటుని గుడివాడ విశ్వభారతి విద్యా సంస్థల అధినేత పొట్లూరి శ్రీమన్నారాయణ దాతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లి వెంకటేశ్వరరావు దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు కొల్లి రాఘవేంద్రరావు వితరణతో ఈ ప్లాంటుని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వల్లభనేని రాజేంద్రబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు లింగమనేని సూర్యనారాయణ, మాజీ సర్పంచి పొట్లూరి వెంకటేశ్వరరావు, నలజాల ప్రసాద్, తెదేపా గ్రామ అధ్యక్షుడు వై.అరవిందబాబు, తదితరులు పాల్గొన్నారు.

రాతబల్లలు లేకుండా పరీక్షలు

డీఎడ్ విద్యార్థుల అవస్థలు

అంగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని అంగలూరు జిల్లా విద్యా శిక్షణ సంస్థ(డైట్)లో నిర్వహిస్తున్న ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసేందుకు బల్లలు లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక్కడ అంగలూరు ప్రభుత్వ డైట్ విద్యార్థులతో పాటు, గుడివాడ, ముదినేపల్లి ప్రైవేటు డైట్ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాస్తున్నారు. మొత్తం 194 మంది విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాస్తుండగా రాతబల్లలు లేకపోవడంతో చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్లాస్టిక్ కుర్చీలు వేశారు. ఈ కుర్చీల్లో కూర్చుని పరీక్ష రాసేందుకు విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. దీనిపై ప్రిన్సిపల్ ఆర్‌జేడీ.రాజు మాట్లాడుతూ మూడు కళాశాలల విద్యార్థుల రావడంతో బల్లలు చాలలేదని వివరించారు.



ప్లాస్టిక్ కుర్చీల్లో అవస్థలు పడుతూ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

జన్మభూమి సమన్వయకర్తలుగా ప్రధానోపాధ్యాయులు

శ్రీనివాసపురం(నందివాడ), న్యూస్‌టుడే : జన్మభూమి సమన్వయ కర్తలుగా ప్రధానోపాధ్యాయులు వ్యవహరిస్తారని, వారు పనిచేస్తున్న గ్రామాల్లో 10 రోజులపాటు ప్రభుత్వం ఇచ్చిన అంశాలపై ఆటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించి నివేదికలు అందజేయాల్సి ఉంటుందని ఇన్‌ఛార్జి ఎంపీడీవో నాగిరెడ్డి చెప్పారు. జన్మభూమి-మా ఊరు గ్రామసభల్లో ప్రధానోపాధ్యాయుల పాత్రను తెలియజెప్పేందుకు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖాధికారి జీఎస్ బోస్ అధ్యక్షతన ఇన్‌ఛార్జీ ఎంపీడీవో సోమవారం రాత్రి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.



మాట్లాడుతున్న ఎంఈఓ బోస్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో నాగిరెడ్డి

నేడు గ్రామసభలు

పెదలింగాల(నందివాడ), న్యూస్‌టుడే: నాలుగు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో నాగిరెడ్డి తెలిపారు. జన్మభూమి గ్రామసభలకు రెండు బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఒక బృందానికి తహశీల్దార్ శ్రీనివాస నాయక్, మరోదానికి తాను నేతృత్వం వహిస్తానన్నారు. మంగళవారం ఉదయం పెదలింగాల, మధ్యాహ్నం నుంచి చినలింగాలలో తహశీల్దార్ అధ్యక్షతన అరిపిరాలలో ఉదయం, మధ్యాహ్నం నుంచి పుట్టగుంటలో జరిగే గ్రామ సభలకు తాను అధ్యక్షత వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు గ్రామసభలను సద్వినియోగం చేసుకుని ప్రజలకు ప్రభుత్వ అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలుసుకోవాలని కోరారు.

రోగులకు పండ్ల పంపిణీ



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న స్పందన ప్రతినిధులు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ, రెండు ప్రైవేటు ఆసుపత్రుల్లో సోమవారం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. నూతన సంవత్సర వేడుకల్ని పురస్కరించుకొని స్పందన - వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీటిని అందజేశారు. తొలుత కేక్ కోసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ కొట్టి శివకుమార్, తప్పెట్ల ఈశ్వరరావు, కంటే జయరాజు, బొప్పన సురేశ్, సమ్మెట రేణుకారావు, ఉచ్చుల రవికుమార్, వీరన్న, సోమరాజు, సీతారామయ్య, జె.సతీష్‌కుమార్, రాజ్‌కుమార్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొండలమ్మతల్లి కాలమానిని ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఈవో లీలాకుమార్, పాలకవర్గ సభ్యులు

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలో ప్రసిద్ధి చెందిన వేమవరం శ్రీకొండలమ్మతల్లి ఆలయం వారు రూపొందించిన నూతన క్యాలెండర్లను సోమవారం ఆవిష్కరించారు. అమ్మవారి మూలవిరాట్ రూపంతో రూపొందించిన వీటిని ఈవో గోగినేని లీలాకుమార్, పాలకవర్గం ఆవిష్కరించి భక్తులకు ఉచితంగా అందజేశారు. మరో నాలుగు రోజుల పాటు ఉచితంగా అందజేస్తామని ఈవో తెలిపారు.

ప్రత్యేక ప్రార్థనలు

నందివాడ, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని క్రైస్తవ దేవాలయాల్లో నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అన్ని చర్చిలలో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. తుమ్మలపల్లి సీఎస్సై ప్యారీస్ చర్చిలో పాస్టర్ కుటుంబరావు, వెన్ననపూడిలోని లూర్ధుమాత ఆలయం, పోలుకొండలోని సాగర్‌మాత ఆలయాల్లో ఫాదర్లు జయరాజ్, జోజిలు సాల్వేషన్ ఆర్మీ, ఎల్ఈఎఫ్, పెంతెకొస్తు, ఇండిపెండెంట్ సంఘాల్లో ప్రార్థనలు జరిగాయి.



తుమ్మలపల్లి జీఎస్ఐ ప్యారిస్ చర్చిలో భక్తులు



సందేశం ఇస్తున్న పాస్టర్ కుటుంబరావు

నందివాడ, న్యూస్‌టుడే: మండల కార్యాలయాలన్నీ సోమవారం సిబ్బందితో కళకళలాడాయి. ఆయా శాఖల్లో పనిచేస్తున్న సిబ్బంది తమ పై అధికారికి శుభాకాంక్షలు చెప్పారు. తహశీల్దార్ శ్రీనివాస నాయక్‌కు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో నాగిరెడ్డికి, ఎంఈఓ జీఎస్ బోస్‌కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల సిబ్బంది క్యాలెండర్లను అధికారులతో ఆవిష్కరింపజేశారు.

అభయాంజనేయస్వామికి విశేష పూజలు

పెదముత్తేవి(కూచిపూడి), న్యూస్‌టుడే : పెదముత్తేవి శ్రీకృష్ణాశ్రమంలో అభయాంజనేయస్వామికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ముముక్షుజన మహాపీఠాధ్యక్షులు ముత్తేవి సీతారామ్‌గురుదేవుల ఆధ్వర్యంలో స్వామివారికి 108 వడలమాలలు, 108 పూలమాలలతో అలంకరించారు. 108 సార్లు హనుమాన్‌ఛాలీసా పారాయణాన్ని నిర్వహించారు. ఆశ్రమ కార్యదర్శి తుర్లపాటి రాధాకృష్ణ, అర్చకులు, గౌరకృష్ణలు పాల్గొన్నారు.



గుడివాడ

భాస్కర్ 70ఎంఎం: **ఒక్కక్షణం** భాస్కర్ 35 ఎంఎం: **ఎంసీఏ** శ్రీబ్రహ్మ: **2 కంట్రీస్** శ్రీరామ్: **తొలిపరిచయం** శ్రీలక్ష్మి: **10** బాలాజీ: **ఆక్సిజన్** జి3 సింధూర: **ఎంసీఏ** బొమ్మరిల్లు: **హలో** బొమ్మరిల్లు మినీ: **జూలియట్‌లవ్ ఫర్ ఇడియట్**



గుడివాడ: టమాట 10, వంకాయ 18, బెండ 22, పచ్చిమిర్చి 18, బీర 26, క్యాబేజి 13, క్యారెటు 40, దొండ 14, కాకర 20, బంగాళదుంప 12, ఉల్లిపాయ 38, గోరుచిక్కుడు 20, చిక్కుడు 28, దోస 18, చేమదుంప 30, కంద 20, బీటురూటు 22, కీరదోస 12, బీన్స్ 32, క్యాప్సికం 42. ఏమైనా సమస్యలుంటే రైతుబజారు ఎస్టేటు అధికారి సెల్ నంబరు 99482 05654, 73311 82249కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు.

జగ్గయ్యపేట

సీఎం దృష్టికి శివాపురం సమస్యలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని శివాపురం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలుగు యువత మండల నాయకుడు ఏలూరి శివాజీ తెలిపారు. తాగునీటి అవసరాలకు సంపు నిర్మాణం, శ్మశాన వాటిక సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు.



ఇంటింటికీ తెలుగు మహిళ పేరుతో చేపట్టనున్న కార్యక్రమానికి సంబంధించిన కరదీపికను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆచంట సునీత తెలిపారు.

-న్యూస్‌టుడే, జగ్గయ్యపేట

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే

వాట్సప్ నంబర్లు:
జగ్గయ్యపేట : 80085 74714
జగ్గయ్యపేట గ్రామీణం: 80085 74715
పెనుగంచిప్రోలు: 80085 74712



రేషన్ బియ్యంతో అక్రమ వ్యాపారం


సమస్య: రేషన్ బియ్యాన్ని కొందరు వ్యక్తులు కొనుగోలు చేసి అక్రమ వ్యాపారం చేస్తున్నారు. కార్డుదారుల నుంచి సేకరించిన బియ్యాన్ని ఒకచోటకు చేరుస్తున్నారు. అక్కడి నుంచి లారీల్లో ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు.

-రమేష్,

సమాధానం: రేషన్ బియ్యం అక్రమ వ్యాపారంపై నిఘా పెట్టి సంబంధిత అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటాం. అవసరమైతే కేసులు నమోదు చేస్తాం.

-సోమేశ్వరరావు, ఎస్సై, చిల్లకల్లు

అధ్వానంగా శుద్ధజల ప్లాంట్ల నిర్వహణ




సమస్య: గ్రామాల్లో శుద్ధజల ప్లాంట్ల నిర్వహణ అధ్వానంగా ఉంది. నీటి డబ్బాలు నాచు పట్టి జుగుప్సాకరంగా ఉంటున్నాయి. పలు గ్రామాల్లో శుద్ధి చేయకుండానే సరఫరా చేస్తున్నారు.

-కె.బాబూరావు, చిల్లకల్లు

సమాధానం: జన్మభూమి సభలు ముగిసిన అనంతరం శుద్ధజల ప్లాంట్లను పరిశీలిస్తాం. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటాం.

-ప్రసాద్, ఎంపీడీవో, చిల్లకల్లు

ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంపచెట్లు



సమస్య: రామచంద్రునిపేట గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంపచెట్లు విపరీతంగా పెరిగాయి. చిన్న గాలి వీచినా సరఫరా నిలిచిపోతోంది.

-తిరుపతిరావు, రామచంద్రునిపేట

సమాధానం: సిబ్బందిని పంపి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న కంపచెట్లను తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

-బాబూరావు, ఏఈ





తిరుమలగిరి ఆర్చి వద్ద సర్వీసు రహదారిని జీఎమ్మార్ సంస్థ ప్రతినిధులు సరి చేయించారు. 'ఈనాడు' వాట్సప్‌లో వచ్చిన సమస్యపై వారు స్పందించారు. జేసీబీ ద్వారా రహదారిలో ఏర్పడిన గుంతలను పూడ్పించారు.

కాలమానినిల ఆవిష్కరణ



విశ్వబ్రాహ్మణ సంఘం కాలమానిని ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వివిధ సంఘాల ప్రతినిధులు రూపొందించిన కాలమానినిలను సోమవారం ఆవిష్కరించారు. విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో ప్రతినిధులు కాలమానిని ఆవిష్కరించారు.

జన్మభూమి సభలు విజయవంతం చేయాలి

చిల్లకల్లు(జగ్గయ్యపేట గ్రామీణం),న్యూస్‌టుడే: ఈనెల రెండో తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న జన్మభూమి సభలను విజయవంతం చేయాలని ఎంపీపీ తాళ్లూరి పార్వతి కోరారు. మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జన్మభూమి-మన ఊరు కార్యక్రమాలకు సభందించిన కరపత్రాలను ఎంపీడీవో ప్రసాద్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రాజు, జన్మభూమి కమిటీ సభ్యుడు తాళ్లూరి వెంకటేశ్వర్లు, సలామ్, వార్డెన్ రాంబాబు, ఏపీవో జనార్దన్, ఈవోపీఆర్డీ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పార్వతి, ఎంపీడీవో ప్రసాద్



ప్రభుత్వాసుపత్రి ప్రహరీపై ఆకట్టుకుంటున్న చిత్రాలు



ప్రకృతి రమణీయతను ప్రతిబింబించే చిత్రాలు

కనులవిందుగా ప్రభుత్వాసుపత్రి ప్రహరీ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: విజయవాడ నగరంలో ఇటీవల చేపట్టిన సుందరీకరణ ప్రక్రియను జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రి వర్గాలు కూడా అనుసరిస్తున్నాయి. కోదాడ రోడ్డులోని ప్రభుత్వాసుపత్రి గోడలను తైలవర్ణ చిత్రాలతో అందమైన తీర్చిదిద్దుతున్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చొరవతో చేపట్టిన ఈ కార్యక్రమం అందర్నీ ఆకర్షిస్తోంది. విజయవాడలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యానవనాల గోడలను అందంగా తీర్చిదిద్దిన తరహాలోనే ఆసుపత్రి గోడలపై కూడా చిత్రాకారులతో వివిధ రకాల చిత్రాలను గీయిస్తున్నారు. నదులు, లతలు, చారిత్రక, నవీన చిత్రాలు తదితర అంశాలు గోడలపై ప్రతిబింబిస్తున్నాయి. త్వరలోనే ఆరోగ్య అవగాహన సూత్రాలను రాయిస్తామని కమిటీ ఛైర్మన్ యలమంచిలి వెంకటలక్ష్మి, వైద్యాధికారి విజయ రామన్ తెలిపారు.

దేవాలయాలకు పోటెత్తిన భక్తులు



తిరుమలగిరిలో స్వామి వారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

తిరుమలగిరి(జగ్గయ్యపేట గ్రామీణం), న్యూస్‌టుడే: నూతన సంవత్సర ఆరంభం సందర్భంగా సోమవారం మండలంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తిరుమలగిరిలో వేంకటేశ్వర స్వామి దేవాలయానికి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు పోటెత్తారు. వేదాద్రిలో యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తిరుమలగిరి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ఖానాపురానికి చెందిన కుందం విజయభూపాలరెడ్డి, కరుణ దంపతులు రూ.లక్ష విరాళంగా ఈవో ప్రసాద్‌కు అందజేశారు. దాతలను స్వామి వారి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శేషగిరిరావు, వెంకటేశ్వరరావు, రుక్మందరరావు తదితరులు పాల్గొన్నారు.



నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేస్తున్న దాతలు

కాంతులీనిన బుద్ధుని ప్రతిమ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: స్థానిక బుద్ధవిహార్‌లో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలను ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య ప్రారంభించారు. విద్యుద్దీపాల వెలుగుల్లో బుద్ధుని ప్రతిమ కనువిందు చేసింది. ఆదివారం అర్ధరాత్రి నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఇంటూరి చిన్నా, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, ఫ్లోర్ లీడర్ యలమంచిలి రాఘవ తదితరులు పాల్గొన్నారు. బుద్ధవిహార్‌కి సందర్శకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అవసరమైన అన్ని వసతులు సమకూర్చనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే ఫుడ్‌కోర్టును ప్రారంభిస్తామని చెప్పారు. బుద్ధవిహార్‌లో కూర్చునేందుకు బల్లల ఏర్పాటు, బోట్ షికార్ వంటివి దశల వారీగా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. జగ్గయ్యపేటకు ఉన్న చారిత్రక విశిష్టతను ప్రతిబింబించేలా బుద్ధవిహార్‌ను రూపొందించడం అభినందనీయమని, దీనికి మరింత ప్రాచుర్యం కల్పించాలని మాజీ మంత్రి రఘురాం సూచించారు. బుద్ధవిహార్ నిర్వహణలో అవసరమైన సహకారాన్ని అందిస్తామని చిన్నా తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి.రమేష్, తెదేపా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధ, కౌన్సిలర్లు కొరకూటి సైదులు, చారుగుండ్ల కొండ, కటికల అనిల్, మారేపల్లి శౌరి, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.



బుద్ధవిహార్‌లో ఎమ్మెల్యే తాతయ్య, మున్సిపల్ ఛైర్మన్ చిన్నా, మాజీ మంత్రి రఘురాం తదితరులు

జగ్గయ్యపేట

ముగ్గురికి గాయాలు

కంచికచర్ల, న్యూస్‌టుడే: స్థానిక భావన థియేటర్ వద్ద సోమవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. వసంత కాలనీకి చెందిన టి.నరసింహారావు, ఉప్పుతల సాయి, ఎం.దేవయ్యకు గాయాలయ్యాయి. నరసింహారావు, సాయి తీవ్రంగా గాయపడటంతో హైవే అంబులెన్సులో నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.


మాజీ మంత్రి రఘురాంకు కేకు తినిపిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య


జగ్గయ్యపేటలో కేకు కోస్తున్న ఉదయభాను దంపతులు


జయంతిపురంలో కాలమానిని ఆవిష్కరణ

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు

జగ్గయ్యపేట నియోజకవర్గ బృందం, న్యూస్‌టుడే: నియోజకవర్గవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధ రాత్రి నుంచే సందడి మొదలైంది. ప్రధాన కూడళ్లలో బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పార్టీ నాయకులతో కలిసి మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఇంటికి సోమవారం వెళ్లారు. రఘురాంతో కేకు కోయించారు. నేతలిద్దరూ తినిపించుకున్నారు. నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేను పలు శాఖల అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ విప్ సామినేని ఉదయభాను, విమలాదేవి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ ఛైర్మన్ చిన్నా, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల్లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ సంస్థలు, విద్యాసంస్థలు, కళాశాలల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

గంగాదేవి సేవా సమితి ప్రతినిధులు అత్తులూరి నాగలక్ష్మి, యలమంచిలి వెంకటలక్ష్మి తదితరులు నూతన సంవత్సరం సందర్భంగా బాలింతలకు పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి సహా అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ పండ్ల మొక్కలు సిద్ధం చేశారు. బాలింతలు బిడ్డతో ఇంటికి వెళ్లేటప్పుడు పండ్ల మొక్క తీసుకెళ్లేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. జయంతిపురం గ్రామంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల జ్ఞాన్‌ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య పాల్గొని కేకు కోశారు. అనంతరం కాలమానిని ఆవిష్కరించారు. రామచంద్రుని పేట గ్రామంలో చిన్నారులు కేకు కోసి కేరింతలు కొట్టారు. రామ్‌కో కర్మాగారంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.


బాలింతకు మొక్క అందజేస్తున్న గంగాదేవి సేవా సమితి ప్రతినిధులు



గంద్రాయిలో తెదేపా కార్యాలయం వద్ద కేకు కోస్తున్న వృద్ధుడు

పెనుగంచిప్రోలులోని కేవీఆర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ప్రధానోపాధ్యాయుడు ఆళ్ల రాంబాబు కేకు కోశారు. పాత సినిమా హాల్ సెంటర్‌లో బత్రాజుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. శనగపాడు గ్రామంలో ఎస్‌డీపీ చర్చిలో వృద్ధులు, వికలాంగులకు పాస్టర్ ప్రేమ్‌కుమార్ దుస్తులు పంపిణీ చేశారు. నెమ్మాది చంద్రయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు ముక్తేశ్వరరావు, సామ్యేలు వాటిని అందజేశారు. నవాబు పేట ఎస్సీ కాలనీలో మదర్ థెరెసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. వత్సవాయిలో యువవకులు ద్విచక్ర వాహనాలపై ప్రదర్శనగా వెళ్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. దబ్బాకుపల్లి, పోలంపల్లి, కన్నెవీడు, మక్కపేట, ఇందుగుపల్లి, భీమవరం, మంగొల్లు, కంభంపాడు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. దేవాలయాల్లో, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు.


రామ్‌కో కర్మాగారంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్న ప్రతినిధులు


శనగపాడులో వృద్ధులు, వితంతువులకు దుస్తులు అందజేస్తున్న పాస్టర్ ప్రేమ్‌కుమార్


పెనుగంచిప్రోలు తహసీల్దారు కార్యాలయంలో కేకు కోస్తున్న తహసీల్దారు నాగేశ్వరరావు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు


రంగనాథ స్వామికి ప్రత్యేక అలంకరణ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: స్థానిక రంగనాథ స్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పూలంగి సేవ భక్తులకు కనువిందు చేసింది. మూల మూర్తులను పూలతో విశేషంగా అలంకరించారు. భక్తులు భారీగా పాల్గొన్నారు. ఆనందసాయి ఆలయంలో స్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు.


గోదాదేవికి పుష్పాలంకరణ

మరుగుదొడ్లు నిర్మించుకోవాలని వినతి


మల్కాపురంలో బొట్టు పెడుతున్న మహిళ

మల్కాపురం(జగ్గయ్యపేట(గ్రామీణం),న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా పలు గ్రామాల్లో సోమవారం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని వినూత్న రీతిలో ప్రచారం చేశారు. మహిళలకు బొట్టుపెట్టి మరుగుదొడ్లు వినియోగించాలని కోరారు. మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించి నిర్మించుకోవాలని సూచించారు. మల్కాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచి కల్యాణం భాస్కరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా: నలుగురికి గాయాలు


ప్రమాదానికి గురైన కారులో నుంచి క్షతగాత్రులను బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్న స్థానికులు

గౌరవరం(జగ్గయ్యపేట(గ్రామీణం),న్యూస్‌టుడే: మండలంలోని గౌరవరం గ్రామం వద్ద సోమవారం జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి బోల్తా పడటంతో నలుగురికి గాయాలయ్యాయి. హైవే పెట్రోలింగ్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు మంగళగిరి నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు గౌరవరం వద్దకు రాగానే ప్రమాదానికి గురైంది. క్షతగాత్రులను స్థానికులు బయటకు తీసుకొచ్చారు. వారిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మంగళగిరికి చెందిన వెంకటరమణ, సోమిత, ఉమ, కవిత గాయపడ్డారు.

రిక్షాల పంపిణీ


రిక్షాలు పంపిణీ చేస్తున్న నాయకులు

గౌరవరం(జగ్గయ్యపేట(గ్రామీణం),న్యూస్‌టుడే: మండలంలోని గౌరవరం గ్రామంలో ముత్తవరపు రంగయ్య, చలమయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి మనుమడు వెంకటేష్ రిక్షాలు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గంగూరి సాంబశివరావు, మైనార్టీ సంఘం నాయకుడు బాలేసైదా, వెంకట్రామయ్య, ముపాళ్ల బాబ్జి, దుగ్గిరాల మహేష్‌బాబు, సాంబయ్య, సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ముల్లంగి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైలవరం

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

పుల్లూరు (మైలవరం), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తమంగాపురంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను నాయకులు అందజేశారు. చౌకధరల దుకాణంలో పలువురు లబ్ధిదారులకు నాయకులు సత్యనారాయణ రెడ్డి తదితరులు అందజేశారు.

నేడు చెవుటూరు, వెంకటాపురం గ్రామాల్లో జన్మభూమి

జి.కొండూరు, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామ సభలు మంగళవారం నుంచి ప్రారంభం కానుండగా మొదటి రోజున చెవుటూరులో ఉదయం 9 గంటల నుంచి, మధ్యాహ్నం 2 గంటల నుంచి వెంకటాపురం గ్రామంలో సభలు నిర్వహిస్తారు. గ్రామ సభల్లో సమస్యల పరిష్కారంతో పాటు కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.

పేదలకు భరోసా

లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్ కార్డులు

నేటి నుంచి జన్మభూమి-మా ఊరు

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

ఇబ్రహీంపట్నం మండలానికి కొత్తగా 470 రేషన్ కార్డులు, 742 పింఛన్లు మంజూరు అయ్యాయి. వాటిని జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న జన్మభూమి మాఊరు గ్రామసభల్లో లబ్ధిదారులకు అందజేయనున్నారు. ఆ మేరకు జిల్లా అధికారుల నుంచి మండల అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. మండలంలో కొత్త రేషన్ కార్డుల కోసం వేల మంది దరఖాస్తు చేశారు. వాటిని మండల రెవెన్యూ అధికారులు వడబోసి 520 మందిని అర్హులుగా గుర్తించి పౌర సరఫరాల శాఖ అధికారులకు పంపారు. వారు దరఖాస్తుల్లోని వివరాలను ప్రజాసాధికార సర్వేతో అనుసంధానం చేశారు. తెల్లకార్డుల జారీకి సంబంధించిన మార్గదర్శకాలకు అనుగుణంగా లేని దరఖాస్తులను తిరస్కరించి 470 మందిని అర్హులుగా గుర్తించి వారి వివరాలను మండల రెవెన్యూ కార్యాలయానికి పంపారు. గత జన్మభూమిలో దరఖాస్తు చేసిన వారిలో అత్యధికులకు కార్డులు అందజేశారు. అయితే తరువాత వాటిపై పలు ఆరోపణలు రావడంతో విచారించి రద్దు చేశారు. ఆ నిర్ణయంపై పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సారి ఆ పరిస్థితి తలెత్తకుండా ముందుగానే రెండు స్థాయిలో వడబోసి ప్రజా సాధికార సర్వే ఆధారంగా కొత్త కార్డులు జారీ చేయనున్నారు.

ఫిబ్రవరి నుంచి చెల్లింపులు

కొత్తగా పింఛన్లు మంజూరైన వారి పేర్లను జన్మభూమి కార్యక్రమంలో ప్రకటిస్తాం. జనవరిలో వాటికి ఆర్థిక అనుమతులు తీసుకుని ఫిబ్రవరి నుంచి చెల్లింపులు చేస్తాం. పింఛన్ల మంజూరులో మొదట వికలాంగులకు ప్రాధాన్యం ఉంటుంది. ఆ తరువాత వితంతువులకు, వృద్ధుల దరఖాస్తులను పరిశీలించి ఉన్నతాధికారులు అర్హులను ఎంపిక చేశారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు అందజేయవచ్చు. **- శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో**

అర్హులందరికీ...

జన్మభూమి కార్యక్రమంలో పంపిణీ చేసే కార్డులకు జనవరి నెలకు సంబంధించి చంద్రన్న సంక్రాంతి కానుకలను మాత్రమే ఇస్తారు. ఫిబ్రవరి నుంచి నిత్యావసర సరకులు పంపిణీ చేస్తారు. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. వాటిని పౌర సరఫరాల వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అర్హమైన వాటికి భవిష్యత్తులో కొత్త కార్డులు జారీ చేస్తారు.

742 మందికి....

గత జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అందులో అర్హులైన వారిని ఎంపిక చేసి జిల్లా అధికారులకు నివేదించారు. నియోజకవర్గానికి 2 వేలు మాత్రమే పింఛన్లు కేటాయించిన నేపథ్యంలో మండలానికి 742 కేటాయించారు. మండల సామాజిక, సాంఘిక, ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకుని వాటి సంఖ్యను 800 వరకైనా పెంచాలని అధికారులు, తెదేపా వర్గాలు మంత్రి ఉమా వద్ద పట్టుపట్టినట్లు సమాచారం. కనీసం 750 అయినా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దానిపై మంత్రి కార్యాలయం నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

చంద్రాలలో ...

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని చంద్రాలలో ఈ నెల 2న ఉదయం 9 గంటలకు జన్మభూమి మా ఊరు సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నాంచారరావు తెలిపారు. చంద్రాల సహకార సంఘ కార్యాలయంలో జరిగే సభలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.

దాములూరు, చిలుకూరుల్లో..

దాములూరు (ఇబ్రహీంపట్నం గ్రామీణం),న్యూస్‌టుడే : దాములూరు పంచాయతీ కార్యాలయం, చిలుకూరు సీఎస్‌ఐ పాఠశాల వద్ద మంగళవారం జన్మభూమి మా ఊరు సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గొల్లపూడిలో ...

గొల్లపూడి, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమం మంగళవారం ఉదయం గొల్లపూడి గ్రామంలో జరగనుంది. పంచాయతీ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. తాటాకులతో పందిరి, మామిడి తోరణాలు, ముగ్గులతో ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని అధికారులు తెలిపారు.

పేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పథకం



పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పథకం అని ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు పేర్కొన్నారు. సోమవారం రెడ్డిగూడెం ఎస్సీవాడలో పింఛన్లు పంపిణీ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలంలో 4,600 కుటుంబాలకు ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఎంపీపీ తోటకూర నారాయణరావు, సర్పంచి ఉయ్యూరు అంజిరెడ్డి, ఉపసర్పంచి చాట్ల చందా, ఎంపీటీసీ సభ్యురాలు చింతా రమాదేవి, ముప్పిడి నాగేశ్వరరెడ్డి, పైడిమర్రి కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు బహుమతులు



బహుమతి అందజేస్తున్న సర్పంచి భూపతమ్మ, తదితరులు

వెలగలేరు (జి.కొండూరు), న్యూస్‌టుడే : ఆత్మగౌరవ దీక్షలో భాగంగా సోమవారం వెలగలేరులో ప్రజాప్రతినిధులు, అధికారులు ఇంటింటికీ పర్యటించి మరుగుదొడ్లను పరిశీలించి పరిశుభ్రంగా ఉన్న వాటిని గుర్తించి ఇంటి యజమానులకు బహుమతులు అందజేశారు. వారు అంగన్‌వాడీ, వెలుగు సిబ్బందితో కలిసి గ్రామంలో మరుగుదొడ్లను పరిశీలించారు. పరిశుభ్రంగా ఉంచిన మరుగుదొడ్ల యజమానులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి మెండ్యాల భూపతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు పోలుదాసు వెంకటలక్ష్మి, గ్రామ కార్యదర్శి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


పార్టీ బలోపేతానికి కృషి చేయండి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ పదవులు పొందిన నాయకులు కృషి చేయాలని వైకాపా మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ అన్నారు. పార్టీ మండల స్థాయి సమావేశం ఇబ్రహీంపట్నంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మండల, గ్రామ స్థాయి నాయకత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. అవసరమైతే ఉద్యోగులను నిలదీసి ప్రజల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. మండల లీగల్ సెల్ అధ్యక్షుడిగా ఎండీ మసూద్ అలీ జిన్నా, ఎస్సీ సెల్ కార్యదర్శిగా రత్నశేఖర్, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఇమామ్‌ఖాన్, మహిళా అధ్యక్షురాలిగా కె.రాజ్యలక్ష్మి, కొండపల్లి గ్రామ ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసరావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా వి.సుబ్బారావులను నియమించారు. నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.సాంబశివారెడ్డి, నాగిరెడ్డి, చెరుకు మాధవరావు, బేగ్, జానీపాషా తదితరులు పాల్గొన్నారు.



నాయకులకు నియామక పత్రాలు అందజేస్తున్న జోగి రమేష్

రహదారిపైకి ముళ్ల పొదలు



చిననందిగామ-పుట్రేల రహదారిలో పెరిగిన పొదలు

నరుకుళ్లపాడు(రెడ్డిగూడెం), న్యూస్‌టుడే: నరుకుళ్లపాడు పంచాయతీ ఓబులాపురం గ్రామంలోని నాగసానిపాటి చెరువు వద్ద చిననందిగామ-పుట్రేల ఆర్అండ్‌బీ రహదారిపైకి వచ్చిన ముళ్ల పొదలతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. రహదారి మార్జిన్‌లో పెరిగిన కర్ర తుమ్మ వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు తప్పుకోడానికి అడ్డు పడుతున్నాయి. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రహదారి పొడవునా పెరిగిన ముళ్ల పొదలు తొలగించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

దుగ్గిరాలపాడు (జి.కొండూరు), న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దుగ్గిరాలపాడు, సాల్మన్‌నగర్‌లోని ఆర్సీఎం చర్చిలో సోమవారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. వైకాపా యువజన విభాగం మండల శాఖ అధ్యక్షుడు జడా రాంబాబు దుస్తులు సమకూర్చారు. సోమవారం 30 మంది మహిళలకు చీరలు, మగవారికి చొక్కా, లుంగీ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జడా శివకృష్ణ, కోపూరి రాంబాబు, ఉండి మోదుగుల శివశంకర్, చల్లపల్లి శంకర్ పాల్గొన్నారు.



పేదలకు దుస్తులు అందజేస్తున్న రాంబాబు

రేపే ముగ్గురమ్మల జాతర

కాచవరం (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే : కాచవరం గ్రామంలోని ముగ్గురమ్మల ఆలయం లో అమ్మవార్లకు సోమవారం భక్తులు బోనాలు సమర్పించారు. ముగ్గురమ్మల జాతర బుధవారం నిర్వహించనున్న సందర్భంగా వారం రోజులుగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. కాచవరం పరిసర గ్రామాల్లోని తమిళ క్వారీ కార్మికులు గత 30 ఏళ్ల నుంచి గ్రామస్థుల సహకారంతో ఈ జాతర నిర్వహిస్తున్నారు. వారు కాచవరం కార్వేల సముదాయంలో మరెమ్మ, కాళమ్మ, సత్యమ్మ లకు గుడి నిర్మించి నిత్యం పూజలు చేస్తున్నారు. జాతర సందర్భంగా మహిళలు నిప్పుల కుంపటిని తలపై ఉంచుకుని మొక్కులు తీర్చుకుంటారు. జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయపాలక కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పేర్కొన్నారు.



ముగ్గురమ్మల దేవాలయం



బోనాలు తీసుకువస్తున్న భక్తులు

మైలవరంలో సినిమాలు నారాయణ: ఎంసీఏ

మైలవరం

కోడి పందేల స్థావరంపై దాడి

రెడ్డిగూడెం: మండలంలోని అన్నేరావుపేట పంచాయతీ సీతారాంపురం గ్రామంలో కోడి పందేలు వేస్తున్న ఇద్దరు వ్యక్తులు, ఒక కోడి పుంజు, రూ. 600, రంగాపురంలో ఆరుగురు వ్యక్తులు, 2 కోడి పుంజులు, రూ. 920, శ్రీరాంపురంలో ఐదుగురు వ్యక్తులు, ఒక కోడి పుంజు, రూ. 560, మద్దులపర్వలో పేకాటాడుతున్న ఐదుగురు వ్యక్తులు, రూ. 910లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ తెలిపారు.




విజయవాడలో మంత్రి ఉమాకు శుభాకాంక్షలు తెలుపుతున్న మైలవరం నాయకులు


మైలవరం: కేక్ కోస్తున్న జోగి రమేష్, తదితరులు


ఎంపీడీవో లక్ష్మీకుమారికి శుభాకాంక్షలు చెబుతున్న యూటీఎఫ్ నాయకులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మైలవరం, న్యూస్‌టుడే: నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను అన్ని పార్టీల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మైలవరంలో వైకాపా నాయకుడు శీలం కోటిరెడ్డి ఇంటి వద్ద వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి జోగి రమేష్, మండల నాయకులు కేక్‌ను కోసి కార్యకర్తలకు పంచారు. శుభాకాంక్షలు తెలిపారు. జగన్ నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి వస్తుందని ఆకాంక్షించారు. పార్టీ విజయానికి సమన్వయంతో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పామర్తి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ గంగాధరరావు, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

❖ విజయవాడలోని జలవనరులశాఖ కార్యాలయంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును మండల పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల నాయకులు తాతా పోతురాజు, చల్లా సుబ్బారావు, లీలాప్రసాద్, బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

❖ మైలవరం అగ్నిమాపక కార్యాలయంలో అగ్నిమాపక అధికారి నరేష్ ఆధ్వర్యంలో కేక్ కోసి వేడుకలు నిర్వహించారు.

❖ మండల కార్పెంటర్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మైలవరం రాజాపేటలో కేక్ కోసి నూతన సంవత్సర వేడుకలు జరిపారు. సీనియర్ కార్పెంటర్లను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అబ్దుల్ ఖాదర్, సుభానీ, రమణాచారి, బాషా, నాగభూషణాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: మండల గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణకు సీఐ చవాన్ పది బృందాలను ఏర్పాటు చేసి వేడుకలను పర్యవేక్షించారు. ఇబ్రహీంపట్నం రింగుసెంటర్ సమీపంలో ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై శబ్దం చేసుకుంటూ వెళుతూ అదుపు తప్పి కింద పడ్డారు. ఇద్దరికి గాయాలయ్యాయి. కొండపల్లి గీతామందిర్ సినిమా హాలు ప్రాంతంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న ఘటనలో ఒకరు గాయపడ్డారు. కొండపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచి అమ్మాజీ అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి శివాజీ, పాలకవర్గ సభ్యులు శ్రీను, విజయ్, సీహెచ్ చిన్నా, డి. వెంకటేశ్వరరావు, సోమయ్య, వి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కొండపల్లి ఖిల్లా రోడ్డులోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో నిర్వహించిన వేడుకల్లో ఎస్సైలు ఆర్. శ్రీను, పి. శ్రీను పాల్గొన్నారు. విద్యార్థులు కేక్ కత్తిరించారు. కొండపల్లి సెయింట్ థామస్ చర్చిలో జరిగిన వేడుకల్లో ఎన్టీటీపీఎస్ ఇంజినీర్లు పాల్గొన్నారు.


కొండపల్లి పంచాయతీ కార్యాలయంలో ..


కొండపల్లి గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో..


నాగులూరులో కేకు కోస్తున్న విజయబాబు, నాగేశ్వరరెడ్డి

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. కేకులు కోసి 2018 సంవత్సరానికి ఆహ్వానం పలికారు. నాగులూరు గ్రామంలో తెదేపా నాయకులు కె. విజయబాబు, ఎం. నాగేశ్వరరెడ్డి, ఎం. దయాకర్‌బాబు తదితరులు పాల్గొని కేక్ కోశారు. రెడ్డిగూడెం ఎస్సీవాడలో తెదేపా మండల అధ్యక్షుడు ఎం. నాగేశ్వరరెడ్డి కేకు కోశారు. ఉపసర్పంచి చాట్ల చందా, చాట్ల బాబురావు, గూండ్రు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం,న్యూస్‌టుడే: వెలగలగూడెం గ్రామంలో సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ కూడలిలో సీపీఐ కార్యదర్శి సగ్గుర్తి కోటేశ్వరరావు పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సగ్గుర్తి చిన్ని, డి. కృష్ణదాస్, ఎస్. విజయరావు తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరు, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరానికి స్వాగతం పలికే కార్యక్రమాలు జి. కొండూరులో సోమవారం ఘనంగా నిర్వహించారు. కేకులు కత్తిరించి ఆనందాన్ని పంచుకొన్నారు. యువకులు కేరింతలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఎంపీపీ వేములకొండ తిరుపతిరావుకు యూటీఎఫ్ నాయకులు ఎ. కృష్ణసుందరరావు, ఎ. సుందరయ్య, ఎ. శ్రీనివాసరావు, వి. రాంబాబు పుష్పగుచ్ఛాలు అందజేశారు. నాయకులు, అధికారులు పలువురు ఎంపీపీని కలిసి శుభాకాంక్షలు చెప్పారు. తహసీల్దార్ కె. సుధారాణికి కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, డీలర్ల సంఘ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. ఎంపీడీవో బి. ఎం. లక్ష్మీకుమారి, ఎంఈవో వి. వి. శేఖరరావులకు వారి వారి కార్యాలయాల్లో ఉపాధ్యాయ సంఘ నాయకులు, కార్యాలయాల సిబ్బంది తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేశారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మైలవరం, న్యూస్‌టుడే: నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం మండల వ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మైలవరం షిర్డీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక అలంకరణలు చేశారు. కేక్ కోసి, ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వరస్వామి ఆలయం, గణపతి దేవాలయం, రామాలయాల్లో స్థానికులు పూజలు చేశారు.


ప్రత్యేక అలంకరణలో సాయిబాబా

త్వరలో విశ్రాంతి భవనం ప్రారంభం

గొల్లపూడి, న్యూస్‌టుడే: గొల్లపూడి మార్కెట్ యార్డులో హమాలీల కోసం నిర్మించిన విశ్రాంతి భవన నిర్మాణం పూర్తయ్యింది. యార్డు ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖకు చెందిన గోదాములో, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అనేక మంది కార్మికులు పని చేస్తున్నారు. వారందరికీ ఉపయోగంగా ఉండే విధంగా విశ్రాంతి భవనాన్ని నిర్మించారు. దాదాపు రూ. 15 లక్షల వ్యయంతో నిర్మాణాన్ని పూర్తి చేశారు. ధాన్యంలోని తేమశాతాన్ని తగ్గించే యంత్రాన్ని ఉంచేలా కూడా నిర్మించారు. ప్రస్తుతం ఆ యంత్రం యార్డు బయటే ఉంటోంది. కొన్ని రోజుల్లో దానికి నూతనంగా నిర్మించిన ఈ భవనంలోకి తీసుకుని రానున్నారు. భవనాన్ని కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మార్కెటింగ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారులు పేర్కొన్నారు.


యార్డులో నిర్మించిన భవనం

సిద్ధమైన కల్యాణ మండపం

గొల్లపూడి, న్యూస్‌టుడే: గొల్లపూడి దళితవాడలో నిర్మించిన కల్యాణ మండపం కొన్ని రోజుల్లో అందుబాటులోకి రానుంది. విజయవాడ గ్రామీణ మండల పరిషత్ నిధులతో గత కొన్నాళ్లుగా ఈ కల్యాణ మండపాన్ని నిర్మిస్తున్నారు. ఎట్టకేలకు నిర్మాణ పనులు కొలిక్కి వచ్చాయి. జీ+1గా దానిని నిర్మిస్తున్నారు. లోపలి పనులు మాత్రమే చేపట్టాల్సి ఉంది. వాస్తవానికి ఏసీ కల్యాణ మండపంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో అధికారులు ఉన్నారు. కల్యాణమండపం పూర్తయితే దళితవాడ ప్రజలు తక్కువ ధరకు తమ శుభకార్యక్రమాలను నిర్వహించుకునే అవకాశం కలుగుతుంది. కొన్ని రోజుల్లోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని ఎంపీపీ జగన్మోహనరావు తెలిపారు.


గొల్లపూడి దళితవాడలో కల్యాణ మండపం

అధ్వానంగా రహదారి

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మద్దులపర్వ పంచాయతీ అలివేలుమంగాపురంలో విజయవాడ- విస్సన్నపేట ఆర్ అండ్‌బీ రహదారి గోతులమయంగా మారింది. రాకపోకలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. ద్విచక్రవాహన చోదకులు ఆ గోతుల వద్ద వాహనాలు నడపాలంటే బెంబేలెత్తిపోతున్నారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారికి మరమ్మతులు చేసి రాకపోకలు సజావుగా సాగేలా ఆర్‌అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


అలివేలుమంగాపురం వద్ద రహదారిపై పడిన గోతులు

పచ్చగా బడి.. ఆహ్లాదం సవ్వడి!

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఆ పాఠశాలలో అడుగుపెట్టగానే పచ్చని చెట్లు స్వాగతం పలుకుతాయి. పాఠశాల ప్రాంగణం పచ్చదనంతో నిండి ఉన్నందున వేసవి ఎండల్లో సైతం ఆరుబయట ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు చదువుకుంటున్నారు. రెడ్డిగూడెం మండలంలో చాలా పాఠశాలల్లో పచ్చదనం వెల్లివిరిస్తోంది. గతంలో ఆయా పాఠశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు నాటి పెంచిన మొక్కలు నేడు పెరిగి పెద్దవై పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. నాగులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణ, రంగాపురం బాలికల గురుకుల పాఠశాల, రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, ముచ్చనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలల్లో పచ్చదనం స్వాగతం పలుకుతోంది. ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవడానికి, పరీక్షల సమయంలో చెట్లునీడన కూర్చొని పరీక్షలు రాయడానికి ఉపయోగపడుతున్నాయని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో ప్రాంగణం ఉన్న ప్రతి విద్యాలయంలోనూ మొక్కలు నాటి సంరక్షిస్తే.. ఆ పాఠశాలల మాదిరిగా పచ్చదనంతో కనువిందు చేస్తాయి.


నాగులూరు ఉన్నత పాఠశాలలో చెట్లు

నందిగామ



ఎమ్మెల్యే సౌమ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న తెదేపా నాయకులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కృష్ణబలిజనగర్‌లో మహిళల సామూహిక కుంకుమార్చనలు



వైకాపా కార్యాలయంలో కేకు కోస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త జగన్మోహనరావు



నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో కేకు కోస్తున్న ఎంపీపీ భద్రకాళి



కంచికచర్లలో కేకు కోస్తున్న జడ్పీటీసీ సభ్యుడు బాబు

నందిగామ నియోజకవర్గ బృందం, న్యూస్‌టుడే: నియోజకవర్గవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే సందడి మొదలైంది. ప్రధాన కూడళ్లలో బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంపిణీ చేశారు. విజయవాడలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని శ్రీనివాస్‌ను పలువురు తెదేపా నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను ఆమె కార్యాలయంలో సోమవారం నాలుగు మండలాలకు చెందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, డ్వాక్రా మహిళలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అందరి సమక్షంలో ఎమ్మెల్యే కేకు కోశారు. వైకాపా కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మొండితోక జగన్మోహనరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన కేకు కోశారు.

నందిగామ జీడీఎంఎం ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకులు, యాజమాన్య ప్రతినిధులు కలిసి నూతన సంవత్సర కాలమానిని, దైనందిని ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అదే ప్రాంగణంలోని సీయోను ప్రార్థనా మందిరంలో వాయిస్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ ఛైర్మన్ డాక్టర్ జీవీ ప్రసాదరావు కేకు కోసి పంపిణీ చేశారు. కంచికచర్లలోని జుజ్జూరు రోడ్డులో జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు కేకు కోసి కార్యకర్తలకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కీసరలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చందర్లపాడు మండలంలో యువకులు బాణసంచా కాల్చుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. తెదేపా, వైకాపా ఆధ్వర్యంలో వేర్వేరుగా వేడుకలు నిర్వహించారు. వీరులపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాటిబండ్ల జయపాల్ కేకు కోశారు.

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

నందిగామగ్రామీణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రామలింగేశ్వర స్వామి, వీరబ్రహ్మేంద్ర స్వామి, సాయిఅయ్యప్ప దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లగిరికొండపై కల్యాణ వేంకటేశ్వర స్వామి, లక్ష్మీనరసింహ స్వామి, త్రిశక్తి నిలయం, అభయవీరాంజనేయ స్వామి దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. కృష్ణబలిజనగర్‌లో పుట్ట దేవాలయంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు సామూహికంగా కుంకుమార్చనలు చేశారు. ముక్కోటి మహా మండపంలో తెనాలికి చెందిన డాక్టర్ నోరి నారాయణమూర్తి సుందరాకాండ కథాగానం చేశారు. అర్చక శిక్షణ అకాడమీ డైరెక్టర్ వేదాంతం రాజగోపాలచక్రవర్తి చెన్నకేశవ అవతార ప్రాశస్త్యంపై ఆధ్యాత్మిక ప్రవచనం చెప్పారు. నెల్లూరుకు చెందిన పరాయతనం నారాయణాచార్యులు హరికథాగానం ఆకట్టుకుంది.

అనాథ పిల్లలకు చేయూత

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక కాకతీయ అపోలో పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు సోమవారం పెద్దవరం శివారు కాట్రేనిపాడులోని నిర్భయ అనాథాశ్రమంలో 120 మంది అనాథ పిల్లలకు పుస్తకాలు, కలాలు, మిఠాయిలు, వస్త్రాలు వితరణగా అందజేశారు. మాగల్లు ఖాసిం, ఖాసిం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేశారు.

✦ మాగల్లు సీఎస్ఐ చర్చిలో సోమవారం పేద మహిళలకు తెదేపా సీనియర్ నాయకుడు మాచారపు రామకోటేశ్వరరావు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. దివంగత సర్పంచి చెరుకుమల్లి వెంకటయ్య జ్ఞాపకార్థం వీటిని అందజేశారు. ఎస్సీ కాలనీ గ్రంథాలయం వద్ద ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

కొత్తపేట(కంచికచర్ల గ్రామీణం)న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపేటలో సోమవారం స్వాతంత్ర్య సమర యోధుడు గుదే శివరామకృష్ణ జ్ఞాపకార్థం ఆయన సతీమణి లక్ష్మీనరసమ్మ పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.



వీరులపాడు మండల పరిషత్ కార్యాలయంలో కేకు కోస్తున్న ఎంపీపీ జయపాల్



జీడీఎంఎం కళాశాలలో కేకు కోస్తున్న అధ్యాపకులు



మంత్రి ఉమామహేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి కళావతి తదితరులు

క్రీడా దుస్తుల పంపిణీ

పెద్దవరం(నందిగామగ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పెద్దవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు దాత మేరుగు వెంకటరెడ్డి రూ.15 వేల ఆర్థిక సౌజన్యంతో క్రీడా దుస్తులు, క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సర్పంచి బొమ్మలాట ప్రభాకర్, ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్ రమాదేవి, ఉపసర్పంచి మంగునూరి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చిలకా లక్ష్మీ, షేక్ ఉద్దండుబీ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.విజయలక్ష్మి, మంగునూరి కొండారెడ్డి, మెరుగు శేఖర్‌రెడ్డి, పీఈటీ కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



క్రీడా దుస్తులు అందజేస్తున్న శేఖర్‌రెడ్డి

'జన్మభూమి'ని విజయవంతం చేయాలి

కంచికచర్ల, న్యూస్‌టుడే: రెండో తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న జన్మభూమి సభలను విజయవంతం చేయాలని జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జన్మభూమి కమిటీ సభ్యులకు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పింఛన్లు, రేషన్ కార్డుల పంపిణీలో జాప్యం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై.పిచ్చిరెడ్డి, ఈవోపీఆర్డీ అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు బాబు

శతాధిక వృద్ధురాలి మృతి

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక రైతుపేటకు చెందిన శతాధిక వృద్ధురాలు చిరుమామిళ్ల కమలాంబ (103) ఆదివారం రాత్రి మృతి చెందారు. ఆమె చివరి వరకు ఆరోగ్యంగా ఉన్నారు. ఆమెకు కుమారులు రామనాథబాబు (నానాజీ), వెంకటాద్రినాయుడు, కుమార్తె ఝాన్సీలక్ష్మీ ఉన్నారు. కుమారులు వ్యవసాయం చేస్తున్నారు. వేళకు మితాహారం తీసుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపారని ఆమె కుమారులు తెలిపారు.



కమలాంబ (పాతచిత్రం)

గ్రామసభలకు రావాలని ఆహ్వానం

చందాపురం(నందిగామగ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని చందాపురం గ్రామంలో సోమవారంరాత్రి జన్మభూమి గ్రామసభలకు మహిళలు రావాలని అధికారులు ఇంటింటికీ బొట్టు పెట్టి ఆహ్వానించారు. మండల ప్రత్యేకాధికారి వై.శ్రీనివాసరావు, ఎంపీడీవో సుమమాలిని, తహసీల్దార్ శ్రీరామకృష్ణ, ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మీభార్గవిలు ఇంటింటికీవెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఆహ్వానించారు. దీనికి ముందు మండలపరిషత్తు కార్యాలయంలో వీర్వోలు, పంచాయతీ కార్యదర్శులతో జన్మభూమి గ్రామసభల నిర్వహణపై సమీక్షాసమావేశం నిర్వహించారు.

బరువు తెలుసుకునే యంత్రాల అందజేత

నందిగామ, న్యూస్‌టుడే: మండలంలోని తొమ్మిది అంగన్‌వాడీ కేంద్రాలకు పట్టణానికి చెందిన నీటిపారుదల శాఖ సాంకేతిక విశ్రాంత అధికారి ఏచూరి చంద్రరావు, రమాకల్యాణి దంపతులు బరువు తెలుసుకునే యంత్రాలను పంపిణీ చేశారు. స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐడీసీడీఎస్ కార్యాలయంలో వాటిని అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేశారు. కేంద్రాలకు వచ్చే గర్భిణులు, చిన్నారుల బరువును వీటి ద్వారా కార్యకర్తలు పరిశీలిస్తారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీరామకృష్ణ, సీడీపీవో లక్ష్మీభార్గవి, కౌన్సిలర్ ఏచూరి రామకృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య, ప్రతినిధులు మారం సత్యనారాయణ, నిమ్మగడ్డ రాజా, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



యంత్రాలు పంపిణీ చేస్తున్న దాత చంద్రరావు, తహసీల్దారు శ్రీరామకృష్ణ

నందిగామ

దాత సౌజన్యంతో ఫ్లోరింగ్

అంబారుపేట(నందిగామగ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని అంబారుపేటలో సత్యమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో కార్యాలయం ముందు స్థలాన్ని గ్రామానికి చెందిన దాత కొప్పు యలమందయ్య సొంత నిధులతో సిమెంటుతో ఫ్లోరింగ్ చేయించారు. ఈ సందర్భంగా దాతను దేవాలయ కమిటీ ఛైర్మన్ కామసాని వెంకటేశ్వరరావు, ఈవో వాసిరెడ్డి భూపాల్, రత్నాకర్ తదితరులు అభినందించారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షునికి సన్మానం



సీతారామయ్యను సన్మానిస్తున్న క్లబ్ ప్రతినిధులు

నందిగామగ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్యను క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు డాక్టర్ కె. లక్ష్మీకాంత్, చల్లా వెంకటనర్సయ్య, మహంకాళి సూర్యప్రకాశరావు, చల్లా గాంధీ, ఈవో గడుపూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ
ముగ్గురికి గాయాలు

కంచికచర్ల, న్యూస్‌టుడే: స్థానిక భావన థియేటర్ వద్ద సోమవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. వసంత కాలనీకి చెందిన టి.నరసింహారావు, ఉప్పుతల సాయి, ఎం.దేవయ్యకు గాయాలయ్యాయి. నరసింహారావు, సాయి తీవ్రంగా గాయపడటంతో హైవే అంబులెన్సులో నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు అందరికీ ఆదర్శం

ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య



ట్రాక్టరు నడుపుతున్న ఎమ్మెల్యే తాతయ్య

జొన్నలగడ్డ(నందిగామ), న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనతో సహా అందరికీ ఆదర్శమని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య అన్నారు. మండలంలోని జొన్నలగడ్డలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. కేకు కోశారు. అనంతరం రైతురథం పథకంలో మంజూరైన రెండు ట్రాక్టర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పలువురు వైకాపా నుంచి తెదేపాలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పని తీరుకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మన్నే కళావతి, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి బత్తిన రవి, గ్రామ సర్పంచి లగడపాటి పుష్పరేణి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు తోట నాగమల్లేశ్వరరావు, లగడపాటి బాబీ, పుల్లారావు, అంగడాల పూర్ణచంద్రరావు, చెరుకూరు సాంబశివరావు, గాదెల బాబు తదితరులు పాల్గొన్నారు.

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే

వాట్సప్ నంబర్లు: నందిగామ: 80085 74713
నందిగామ గ్రామీణం: 80085 74717
కంచికచర్ల: 98483 17399
కంచికచర్ల గ్రామీణం: 79933 00488
వీరులపాడు: 93944 50114

క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభం



క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న కోటేశ్వరరావు

నందిగామగ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక దేవినేని వెంకటరమణ స్మారక మినీ స్టేడియం ఆవరణలో క్రికెట్ శిక్షణ శిబిరాన్ని సోమవారం మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు తోటకూర కోటేశ్వరరావు ప్రారంభించారు. అన్నా క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో గ్రామీణ యువకులు క్రికెట్‌లో శిక్షణ పొంది రాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకుడు పటాపంచల రామారావు, టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు యరగాని రామకృష్ణ, పీఈటీ శ్రీనివాసరావు, ప్రకాష్, ఎండీ మస్తాన్, కోచ్‌లు బాషా, గోపీ తదితరులు పాల్గొన్నారు.



వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన ఆంజనేయులుకు బీసీ కార్పొరేషన్ నుంచి మంజూరు చేసిన ఆటోను సోమవారం నందిగామలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పంపిణీ చేశారు. కార్పొరేషన్ నుంచి ఆటో కొనుగోలుకు రూ. రెండు లక్షలు మంజూరు చేశారు.

-న్యూస్‌టుడే, నందిగామ, వీరులపాడు

మరుగుదొడ్లు వినియోగించాలని విజ్ఞప్తి

నందిగామ, న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా సోమవారం పట్టణంలో నగర పంచాయతీ ఆధ్వర్యంలో వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించాలని బొట్టు పెట్టి విజ్ఞప్తి చేశారు. కమిషనర్ మల్లేశ్వరరావు, ఛైర్‌పర్సన్ పద్మావతి, ఉద్యోగులు కలిసి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మహిళకు బొట్టు పెడుతున్న నగర పంచాయతీ కార్యాలయ ఉద్యోగిని దేవి, పక్కన కమిషనర్ మల్లేశ్వరరావు

అయ్యప్ప స్వామికి మిఠాయిలతో నైవేద్యం



నందిగామలో అయ్యప్ప స్వామికి పలు రకాల మిఠాయిలతో నైవేద్యం

నందిగామగ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక సాయిఅయ్యప్ప దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వామిని నెమలి పింఛాలు, పనస, యాపిల్ పండ్లతో అలంకరించారు. పలు రకాల మిఠాయిలు నైవేద్యంగా సమర్పించారు. మాజీ ఎంపీపీ కోవెలమూడి వెంకటనారాయణ దంపతులు హోమం నిర్వహించారు. రామిరెడ్డిపల్లిలో శివాలయం, రామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో నూతనంగా ప్రతిష్ఠించనున్న ధ్వజ స్తంభాలకు మహిళలు బిందెలతో నీరు పోశారు.

పరిటాల (కంచికచర్ల గ్రామీణం) న్యూస్‌టుడే: మండలంలోని పరిటాల సాయిబాబా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో రైతులు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ అభిషేకాలు నిర్వహించారు.



పరిటాలలో సాయిబాబాకు ప్రత్యేక అలంకరణ



రామిరెడ్డిపల్లిలో ధ్వజ స్తంభాలకు బిందెలతో నీరు పోస్తున్న మహిళలు

నేడు రెండు గ్రామాల్లో జన్మభూమి సభలు

గుడిమెట్ల, బొబ్బెళ్లపాడు (చందర్లపాడు), న్యూస్‌టుడే: మండలంలోని రెండు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు. గుడిమెట్ల, బొబ్బెళ్లపాడులో పంచాయతీ కార్యాలయాల వద్ద సభలు జరుగుతాయన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చౌటపల్లి(వీరులపాడు), న్యూస్‌టుడే: మండలంలోని చౌటపల్లిలో చర్మకారుల సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా అద్దంకి లెనిన్, కార్యదర్శిగా పల్లెపోగు పుల్లయ్య, కోశాధికారిగా పి. కృష్ణయ్య, ఉపాధ్యక్షునిగా గూడెల్లి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా పి. పుల్లారావును ఎన్నుకున్నారు.

సినిమాలు

ద్వారక - హలో
తిరుమల - ఎంసీఏ
సత్యనారాయణ - 2 కంట్రీస్
మినీ సత్యనారాయణ - ఒక్క క్షణం

గ్యాస్ సమాచారం

లక్ష్మి, వైష్ణవి గ్యాస్ ఏజెన్సీలో గత నెల 30వ తేదీ వరకు నమోదు చేసుకున్న విని యోగదారులకు ఈ నెల 2న గ్యాస్ అంద జేస్తారు.

నూజివీడు

ధర వరలు

ఉల్లి-38, వంగ-18, బెండ -22, దొండ -16, టమాటా-10, సొర -10, దోస -20, బంగాళదుంప-14, మిర్చి -21, కాకర-20, బీర-26, క్యాబేజి -14, క్యారెట్ -35, చిక్కుడు-26, గోరు చిక్కుళ్లు-22, పొట్ల-13, అరటి-6, బీట్‌రూట్-22, కంద-26, చామ-35, బీన్స్-30, ములగ 10, క్యాప్సికమ్-44, కీర-14, గుడ్డు-3.90, కొత్తిమీర-5/3, పుదీనా-6, నిమ్మ-12/10 **(నిన్నటివి).**



జిల్లా జడ్జి వెంకటేశ్వర ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న న్యాయవాదులు



ఎమ్మెల్యే ప్రతాప్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీవో అనురాధ



డీఎస్పీకి అభినందనలు తెలుపుతున్న మైలవరం సీఐ రామచంద్రరావు, సిబ్బంది



ముద్దరబోయినకు అభినందనలు తెలుపుతున్న మున్సిపల్ కమిషనర్, సిబ్బంది

సందడిగా నూతన సంవత్సర వేడుకలు

నూజివీడు, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా సాగాయి. జిల్లా జడ్జి ఎస్.వెంకటేశ్వర ప్రసాద్‌కు అధికారులు, న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డీవో ప్రొటోకాల్ డ్యూటీపై విజయవాడ వెళ్లడంతో ఆ కార్యాలయంలో సందడి లేదు. డీఎస్పీ కార్యాలయంలో సబ్‌డివిజను పరిధిలోని 14 పోలీస్ స్టేషన్లకు చెందిన సీఐలు, ఎస్సైలు, సిబ్బంది డీఎస్పీకి శుభాభినందనలు తెలిపారు. వైకాపా ఎమ్మెల్యే ప్రతాప్, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు కార్యాలయాలు అధికారులు, అభిమానులు, పార్టీల నాయకులు, కార్యకర్తలతో పోటెత్తాయి. అధికారులు నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కోకులు కోసి అందరికీ పంచారు. నాలుగు మండలాల నుంచి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో అధికారులతోపాటు మున్సిపల్ ఛైర్‌పర్సన్ బసవా రేవతి, వైస్ ఛైర్మన్ అన్నె మమత, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు పగడాల సత్యనారాయణ, గుడిమెల్లి రామస్వామి, నాయకులు బసవా భాస్కరరావు, లాం ప్రసాదరావు, పార్టీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముద్దరబోయిన కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ ప్రతిపక్షనేత చెరుకూరి దుర్గా ప్రసాద్, చిట్నేని శివరామకృష్ణ, అబేద్ హుస్సేన్, లాయర్ కుమార్, దేవినేని ఢలారాం, పొట్లూరి సత్యనారాయణ, కొండా మంగయ్య, టి.సత్యం, గొల్లు దుర్గాదేవి, జయశ్రీ, వల్లభనేని భాస్కర్, పొట్లూరి శాంతికుమార్, నజీమా, మల్లిపెద్ది విజయ, కందుల పిచ్చియ్య తదితరులు పాల్గొన్నారు. సాధారణంగా డివిజనులోని 14 మండలాల తహసీల్దారులు, ఇతర రెవెన్యూ సిబ్బంది వచ్చి ఆర్డీవోకు పుష్పగుచ్ఛాలు ఇవ్వడం చేస్తుంటారు. కానీ ఈ ఏడాది అవేమీ లేక పోవడంతో ఆ కార్యాలయం వెలవెల బోయింది. ఆదివారం రాత్రి 12 గంటలకు డీఎస్పీ వల్లూరి శ్రీనివాసరావు స్థానిక చినగాంధీబొమ్మ కూడలిలో కేక్ కోశారు.

నూజివీడురూరల్: నూతన సంవత్సర వేడుకల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో పానెం అనూరాధకు తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి రమేష్ పుష్పగుచ్ఛం అందించారు. రవాణ శాఖ కార్యాలయంలో ఎంవీఐ నాగేశ్వరరావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీ నిషాద్ అహ్మద్, విద్యుత్తు శాఖ కార్యాలయంలో డీఈ రవీంద్రబాబు, ఏడీఈ సత్యనారాయణ, పంచాయతీరాజ్ కార్యాలయంలో డీఈ హరినాధ్‌బాబు, రూరల్ పోలీసు స్టేషన్‌లో ఎస్సై చిరంజీవి, జలనవరులశాఖ, ఉద్యాన శాఖ, ఐసీడీఎస్ తదితర కార్యాలయాల్లో సంబంధిత శాఖల అధికారులు ఉన్నతాధికారులను కలసి అభినందనలు తెలిపారు.

బూగురుగూడెం(చాట్రాయి): బూరుగుగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన వేడుకల్లో జడ్పీటీసీ సభ్యుడు దేశిరెడ్డి రాఘవరెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ దేశిరెడ్డి హైమావతి, వైకాపా మండల అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ, సర్పంచులు లంకా నిర్మల, జి.శ్రీనివాసరావు, పేరం బసవయ్య, నాయకులు పుచ్చకాయల సుబ్బారెడ్డి, వనమా వాసు, పరసా చెన్నారావు, మోరంపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం పురస్కరించుకుని ముసునూరులో సోమవారం వేడుకలు నిర్వహించారు. తహసీల్దారు సీతారాం ఆధ్వర్యంలో ఎంపీపీ మల్లిపెద్ది విజయ కేక్ కోశారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు ఢలారాం, జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరావు, ఎంపీడీవో పార్ధసారధి, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేయాలి



చాట్రాయి : వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ పరసా రమాదేవి, ఎంపీడీవో వెంకటరమణ

చాట్రాయి, న్యూస్‌టుడే : సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా అధికారులు కృషిచేయాలని ఎంపీపీ పరసా రమాదేవి అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం ఆమె నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఎంపీడీవో వెంకటరమణ, ఈవోఆర్డీ ప్రభాకరరావు, సూపరింటెండెంట్ నాగేశ్వరారవు, కార్యదర్శులు పాల్గొన్నారు.



కేకు కోస్తున్న జడ్పీటీసీ సభ్యులు దేశిరెడ్డి రాఘవరెడ్డి



కేక్ కోస్తున్న ఎంపీపీ విజయ

చాట్రాయిలో..

చాట్రాయి, న్యూస్‌టుడే : మండలంలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు బాలకృష్ణారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కన్నప్పరాజు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి కోట జోషి వేడుకలు నిర్వహించారు. చనుబండ సీఎస్ఐ చర్చిలో సర్పంచి మోరంపూడి అనసూర్య ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆరుగొలనపేటలో తెదేపా నాయకులు ఈజ్జగాని వెంకటేశ్వరరావు, వైకాపా నాయకులు పుచ్చకాయల అప్పిరెడ్డి ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనలు చేశారు. సూరంపాలెంలో తెదేపా మండల కార్యదర్శి నక్కా రాము, రెవెన్యూ కార్యదర్శి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



చనుబండలో ప్రార్థనల్లో పాల్గొన్న సర్పంచి అనసూర్య



ఆరుగొలనపేట వేడుకల్లో తెదేపా, వైకాపా నాయకులు

చాట్రాయి: మాతృత్వ పండుగ పురస్కరించుకుని చాట్రాయిలో మరియమాత ప్రతి రూపంతో ఊరేగింపు నిర్వహించారు. ఫాదర్ అజయ్‌కుమార్ క్రిస్మస్ రోజున జన్మించిన ఏసుక్రీస్తుకు జనవరి మొదటి రోజున నామకరణం చేశారని తెలిపారు.

పోటెత్తిన ఆలయాలు



సరస్వతీ మాతకు పూజ చేస్తున్న అర్చకులు

నూజివీడురూరల్, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం సందర్భంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పట్టణ శివార్లలోని సరస్వతీ ఆలయంలో విద్యార్థులు, భక్తులు పూజలు చేశారు. వెంకటాచల స్వామి దేవస్థానంతో పాటు, కోటమహిషాసురమర్ధని ఆలయం, షిర్డీ సాయి, సత్యసాయి, శివాలయాల్లోనూ భక్తుల తాకిడి కన్పించింది. గొల్లపల్లి రఘునాథస్వామి ఆలయంతో పాటు పలు గ్రామాల్లో దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

బాబా ఆలయంలో విశేష పూజలు



విశేష అలంకారంలో బాబా

సింగన్నగూడెం (ఆగిరిపల్లి), న్యూస్‌టుడే : స్థానిక సింగన్నగూడెంలోని సాయి బాబా ఆలయంలో సోమవారం విశేష పూజలు చేశారు. ఆదివారం సాయంత్రం నుంచి 24 గంటల పాటు ఏకనామం, విశేష అభిషేకం, అలంకారం చేశారు. ఆగిరిపల్లికి చెందిన వీరమాచినేని ఉమా మహేశ్వరావు(చంటి) కుటుంభ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు. అర్చకులు డి.లక్ష్మీనరసింహ మూర్తి పూజలు చేయించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ



పీఆర్టీయూ కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నూజివీడురూరల్, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం పురస్కరించుకుని పీఆర్టీయూ నాయకులు ఎమ్మెల్యే ఎంవీ. ప్రతాప అప్పారావును కలసి శుభాకాంక్షలు తెలిపారు. పీఆర్టీయూ జిల్లా డైనందిని, కాలమానిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజానికి దిక్సూచి లాంటివారు గురువులని తెలిపారు. ఉపాధ్యాయులందరూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీబీ.రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శులు భీమూ నాయక్, సునీల్‌కుమార్, కార్యకర్తలు ఈశ్వరరావు, కరీం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు

గురుకుల పాఠశాలల సెలవుల్లో మార్పులు

ముసునూరు : స్థానిక బాలికల గురుకుల పాఠశాలకు సంక్రాంతి సెలవులను జన్మభూమి కార్యక్రమం సందర్భంగా మార్పు చేయాల్సి వచ్చిందని పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీకుమారి తెలిపారు. వాస్తవానికి ఈ నెల 6 నుంచి సెలవులు ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ వాటిని 12వ తేదీ నుంచి ఇస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను 11వ తేదీ నుంచే ఇళ్లకు పంపిస్తామని ఆమె వెల్లడించారు.

పందేలకు రంగం సిద్ధం?

జనార్ధనవరంలో 'బరి' ఖాయం?



చాట్రాయి, న్యూస్‌టుడే : సంక్రాంతి సంబరాలకు 'కోడి' పందేలు తోడైతే ఇక ఎక్కడ చూసినా కోలాహలమే. న్యాయస్థానాలు ఎలా స్పందించినా.. పాలకులు మాత్రం పందెపు రాయుళ్లకు ఊరట కల్పించేలా ముందస్తు జెండా ఊపారు. అనధికార ఆదేశాలు ఇవ్వడంతో పల్లెలు సన్నాహాలు మొదలయ్యాయి. వీటికి పేరుగాంచిన నూజివీడు డివిజన్‌లో పుంజులను సిద్ధ చేస్తున్నారు. అంతర్ రాష్ట్ర పోటీలకు జనార్ధనవరంలో బరిని సిద్ధం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆసక్తిగల వారికి తెలియజేస్తున్నారు. ఏటా సంక్రాంతికి రెండు మూడు రోజుల ముందు వరకు అనుమతులపై సందేహాలు ఉంటున్నాయి. ఈ ఏడాది మూడు రోజులు అనుమతి రావడంతో.. ఇది తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలని ముఖ్యనేతలను కోరుతున్నారు. అనుమతి కోసం 'సర్దుబాట్లు' చేయాల్సి ఉందని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

పుంజులకు డిమాండ్? పందేల నిర్వహణకు పచ్చా జెండా ఊపడంతో కోడి పుంజులకు డిమాండ్ పెరుగుతోంది. అన్ని గ్రామాల్లో స్థానిక నేతలు ఉత్సాహం చూపుతున్నారు. ఒక్కో దానికి రెండు మూడు వేల నుంచి రూ.30 వేలు వరకు ఖర్చు చేసేందుకు మొగ్గ చూపడం విశేషం. గ్రామాల్లో నిర్వహించే పోటీలను కూర పందేలుగా పిలుస్తుంటారు. ముందస్తు అనుమతులు రావడంతో అప్పుడే కోలాహలం మొదలైంది.

★ ముసునూరులో అవగాహన కార్యక్రమం నిర్వహించిన రెండో రోజునే కోడి పందేలు వేయడానికి నిర్వాహకులు సాహసించారు. సమాచారం అందుకున్న ఎస్సై శివన్నారాయణ తన సిబ్బందితో వెళ్లి అడ్డుకున్నారు. మండలంలోని ఇతర ప్రాంతాల్లో కూడా గుట్టు చప్పుడు కాకుండా పందేలు వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో నిర్వాహకులను పోలీసులు అదుపులోకి తీసుకుని తహసీల్దారుకు బైండోవరు చేసేవారు. సంక్రాంతి పండుగకు అనుమతి ఇస్తారనే ప్రచారం సాగుతోంది. కాగా పల్లెల్లో గొలుసు దుకాణాలు లేవు అని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతూనే ఉన్నారు. ఓ వైపు కేసులు పెడుతున్నా మరోవైపు దుకాణాలు నడుస్తూనే ఉన్నాయి.

బెల్టు ఊడదు... పందేలు ఆగవు

ముసునూరు(నూజివీడు), న్యూస్‌టుడే : కోడిపందేలు, జూదం వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇటీవలే డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముసునూరు పోలీసులు భారీ అవగాహనా ప్రదర్శనలో హెచ్చరించారు. మరోవైపు ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం అక్రమ విక్రయాలపై దాడులు చేసి అరెస్టులు చేస్తున్నామని ప్రకటిస్తూనే ఉన్నారు. కానీ ఇటు పోలీస్ హెచ్చరికలు, అటు ఎక్సైజు దాడులు వల్ల ఫలితం కనిపించడం లేదు. దుకాణాలు కొనసాగుతున్నాయి. కోడి పందేలకు బరులు సిద్ధమవుతున్నాయి.


కోడి కాలికి కత్తి కడుతున్న నిర్వాహకులు

విద్యార్థులకు రాత పుస్తకాల అందజేత


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్‌ల ప్రతినిధులు

నూజివీడురూరల్, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం పురస్కరించుకుని సత్యసాయి బాలల పాఠశాల విద్యార్థులకు నూజివీడు వాసవీ క్లబ్స్ ఆధ్వర్యంలో సోమవారం రాత పుస్తకాలు, స్వీట్లు పంచిపెట్టారు. పాఠశాల అధ్యక్షుడు పేర్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తోడ్పాటు ఇవ్వడం అభినందనీయం అన్నారు. వాసవి యువతరంగ్ అధ్యక్షుడు మిర్యాల వినయ్ హర్ష, కార్యదర్శి కందుల వినోద్, కోశాధికారి చిన్నం గణేష్ నాగఅఖిల్, వాసవీ క్లబ్ అధ్యక్షుడు మల్లూరి దుర్గా ప్రసాద్, కార్యదర్శి అత్తులూరి చంద్రశేఖర్, కోశాధికారి ఉటుకూరి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుక్కులూరు,(నూజివీడురూరల్): తుక్కులూరు జేబీఎల్ హోంలో వృద్ధుల సమక్షంలో నియోజకవర్గ తెదేపా నాయకుడు నూతక్కి వేణుగోపాలరావు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కోకు కోశారు. పండ్లు పంచారు.

నేడు, రేపు హుండీల లెక్కింపు

నూజివీడురూరల్, న్యూస్‌టుడే : పట్టణంలోని దేవాదాయశాఖ పరిధిలో ఉన్న వివిధ ఆలయాల్లో హుండీల లెక్కింపు నిర్వహిస్తున్నట్లు నూజివీడు దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి జోగి రాంబాబు తెలిపారు. 2వ తేదీ ఉదయం దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయం, దాసాంజనేయ దేవస్థానం, మధ్యాహ్నం వెంకటాచలస్వామి దేవస్థానం, 3న కోట మహిషాసురమర్ధని ఆలయాల్లో హుండీలల్లో కానుకల లెక్కింపు ఉంటుంది.

'జన్మభూమి'ని విజయవంతం చేయండి

నూజివీడురూరల్, న్యూస్‌టుడే : ఈ నెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జన్మభూమి కార్యక్రమాన్ని తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు విజయవంతం చేయాలని తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి రమేష్ కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.

కానుకలను సక్రమంగా అందించండి

తుక్కులూరు,(నూజివీడురూరల్), న్యూస్‌టుడే : చంద్రన్న కానుకలను నిత్యావసర సరకుల డీలర్లు సక్రమంగా పంపిణీ చేయాలని ఎంపీపీ టి.శ్రీనివాసరావు కోరారు. సోమవారం నూజివీడు మండలంలోని తుక్కులూరులో ఏర్పాటు చేసిన నూతన పౌరసరఫరాల శాఖ దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. సర్పంచి ఎస్‌కే.నాగూర్‌బీ, ఎంపీటీసీ టి.పద్మ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరావు, టి.బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు సి.హెచ్.ఉమామహేశ్వరావు అన్నారు. స్థానిక నూగొండపల్లి రోడ్డులోని వేదపాఠశాల వద్ద నూతన చౌక ధరల దుకాణం-3ను సోమవారం ఆయన ప్రారంభించారు. లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై ఎం.లక్ష్మణ్, వీఆర్వో ప్రసాద్, డీలర్ ఉలాస వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.


దుకాణాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దారు ఉమామహేశ్వరావు

ముగిసిన నాటిక, నృత్య పోటీలు


సన్మానం పొందిన ప్రముఖులు

నూజివీడు, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా స్థానిక సత్య, నృత్య, సంగీత అకాడమీ, మానవతా ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన ఆట, పాట, నృత్య, నాటిక పోటీలు ఆదివారంతో ముగిశాయి. సోమవారం రాత్రి స్థానిక అమర్‌భవన్‌లో బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. పాటలు, నృత్య కార్యక్రమాలు అలరించాయి. ఆర్టీసీ ప్రసాద్ పాటలు పాడి అలరించారు. విద్యార్థులు పాటలు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పీజీ కేంద్ర ప్రత్యేక అధికారి మండవ వెంకట బసవేశ్వరరావు, త్రివిధ విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్, వీణల తయారీదారుడు మహబూబ్, యోగా విద్యార్థిని తల్లాప్రగడ సాయిప్రసన్న లక్ష్మి, అభ్యుదయ కవులు శిఖా ఆకాష్, ఏకేడీ ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సత్యనృత్య, సంగీత కళాశాల ప్రధానాచార్యుడు వేంపాటి మోహన్, మానవత ట్రస్ట్ అధినేత ఎన్‌బీ ఇబ్రహీం, కూచిపూడి నృత్యకళాకారిణి ఉన్మీల, విశ్రాంత విద్యాశాఖాధికారి గోవిందరావు, చందక రామ్మోహనరావు, ఇంకా పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ


కాలమానిని, డైరీ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రామకోటమ్మ

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎస్టీయూ కాలమానిని, డైరీని ఎంపీపీ లింగవరపు రామకోటమ్మ ఆవిష్కరించారు. అనంతరం ఎస్టీయూ నాయకులు తహసీల్దారు సి.హెచ్.ఉమామహేశ్వరావు, ఎంపీడీవో గౌసియాబేగం, ఎస్సై ఎం.లక్ష్మణ్‌లను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్రకార్యదర్శి సిహెచ్.సురేష్‌కుమార్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ తాడి నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ హక్, మండల గౌరవాధ్యక్షుడు జి.మురళీకృష్ణ, అధ్యక్షులు బి.పరశురామ్, ప్రధానకార్యదర్శి ఎ.వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ జోన్‌లో రాణింపు

నూజివీడురూరల్, న్యూస్‌టుడే : ఇటీవల అవనిగడ్డలో నిర్వహించిన గ్రిగ్ మెమోరియల్ సెంట్రల్ జోన్ బాలికల ఆటల పోటీల్లో నూజివీడు త్రివిధ పాఠశాల విద్యార్థినులు ప్రతిభచాటారని పాఠశాల కరస్పాండెంటు సబ్బినేని శ్రీనివాసరావు సోమవారం విలేకర్లకు తెలిపారు. సీనియర్ బాలికల చెస్ విభాగంలో టి.మానస(9వ తరగతి) ప్రథమ స్థానం సాధించింది. సీనియర్ బాలికల షటిల్ విభాగంలో మిర్యాల సాహితి, టి.మానస జోడి ప్రథమ స్థానంలో నిలిచినట్లు వెల్లడించారు. సోమవారం నూతన సంవత్సరం రోజున కరస్పాండెంటు, సహచర విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిభచాటిన విద్యార్థినులను అభినందించారు.


సాహిత్య, మానస



పామర్రు: టమాట 10, వంగ: 18, బెండ: 22, మిర్చి 20, కాకర 20, బీర 26, క్యాలీఫ్లవర్ 13, క్యాబేజి 14, క్యారెట్ 42, డొండ 15, బంగాళదుంప 14, ఉల్లిపాయలు 39, గోరుచిక్కుడు 20, దోస 18, సొర 09, పొట్ల 10, అరటి 06, చామదుంప 42, మునగ 09 ఆకుకూరలు కట్ట రూ.2.00, కంద 24, బీట్‌రూట్ 24, కీరదోస 14, క్యాప్సికం 42, చిలగడదుంప 22, నిమ్మడజను 10, కొత్తిమీర కట్ట 06, పుదీనా కట్ట 05, ముల్లంగి 06, మామిడి 08, గుడ్డు 3.75 , అల్లం 38, వెల్లుల్లి 48గా ఉన్నాయి.

పామర్రు

నేడు వైద్యులు విధుల బహిష్కరణ

గుడివాడ, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేసి నేషనల్ మెడికల్ కమిషన్‌ను అమల్లోకి తెచ్చేందుకు మంగళవారం పార్లమెంటులో చర్చించనున్నందున నిరసనగా ఐఎంఏ పరిధిలోని వైద్యశాలలు బ్లాక్‌డేను పాటిస్తున్నట్లు ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సోమూరి రాజా, డాక్టర్ రోజాలు తెలిపారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్యశాలల ఓపీని నిలుపుదల చేయనున్నట్లు చెప్పారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న సర్పంచి సత్యనారాయణ

యలమర్రు (పెదపారుపూడి), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సూరపనేని వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. యలమర్రులో నూతన చౌకధరల దుకాణాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు వాకా నాగలక్ష్మీభవాని, ఏఎంసీ డైరెక్టరు సుంకర కుటుంబరావు, తెదేపా గ్రామ అధ్యక్షుడు నగోళ్ల శ్రీనివాసరావు, కుదరవల్లి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యేనా?

నేటి నుంచి జన్మభూమి గ్రామసభలు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మండలంలో జనవరి 2వ తేది నుంచి గ్రామాల్లో 5వ విడత 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గతంలో జరిగిన 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో ప్రజలు రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహనిర్మాణం, నివేశనస్థలాలు తదితర సమస్యలపై అధికారులకు అర్జీలు అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎక్కువ మంది లబ్ధిదారులకు నివేశన స్థలాల కోసం అర్జీలు అందజేసి స్థలాల కోసం ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కొంత మందికి ఇళ్లపట్టాలు ఇచ్చినా వివాదాల నేపథ్యంలో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

★ మండలంలో నూతన రేషన్ కార్డుల కోసం 410 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 80 మంది అర్జీలు తిరస్కరించారు. మిగిలిన 310 మందికి 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నట్లు తహశీల్దారు భద్రు తెలిపారు. నూతన రేషన్ కార్డుల ఎంపికకు ప్రభుత్వం ఏర్పాటు చేసి సిక్స్‌స్టెప్స్ సిస్టమ్‌లో అన్హరుల కార్డులను సాఫ్ట్‌వేర్ నిలివేస్తుందన్నారు. నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేరు ఇతర కార్డుల్లో ఉన్నా మంజూరు కాదన్నారు.

★ నియోజకవర్గానికి రెండు వేల పింఛన్ల మంజూరు కాగా తోట్లవల్లూరు మండలానికి సుమారు 400 పింఛన్లు వచ్చు అవకాశం ఉన్నట్లు ఎంపీడీఓ పద్మసుధ తెలిపారు. మండలంలోని వల్లూరుపాలెం గ్రామానికి చెందిన బెల్లి రామలింగయ్య నూతన పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారు. తనకు 67 ఏళ్లని పనిచేసుకోలేని స్థితిలో ఉన్నానని, ఈ సారైనా తనకు ప్రజాప్రతినిధులు, అధికారులు పింఛను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



తోట్లవల్లూరులో అర్జీలు ఇచ్చేందుకు బారులు తీరిన మహిళలు (పాతచిత్రం)

గ్రామసభల తేదీలివే..

2న యాకమూరు, గరికపర్రు, 3న కుమ్మమూరు, కనకవల్లి, పెనమకూరు, 4న పాములలంక, భద్రిరాజుపాలెం, 5న చాగంటిపాడు, దేవరపల్లి, 6న బొడ్డపాడు, చినపులిపాక, రొయ్యూరు, 8న తోట్లవల్లూరు, వల్లూరుపాలెం, 9న ఐలూరు, గుర్విందపల్లి గ్రామాల్లో ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద సభలు జరుగుతాయని ఎంపీడీవో పద్మసుధ తెలిపారు.

కాలమానిని ఆవిష్కరణ



పరిశ దిలీప్‌కుమార్ ఛారిటబుల్ ట్రస్టు కాలమానిని ఆవిష్కరిస్తున్న ట్రస్టు సభ్యులు

పామర్రు, న్యూస్‌టుడే : స్థానిక పరిశ దిలీప్‌కుమార్ ఛారిటబుల్ ట్రస్టు ముద్రించిన కాలమానినిని సోమవారం ట్రస్టు వ్యవస్థాపకాధ్యక్షుడు పరిశ నాంచారయ్య సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్టు గౌరవాధ్యక్షుడు పరిశ వెంకటరత్నం, సత్యవతి, వెంకట రత్నమాలతి, సాయిశిరీష, భాస్కరరావు, లక్ష్మీనాగశైలజ, తదితరులు పాల్గొన్నారు.

దివ్యదర్శనం పర్యటనకు దరఖాస్తులు

పమిడిముక్కల, న్యూస్‌టుడే : రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ దివ్యదర్శనం పేరిట ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లోని పేదవారు వివిధ దేవాలయాలను ఉచితంగా దర్శించుకునే పథకం ఏర్పాటు చేసినట్లు మంటాడ, పమిడిముక్కల గ్రూప్ టెంపుల్స్ ఈఓలు సుబ్బారావు, వెంకటేశ్వరరావులు తెలిపారు. 18 నుంచి 70 ఏళ్ల వయస్సు ఉన్న వారు అర్హులు. యాత్రకు ప్రతి కుటుంబం నుంచి ఐదుగురు సభ్యులు వచ్చేందుకు అనుమతిస్తారన్నారు. ఈ నెల 10 నుంచి 14 వరకు ఐదు రోజులపాటు ప్రయాణం సాగుతుంది. సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, తిరుచానూరు పద్మావతి అమ్మవారు, ఒంటిమిట్ట కోదండస్వామి, త్రిపురాంతకం శ్రీ త్రిపురాంతకేశ్వరుడు, శ్రీకాళహస్తి శ్రీ కాళహస్తీశ్వరస్వామి, తిరుమల వెంకటేశ్వరస్వామి, శ్రీశైలం మల్లికార్జునస్వామి, విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయాల్లో ఉచిత దైవదర్శనం కల్పిస్తారన్నారు. ఆసక్తి ఉన్న వారు తమ దరఖాస్తులను సంబంధిత పంచాయతీ కార్యాలయంలోగాని, తహశీల్దారు కార్యాలయంలో గానీ అందజేయాలన్నారు. ఇతర సమాచారం కోసం ఎన్‌వి సుబ్బారావు 9491732163, జె.వెంకటేశ్వరరావు 9705608820 చరవాణి నంబర్లలో సంప్రదించాలన్నారు.

విజయదశమి నాటికి సంజీవని ఆస్పత్రి సిద్ధం

కూచిభొట్ల ఆనంద్

కూచిపూడి, న్యూస్‌టుడే: ఈ ఏడాది విజయదశమి నాటికి సిలికానాంధ్ర సంజీవని మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రిని ప్రారంభించేందుకు పనులు చేస్తున్నట్లు సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూచిభొట్ల ఆనంద్ పేర్కొన్నారు. మొవ్వ మండలం కూచిపూడి సిలికానాంధ్ర సంజీవని వైద్యశాల ఆవరణలో సోమవారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే జయహో సంజీవని అంటూ నినాదాలతో కేక్‌ను కోయించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ తొండెపు హనుమంతరావు, మాజీ సర్పంచులు వైకేడీ.ప్రసాదరావు, పెనుమూడి కాశీవిశ్వనాథం, డాక్టర్ గొట్టిపాటి రామకృష్ణారావు, మొవ్వ పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పిన్నమనేని భీమశంకరరావు, నాట్యాచార్యులు డాక్టర్ వేదాంతం రాధేశ్యామ్, హెచ్‌ఎం కొల్లి సత్యజగదీశ్వరరావు, సిలికానాంధ్ర పూర్వ అధ్యక్షుడు విజయసారథి, తొండెపు రామారావు, బీసీ నాయకులు గొరిపర్తి వెంకటరమణమూర్తియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

★ పెదపూడికి చెందిన మిఠాయి దుకాణం నిర్వాహకుడు శ్రీకాకుళపు నరసింహారావు ఆసుపత్రి అభివృద్ధికి ₹ లక్ష సాయం అందించారు. విశ్రాంత ఉపాధ్యాయులు పాగోలు రమేష్‌భాబు ₹ 10 వేలు, పెడసనగల్లుకు చెందిన రాజులపాటి సాంబశివరావు ₹ 10 వేలు చొప్పున సాయం అందించారు. ఇప్పటి వరకు ₹ 5 లక్షలు అందించిన పెదపూడికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గొరుముచ్చు వెంకటేశ్వరరావును సిలికానాంధ్ర కుటుంబం సత్కరించారు. ఆస్పత్రి కమిటీ సభ్యులు పామర్తి శివకుమార్, దోనేపూడి శివరామయ్య, బెల్లంకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న ఆనంద్, తదితరులు

జమీగొల్వేపల్లిలో తాగునీటి ప్లాంట్ ప్రారంభం

జమీగొల్వేపల్లి(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే : మండలంలోని జమీగొల్వేపల్లిలో సోమవారం తాగునీటి ప్లాంటుని గుడివాడ విశ్వభారతి విద్యా సంస్థల అధినేత పొట్లూరి శ్రీమన్నారాయణ దాతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లి వెంకటేశ్వరరావు దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు కొల్లి రాఘవేంద్రరావు వితరణతో ఈ ప్లాంటుని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వల్లభనేని రాజేంద్రబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు లింగమనేని సూర్యనారాయణ, మాజీ సర్పంచి పొట్లూరి వెంకటేశ్వరరావు, నలజాల ప్రసాద్, తెదేపా గ్రామ అధ్యక్షుడు వై.అరవిందబాబు, తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి ప్లాంటును ప్రారంభిస్తున్న విశ్వభారతి విద్యా సంస్థల అధినేత శ్రీమన్నారాయణ

అథ్లెటిక్స్‌లో విద్యార్థినుల ప్రతిభ



ప్రతిభ చాటిన బాలికలతో ఉపాధ్యాయులు

పామర్రు, న్యూస్‌టుడే : గత నెల 29, 30, 31 తేదీల్లో అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన బాలికల సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్‌లో పోటీల్లో జూనియర్ విభాగంలో కంచర్ల రామారావు జడ్పీ పాఠశాల క్రీడాకారిణులు ప్రతిభ చాటి ఓవరల్ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్నారని ప్రధానోపాధ్యాయురాలు ఎస్.పద్మజ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి.హెచ్.శోభారాణి డిస్కస్ త్రోలో ప్రథమ, షాట్‌పుట్‌లో ద్వితీయ, జె.తర్నకుమారి షాట్‌పుట్‌లో ప్రథమ, డిస్కస్‌త్రోలో ద్వితీయ సాధించారన్నారు. పి.సుధారాణి జావెలెన్ త్రోలో ప్రథమ, షాట్‌పుట్‌లో తృతీయస్థానం సాధించిందిదన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలితోపాటు పీడీ జవహర్‌బాబు, వ్యాయామోపాధ్యాయుడు మురళీలు విద్యార్థినులను అభినందించారు.

రాతబలల్లు లేకుండా పరీక్షలు

అంగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని అంగలూరు జిల్లా విద్యా శిక్షణ సంస్థ(డైట్)లో నిర్వహిస్తున్న ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసేందుకు విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక్కడ అంగలూరు ప్రభుత్వ డైట్ విద్యార్థులతో పాటు, గుడివాడ, ముదినేపల్లి ప్రైవేటు డైట్ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాస్తున్నారు. మొత్తం 194 మంది విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాస్తుండగా రాతబల్లలు లేకపోవడంతో చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్లాస్టిక్ కుర్చీలు వేశారు. ఈ కుర్చీల్లో కూర్చుని పరీక్ష రాసేందుకు విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. దీనిపై ప్రిన్సిపల్ ఆర్‌జేడీ.రాజు మాట్లాడుతూ మూడు కళాశాలల విద్యార్థుల రావడంతో బల్లలు చాలలేదని వివరించారు.

పామర్రు

అన్నదానానికి ₹ 18,516 వితరణ

గుడివాడ, న్యూస్‌టుడే : శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన పథకానికి ధనలక్ష్మి పుస్తక దుకాణం అధినేత వెన్నిగళ్ల శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి దంపతులు తమ కుమార్తె ధనలక్ష్మి పేరుతో ₹ 18,516లు విరాళం ప్రకటించారు. సోమవారం ఆలయధర్మకర్తల కమిటీ ఛైర్మన్ కామినేని బాబూరాజేంద్రప్రసాద్, ఈవో యార్లగడ్డ వాసులకు సంబంధింత మొత్తానికి చెక్ అందజేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



పామర్రు: కేక్ కోస్తున్న ఎంపీపీ ఉష



వైకాపా కార్యాలయంలో కేక్ కోస్తున్న అనిల్‌కుమార్



పెదపూడి బేతేల్ చర్చిలో సన్మానం అందుకుంటున్న అనిల్‌కుమార్, వీరేంద్ర, ప్రభాకరరావులు

పామర్రు బృందం, న్యూస్‌టుడే: పామర్రు నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలు చోట్ల ఎంపీపీలు కేకులు కోసి పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో వేడుకలు జరిగాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. చర్చిల్లో ప్రార్థనలు జరిగాయి. పామర్రులోని వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి కైలే అనిల్ కుమార్ కేక్ కోశారు.



పమిడిముక్కల: ప్రత్యేకాధికారికి శుభాకాంక్షలు చెబుతున్న పంచాయతీరాజ్ సిబ్బంది



పెదపారుపూడిలో ఎంపీపీకి విజయలక్ష్మికి అభినందనలు తెలుపుతున్న ఎంపీడీవో, సిబ్బంది



తోట్లవల్లూరు: బాప్టిస్టు చర్చిలో కేకు కోస్తున్న వీరంకి గురుమూర్తి, పాస్టర్ రాజారత్నం



అర్ధరాత్రి కేకు కోస్తున్న విద్యార్థులు, ప్రజలు



పెదపారుపూడిలో ఎంఈవోకి అభినందనలు తెలుపుతున్న యూటీఎఫ్ ప్రతినిధులు



తోట్లవల్లూరు: కేకు కోస్తున్న జడ్పీటీసీ పద్మావతి, ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి తదితరులు



తోట్లవల్లూరులో తహశీల్దార్ భద్రుకు శుభాకాంక్షలు చెబుతున్న రెవెన్యూ సిబ్బంది, డీలర్లు



మొవ్వలో కేక్ కోస్తున్న ఎంపీపీ మంగమ్మ

గ్రామ సభల నిర్వహణలో అప్రమత్తంగా ఉండండి



మాట్లాడుతున్న పెంటోజీరావు

పమిడిముక్కల, న్యూస్‌టుడే : ఐదో విడత జన్మభూమి మా ఊరు గ్రామ సభల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు ఇతర శాఖల అధికారులందరూ అప్రమత్తంగా వ్యవహరించాలని, సమయ పాలన కచ్చితంగా పాటించాలని మండల ప్రత్యేక అధికారి పెంటోజి రావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామసభలకు విద్యార్థులను తీసుకురావడం, ఆటల పోటీలు నిర్వహించి విజేతల జాబితాలు రూపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఎంపీడీఓ ఎస్. విద్యాధరి కోరారు. ఎంఈఓ కె. వెంకటేశ్వరరావు, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

పూల మొక్కలతో శుభాకాంక్షలు



మొక్కలు నాటుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆవరణలో సోమవారం పూల మొక్కలు నాటారు. విద్యార్థులు పూలబొకెలకు బదులుగా పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపల్ జీఎస్ఆర్‌వి. ప్రసాద్, అధ్యాపకులు టి. శ్రీనివాసరావు, ఎంవి. గంగాధర్, పి. రాజకుమార్, జి. స్వర్ణకుమారి, జి. శ్రీనివాసరావు, బీవీ ప్రభాకర్‌ల విద్యార్థులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామికి విశేష పూజలు



అభయాంజనేయస్వామికి 108 వడమాలలు, పూలమాలలతో అలంకరణ

పెదముత్తేవి(కూచిపూడి), న్యూస్‌టుడే : పెదముత్తేవి శ్రీకృష్ణాశ్రమంలో అభయాంజనేయ స్వామికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ముముక్షుజన మహాపీఠాధ్యక్షులు ముత్తేవి సీతారామ్‌గురుదేవుల ఆధ్వర్యంలో స్వామివారికి 108 వడలమాలలు, 108 పూలమాలలతో అలంకరించారు. 108 సార్లు హనుమాన్‌ఛాలీసా పారాయణాన్ని నిర్వహించారు. ఆశ్రమ కార్యదర్శి తుర్లపాటి రాధాకృష్ణ, అర్చకులు, గౌరకృష్ణలు పాల్గొన్నారు.

‘జన్మభూమి’కి రావాలంటూ ఆహ్వానం



బొట్టు పెట్టి జన్మభూమికి రావాలని మహిళను ఆహ్వానిస్తున్న మండల సమాఖ్య కార్యదర్శి వరలక్ష్మి

పామర్రు, న్యూస్‌టుడే : ఆత్మ గౌరవ దీక్షలో భాగంగా పామర్రు మండలంలో మంగళవారం నిర్వహించే జన్మభూమి-మన ఊరు కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని మండల సమాఖ్య కార్యదర్శి వరలక్ష్మి, సభ్యులతో కలిసి సోమవారం ఇంటింటికి వెళ్లి ముత్తయిదువులకు బొట్టుపెట్టి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జన్మభూమిలో నిర్వహించే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

కురుమద్దాలి(గ్రామీణ పామర్రు), : ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మండలంలోని కురుమద్దాలిలో సోమవారం మరుగుదొడ్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు, చిన్నారులకు లక్కీడిప్ నిర్వహించారు. సర్పంచి కొసరాజు స్వప్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎం. పార్వతి, వీర్ల నరసింహారావు, బి. రాణిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. జన్మభూమి కమిటీ సభ్యులు కనకమేడల వెంకటేశ్వరరావు చిలికి లక్ష్మి, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



లక్కీడిప్ తీస్తున్న చిన్నారులు, పక్కన సర్పంచి స్వప్న

కొమరవోలు(గ్రామీణపామర్రు), న్యూస్‌టుడే : జన్మభూమి గ్రామసభలకు హాజరు కావాలని మండలంలోని కొమరవోలులో జడ్పీటీసీ సభ్యురాలు పొట్లూరి శశికి వీవో అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, వెలుగుమిత్ర శివలీల, సభ్యులు బొట్టు పెట్టి సోమవారం ఆహ్వానించారు. వెలుగు ఏపీఎం కేవీవసంతరావు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు పొట్లూరి కృష్ణబాబు, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న మహిళలు

పద్దారాయుడుతోట, కాజ(కూచిపూడి), న్యూస్‌టుడే : ఆత్మగౌరవ దీక్షలో భాగంగా సోమవారం మహిళలకు బొట్టు పెట్టి మంగళవారం నుంచి నిర్వహించే జన్మభూమి గ్రామసభలకు ఆహ్వానం పలికారు. పద్దారాయుడుతోటలో సర్పంచి బత్తిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, కాజలో పంచాయతీ కార్యదర్శి ఎం. సూర్యమూర్తి, పెద్దలు మంద శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో మహిళలకు బొట్టుపెట్టారు. మరుగుదొడ్లు వినియోగిస్తున్న వారికి లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసి బహుమతులు అందించారు.



కొమరవోలులో జడ్పీటీసీ సభ్యురాలికి బొట్టు పెడుతున్న రాజ్యలక్ష్మి,

పెనమలూరు

‘ట్రిపుల్ తలాక్‌పై చట్టపర దాడి’

గంగూరు (పెనమలూరు): కేంద్రం ముస్లిం మైనార్టీల సంప్రదాయ హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని ఆ సంఘం అధ్యక్షుడు ఎండీ ఫిజా సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. మోదీ ప్రభుత్వం ట్రిపుల్ తలాక్ బిల్లుని లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదించి ముస్లింలపై వివక్ష చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు.

సైకిల్‌పై శబరిమలై యాత్ర

వీరవల్లిమోఖాసా (ఉయ్యూరు), న్యూస్‌టుడే: మండలంలోని కడవకొల్లు పంచాయతీ వీరవల్లి మోఖాసాకు చెందిన మాదివాడ నాగరాజు సోమవారం సైకిల్‌పై శబరిమలై యాత్ర చేపట్టారు. గ్రామంలోని అయ్యప్ప భక్తులు ఆయనకు వీడ్కోలు పలికారు. గతేడాది కూడా ఆయన సైకిల్‌పైనే శబరిమలైకు వెళ్లిన విషయం తెలిసిందే.

మాజీ సర్పంచి జయంతిన సేవ



పార్టీలో చేరిన యువకులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రసాద్

గంగూరు (పెనమలూరు): మండలంలోని గంగూరు గ్రామ మాజీ సర్పంచి రిజ్వాన్‌బాషా జయంతిని పురస్కరించుకొని సోమవారం తెదేపా గ్రామ నాయకుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ప్యారీలతీఫ్, గ్రామ నాయకులు ఇర్ఫాన్‌పాషా, అబ్దుల్ గౌస్ పేద మహిళలకు చీరెలు, పురుషులకు నూతన వస్త్రాలు, దుప్పట్లు అందించారు. అంతకుముందు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ రిజ్వాన్ పాషా చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆయన సమక్షంలో పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

వరి పైరుకు నిప్పు- చెరకు తోటకు ముప్పు



వరి పైరు నుంచి చెరకు తోటవైపు వ్యాపిస్తున్న మంటలు

పెనమలూరు: పంట కోసిన వరి పైర్లను తగులబెట్టవద్దంటూ అధికారులు ఎంత అవగాహన కల్పిస్తున్నా అన్నదాతలు మానడం లేదు. దీనివల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. పెనమలూరులో ఓ రైతు తాను సాగుచేసిన వరిపైరు గడ్డిని తగులబెట్టడంతో ఆ మంటలు సమీపంలోని చెరకు తోటకు వ్యాపించి కాలిపోయిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. దీనివల్ల చెరకు తోటను సాగుచేస్తున్న కౌలు రైతుకు నష్టం వాటిల్లింది. పెనమలూరు-తాడిగడప నడుమనున్న పంట పొలాల్లో ఈ సంఘటన జరిగింది. బాధిత చెరకు రైతు ముసునూరి కృష్ణమోహన్ తనకు రూ.3 లక్షల నష్టం వాటిల్లిందని వాపోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తెచ్చారు.

విశ్రాంత ఇంజినీర్ల సంఘం డైరీ ఆవిష్కరణ

పెనమలూరు: ది రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం డైరీ ఆవిష్కరణ జరిగింది. ముఖ్యఅతిథిగా స్వచ్ఛాంధ్రమిషన్ ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ సీఎల్ వెంకట్రావు హాజరై మాట్లాడారు. విశ్రాంత ఇంజనీర్ల సేవలు, సూచనలు, సలహాలు రాజధాని అమరావతికి అవసరమవుతాయని చెప్పారు. సంఘం అధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమరావతి, రాష్ట్రాభివృద్ధికి తమవంతు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం తరపున ఆరుగురు పేద మహిళలకు కుట్టుమిషన్లు, నలుగురికి గ్రైండర్లు, దుప్పట్లు, పేద విద్యార్థులకు రూ.లక్ష ప్రోత్సాహక నగదు పంపిణీ చేశారు.

నేటినుంచి జన్మభూమి గ్రామసభలు

ఉయ్యూరు : మండలంలోని పెదఓగిరాల గ్రామం నుంచి మంగళవారం జన్మభూమి ప్రారంభమవుతుందని ఎంపీడీవో ఝాన్సీరాణి తెలిపారు. 2న ఉదయం పెద ఓగిరాల, 3న చిన ఓగిరాల, 4న ఆకునూరు, 5న గండిగుంట, 6న కాటూరు, 8న ఉదయం బోళ్లపాడు, మధ్యాహ్నం కడవకొల్లు, 9న కలవపాముల, 10న ముదునూరు, 11న ఉదయం జబర్లపూడి, 11 గంటలకు సాయిపురంలో జన్మభూని గ్రామసభలుంటాయని ఆమె వెల్లడించారు.



కానూరు: కేకు కోస్తున్న రవికిరణ్, లతీఫ్, వెంకటేశ్వరరావు తదితరులు



పెనమలూరు: వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు

నూతన సంవత్సరానికి స్వాగతం

- తెదేపా ఆధ్వర్యంలో వేడుకలు
- కిటకిటలాడిన దేవాలయాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గం వ్యాప్తంగా సోమవారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం కొత్త దుస్తులు ధరించి ఆలయాలకు వెళ్లారు. స్నేహితులు, బంధువులకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెదేపా ఆధ్వర్యంలో పోరంకిలోని ఎమ్మెల్యే బోడేప్రసాద్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎమ్మెల్యే ప్రసాద్ కేకు కోసి వారికి పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని, వచ్చే ఎన్నికలో ఘన విజయం అందుకునే దిశగా అంకిత భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కోయఆనంద్, వెలగపూడి శంకరబాబు, అనుమోలు ప్రభాకరరావు, తోటకూర సుబ్బారావు, మారుపూడి ధనకోటేశ్వరరావు, మంచినేని పరమేష్, వేమూరి స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

కానూరు, న్యూస్‌టుడే: దుర్గగుడి పాలకమండలి సభ్యులు, తెదేపా సీనియర్ నాయకుడు వెలగపూడి శంకరబాబు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం నగరంలో జరిగిన కార్యక్రమంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు చెప్పారు.

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా సోమవారం కొత్త ఏడాది వేడుకలను జరుపుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రముఖుల నివాసాలకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పలూరు పీహెచ్‌సీలో ఆసుపత్రి అధ్యక్షుడు పడవల మధుసూదనరావు సిబ్బందితో కలిసి కేకు కోశారు. సీహెచ్‌సీ అధ్యక్షుడు యలమంచిలి కిషోర్‌బాబు అతిథిగా దస్తావేజు లేఖరులు వేడుకను జరుపుకున్నారు. ఏపీఎన్జీవో కంకిపాడు యూనిట్ ప్రతినిధుల తుమ్మలపల్లి కార్యాలయంలో మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఈ ఏడాది ప్రజలందరికీ మంచి జరగాలని ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆయన సోమవారం తన స్వగృహంలో కేకు కోసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. నగర పంచాయతీ ఛైర్మన్ జె.పూర్ణచంద్రరావు, జడ్పీటీసీ మోహనరాజు, ఎంపీపీ గంగారత్నం, కేసీపీ సీవోవో జి.వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు పిచ్చిరెడ్డి, అంజిబాబు, తెదేపా మండల అధ్యక్షులు వి.శ్రీనివాసరావు, తహసీల్దారు రోహిణిదేవి, ఎంపీడీవో ఝాన్సీరాణి, కమిషనరు శేఖరరావు తదితరులు ఎమ్మెల్సీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కానూరు, న్యూస్‌టుడే: స్థానిక తులసీనగర్‌లోని తెదేపా కార్యాలయంలో పార్టీ గ్రామ అధ్యక్షులు దోనేపూడి రవికిరణ్ నేతృత్వంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన కేకు కోసి కార్యకర్తలు, నాయకులకు పంచారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. కొత్త ఏడాదిలోనూ అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమానికి హాజరైన వారిలో ఉప సర్పంచి లతీఫ్, ఎంపీటీసీలు కె.వెంకటేశ్వరరావు, బన్నీ, ఎ.మురళి, ఆర్.నాగలక్ష్మి, జి.వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



ఉయ్యూరు: ఎమ్మెల్సీ వైవీబీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, పడ్ల వర్తక సంఘం

ఉపరాష్ట్రపతికి దస్తావేజు లేఖరుల వినతి

కంకిపాడు, న్యూస్‌టుడే: అర్హులైన దస్తావేజు లేఖరులకు ప్రభుత్వం లైసెన్సులు మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాలని కోరుతూ, రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి హరికృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడికి వినతిపత్రం సమర్పించినట్లు ఆ సంఘం ప్రతినిధులు తెలిపారు. సోమవారం కంకిపాడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 20 వేల కుటుంబాలు దస్తావేజు లేఖరి వృత్తిపై ఆధారపడి ఉపాధి పొందుతున్నాయని చెప్పారు. ప్రజలకు మేలు కలిగించేలా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో చేపట్టిన సంస్కరణలను తాము ఆహ్వానిస్తున్నామన్నారు. 2002వ సంవత్సరం వరకున్న దస్తావేజు లేఖరుల వ్యవస్థను రద్దు చేసి, పరిజ్ఞానం కలిగిన ఎవరైనా దస్తావేజు తయారు చేసుకోటానికి అవకాశం కల్పించటాన్ని కూడా స్వాగతించామని గుర్తుచేశారు. ఇటీవల ప్రభుత్వం దస్తావేజు లేఖరుల ప్రమేయం లేకుండానే నేరుగా స్థిరాస్తి క్రయవిక్రయాలు తదితరాలకు కొత్తగా సాఫ్ట్‌వేర్ తయారుచేసి వాటి ద్వారానే సేవలు నిర్వహించాలనే ప్రతిపాదనలతో తాము ఆందోళన చెందుతున్నామని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తలిపారు. దీనివల్ల భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తటమే కాకుండా, క్రయవిక్రయదారులు న్యాయస్థానం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీని నివారణకు ఆచరణ సాధ్యమైన సంస్కరణలను అమలు చేస్తూనే, దస్తావేజు లేఖరులను రిజిస్ట్రేషన్ ప్రక్రియలో గతంలోలాగానే భాగస్వాములను చేయాలని విజ్ఞప్తి చేశామని వెల్లడించారు. సమావేశంలో తుమ్మలపల్లి హరికృష్ణ, రాష్ట్ర న్యాయ విభాగం అధ్యక్షుడు యలమంచిలి కిషోర్‌బాబు, జిల్లా ప్రతినిధి వేములపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి వినతిపత్రం సమర్పిస్తున్న తుమ్మలపల్లి, యలమంచిలి

యువతకు ఉపాధ్యాయులే ఆదర్శం

ఈడ్పుగల్లు (కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి, యువతకు ఉపాధ్యాయులే ఆదర్శంగా నిలవాలని ఎంపీపీ దేవినేనిరాజా అన్నారు. సోమవారం ఈడ్పుగల్లు గ్రామంలోని ఆయన తన నివాసం వద్ద ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు వారి సమస్యల పరిష్కారంతో పాటు యువత భవితకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మండవశ్రీను, టీచర్స్ సొసైటీ అధ్యక్షుడు పీకా ఇమ్మానియేలు, మండల అధ్యక్షుడు పచ్చిగళ్ల సురేష్, ప్రతినిధులు విజయకుమార్, శ్రీనివాసమూర్తి, సత్యవంతు, సుగుణాకర్, ప్రసాదరావు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ దేవినేనిరాజా, సంఘం ప్రతినిధులు

బహిరంగ చర్చకు సిద్ధం : వైకాపా

ఉయ్యూరు, న్యూస్‌టుడే: తెదేపా దోపిడి, ప్రజా సమస్యలపై బహిరంగ చర్చకు తాను సిద్ధమేనని వైకాపా జిల్లా అధ్యక్షులు కె.పార్థసారధి సవాలు చేశారు. హైదరాబాదు నుంచి ఆయన సోమవారం ఫోనులో మాట్లాడుతూ సమస్యల్ని పక్కదోవ పట్టించేలా ఎమ్మెల్యే మాట్లాడటం సరైందికాదన్నారు

పెనమలూరు



మంత్రి లోకేష్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

విజయవంతానికి ఎమ్మెల్యే బోడే విజ్ఞప్తి

పునాదిపాడు (కంకిపాడు), న్యూస్‌టుడే: మండలంలోని పునాదిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం మధ్యాహ్నం జరిగే మంత్రి లోకేష్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం ఏర్పాటు చేసిన సమాయత్త సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంత్రి లోకేష్ గన్నవరం నుంచి ఉప్పలూరు మీదుగా పునాదిపాడు చేరుకుంటారని చెప్పారు. స్థానిక ఆర్థర్ కాటన్ విగ్రహం వద్ద స్వాగతం పలకాలని సూచించారు. తదుపరి మంత్రి పునాదిపాడు జడ్పీ పాఠశాల ఆవరణలో నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

★ మంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా కంకిపాడు-గన్నవరం రహదారి అంచుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. పాఠశాల ఆవరణను చదును చేశారు. జన్మభూమి సభకు హాజరయ్యేవారికి షామియానాలు ఏర్పాటుచేశారు. కబడ్డీ ఆటకు ప్రత్యేకంగా కోర్టు తయారు చేశారు. బారీకేడ్ల ఏర్పాటు పనులు చురుకుగా సాగుతున్నాయి. మంచినీరు తదితర వసతులు కల్పిస్తున్నారు. లోకేష్‌తో పాటు మంత్రులు యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమా, మచిలీపట్నం ఎంపీ కొనకళ్ల నారాయణ రావు తదితరులకు స్వాగత బ్యానర్లు కడుతున్నారు. ఉన్నతాధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సమాయత్త సమావేశంలో ఎంపీపీ దేవినేని రాజా, తెదేపా జిల్లా కార్యదర్శులు తుమ్మలపల్లి హరికృష్ణ, సుదిమెళ్ల రవీంద్ర, అన్నే ధనయ్య, పులి కామేశ్వరరావు, మద్దాలి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

★ పునాదిపాడు, దావులూరు, గొడవర్రు, కోలవెన్ను, క్రిస్టియన్‌పేట తదితర గ్రామాల్లో పేదలకు నివాస స్థలాల పంపిణీ సమస్య గత ఆరేళ్లుగా కొనసాగుతోంది. పునాదిపాడుకు చెందిన లబ్ధిదారులకు మంత్రి లోకేష్ చేతుల మీదుగా పట్టాలు అందజేయటానికి రెవెన్యూ అధికారులు ఏర్పాట్లు చేశారు. దీనివల్ల మిగిలిన గ్రామాల్లోనూ నివాస స్థలాల పంపిణీకి మార్గం సుగమమవుతుందని నాయకులు చెబుతున్నారు.

పునాదిపాడు (కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పునాదిపాడు గ్రామంలో రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖామాత్యులు నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో స్థానిక జడ్పీపాఠశాలలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించ నున్న నేపథ్యంలో ఏర్పాట్లను డీఎల్పీవో చంద్రశేఖర్ పరిశీలించారు. కార్యదర్శులకు పలుసూచనలు చేశారు.



జడ్పీ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన షామియానాలు

జన్మభూమిని విజయవంతం చేయాలి

పునాదిపాడు (కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలో నేటినుంచి జరిగే జన్మభూమి గ్రామసభలు విజయవంతంగా పూర్తయ్యేలా చూడాలని మండల ప్రత్యేకాధికారి వెంకటరమణారెడ్డి సూచించారు. సోమవారం స్థానిక పునాదిపాడులోని జడ్పీ పాఠశాలలో నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. సభలు ఏ గ్రామంలో నిర్వహిస్తున్నామో, ఆ గ్రామంలో ముందురోజే ప్రచారం చేయాలని చెప్పారు. గ్రామంలోని సమస్యలను వాటి పరిష్కారాన్ని ఏవిధంగా చేయగలమో ముందుగానే సమాచారం సేకరించి ఉంచుకోవాలన్నారు. ఎంపీడీవో కృష్ణమోహన్, తహసీల్దారు ఎల్లారావు, ఎంఈవో కనకమహాలక్ష్మి, వివిధ శాఖల ఏఈఈలు, మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి వెంకటరమణారెడ్డి

సంక్రాంతి కానుకల పంపిణీ ప్రారంభం



చంద్రన్న కానుకలు అందజేస్తున్న తెదేపా నాయకులు

వేల్పూరు (కంకిపాడు), న్యూస్‌టుడే: మండలంలోని వేల్పూరు గ్రామంలో సోమవారం అర్హులకు చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ ప్రారంభమైంది. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు నిమ్మగడ్డ రాణిమ్మ, తెదేపా నాయకులు కిలారు రత్నాకర్, కొణిజేటి రాజాబాబు, పామర్తి రామారావు, పొనుగుమాటి కోటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు పామర్తి లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేర వార్తలు...

వ్యక్తిపై దాడి: ముగ్గురిపై కేసు నమోదు

పెనమలూరు, న్యూస్‌టుడే: మండలంలోని కానూరుకు చెందిన ఓ వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దాడిచేసి కొట్టిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన కథనం మేరకు.. కానూరు రామాలయం సమీపంలో నివసిస్తున్న ఇప్పాల శ్రీహరి చినవుటపల్లిలోని ఓ ఆసుపత్రిలో టెక్నిషియన్‌గా పనిచేస్తున్నారు. సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి అదే గ్రామంలోని అత్తగారింటికి బయల్దేరారు. కొంతదూరం వెళ్లేసరికి అదే గ్రామానికి చెందిన పిన్నిబోయిన సాయిబాబు, తాళ్ల నరేంద్ర, కైతేపల్లి నాగేంద్ర అకారణంగా కర్రలతో దాడి చేశారు. గాయాలపాలైన బాధితుడు పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పైవ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

★ కాగా ఇదే సంఘటనపై మరో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన తాళ్ల నరేంద్రపై వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన ఇప్పాలశ్రీహరి, శివకృష్ణ సోమవారం దాడి చేసి కొట్టడంతో, బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కానిస్టేబుల్‌కు గాయాలు

కానిస్టేబుల్ పెండెంప్రకాష్ యనమలకుదురు నివాసి. ఆయన పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తుంటారు. ఆదివారం రాత్రి తాడిగడప కూడలిలో విధులు నిర్వర్తిస్తున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ద్విచక్రవాహనంపై ముగ్గురు యువకులు మద్యం మత్తులో విన్యాసాలు చేస్తూ కానిస్టేబుల్ ప్రకాష్‌ను ఢీ కొట్టడంతో ఆయన గాయపడ్డారు. సోమవారం పోలీసులు కేసు నమోదు చేసి, ముగ్గురు యువకుల కోసం గాలిస్తున్నారు.

బైక్ ఢీకొని మహిళా కానిస్టేబుల్‌కు..

ద్విచక్రవాహనం ఢీకొట్టిన సంఘటనలో మహిళా కానిస్టేబుల్ గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆసుకోళ్ల పార్వతి కానూరు ఎస్‌బీఐ కాలనీ వాసి. ఆమె మాచవరం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. సోమవారం విధులకు హాజరవడానికి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. స్థానిక వృద్ధుల ఆశ్రమం చేరుతుండగా, ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీ కొట్టడంతో గాయపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఎన్‌ఆర్‌ఐ వార్షికోత్సవం



విద్యార్థినులకు బహుమతులు ఇస్తున్న చంద్రశేఖర్

కానూరు, న్యూస్‌టుడే: స్థానిక వైట్‌ఫీల్డులోని ఎన్‌ఆర్‌ఐ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. విద్యా సంస్థల ముఖ్య కార్యనిర్వహణాఅధికారి చంద్రశేఖర్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ప్రిన్సిపల్ వి.హరిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తుగా సంక్రాంతి సంబరం



చిన్నారులకు భోగి పండ్లు పోస్తున్న అతిథులు

ఈడుపుగల్లు (కంకిపాడు), న్యూస్‌టుడే: మండలంలోని ఈడుపుగల్లు పరిధిలోని నలంద విద్యానికేతన్ (వసంత క్యాంపస్)లో నూతన సంవత్సర, సంక్రాంతి వేడుకలు సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా రంగవల్లులు, సంక్రాంతి పొదరిల్లు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, గుర్రపు, ఎడ్ల బళ్లపై విద్యార్థుల స్వారీ, చిన్నారులకు భోగి పండ్లు పోయటం తదితర కార్యక్రమాలు అలరించాయి. ముఖ్యఅతిథిగా హాజరైన యార్లగడ్డ రత్నకుమార్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు, వారి తల్లితండ్రులకు నలంద యాజమాన్యం బహుమతులు అందజేసింది. కార్యక్రమాలను ప్రధానోపాధ్యాయురాలు వి.పద్మలత పర్యవేక్షించారు.



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

విజయవాడ మధ్య

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తినగర్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ప్రజలు సుఖ, సంతోషాలు, సౌభాగ్యాలతో విలసిల్లాలని గాస్పెల్ చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ బి.ఏసుపాదం అన్నారు. నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా సోమవారం ప్రజాశక్తినగర్‌లోని గాస్పెల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

గురు సేవో భవ..!

విద్యార్థులకు పాఠం చెప్పడం వరకు పరిమితం కాకుండా కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు సేవాబాట పడుతున్నారు. విద్యార్థుల ప్రతిభ మెరుగుదలపై వ్యక్తిగత శ్రద్ధ కనబరుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించడంతోపాటు పోటీ పరీక్షకు శిక్షణలనిస్తూ వారి భవితను తీర్చి దిద్దుకోవడంలో తోడ్పడుతున్నారు.

- న్యూస్‌టుడే, సత్యనారాయణపురం

☛ ఆవరణలో మొక్కల పెంపకంపై మక్కువ

☛ విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్న తీరు

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ప్రభుత్వ బడుల్లో సత్యనారాయణపురం ఏకేటీపీఎం పాఠశాల ప్రత్యేకత సంతరించుకొంది. ఏటా పాఠశాలలో చేరేందుకు విద్యార్థుల ప్రవేశాలకు పోటీ పడుతుండగా పలువురు ఉపాధ్యాయులు సేవ కార్యక్రమాలతో విద్యార్థుల్లో చైతన్యం తీసుకొస్తున్నారు. పాఠశాల ఆవరణలో పలురకాల పండ్లు, పూలమొక్కలు పెంచుతూ మొక్కల పెంపకంపై పిల్లలకు ఒకరు అవగాహన కలిగిస్తుండగా మరొకరు పాఠశాలకు అవసరమైన వస్తువులు అందించడమేగాక పిల్లలను పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు.

అయిదేళ్లుగా పోటీ పరీక్షలకు శిక్షణ



విద్యార్థులకు శిక్షణనిస్తున్న ప్రకాష్

అయిదేళ్లుగా 8వ తరగతి విద్యార్థులకు శిక్షణనిస్తూ వారిని జాతీయ స్థాయిలో ఏటా నిర్వహించే జాతీయ ప్రతిభా ప్రోత్సాహక పరీక్షలకు పంపుతున్నారు. పరీక్షా సామగ్రిని తానే అందజేసి విద్యార్థులకు మూడు నెలలపాటు ప్రత్యేక శిక్షణనిస్తున్నారు. నవంబర్‌లో నిర్వహించే ఈ పరీక్షలకు స్వయంగా వ్యయాన్ని భరిస్తూ ఆగస్టు నుంచే విద్యార్థులను ఎంపిక చేసి శిక్షణ ప్రారంభిస్తారు. ఇప్పటివరకు పోటీ పరీక్షలో 60మంది ఉత్తీర్ణులయ్యారు. వారందరికీ 9వతరగతి నుంచి ఇంటర్ పూర్తయ్యేవరకు ఏటా రూ.6వేలు కేంద్ర ప్రభుత్వం విద్యా ప్రోత్సాహంగా ఇస్తుంది. 2013-14, 2015-16 సంవత్సరాల్లో నగరంలోని పాఠశాలల అన్నిటికంటే అత్యధికంగా 16మంది ఎంపికవడం విశేషం.

పచ్చదనంపై చైతన్యం



మొక్కలను పరిశీలిస్తున్న శంభుప్రసాద్

పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పని చేస్తున్న శంభుప్రసాద్‌కు విద్యాబోధనతోపాటు పాఠశాలలో పచ్చదనం నింపేందుకు ప్రత్యేక సేవలందిస్తున్నారు. ఇందుకోసం తన వేతనంలోని కొంతభాగాన్ని ఖర్చు చేస్తున్నారు. ఏటా పలు రకాల మొక్కలను కొనుగోలు చేస్తూ పాఠశాల ఆవరణలో ప్రత్యేక వనాన్ని తయారు చేశారు. వాటికి రక్షణగా చుట్టూ కంచెలు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ పైపులద్వారా మొక్కలకు నీరందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆవరణలో బంతి, గులాబీ, చామంతి, మందార, మల్లె, జాజి వంటి పూల మొక్కలతోపాటు జామ, అరటి, మామిడి, సపోటా నేరేడు, బాదం మొక్కలు పెంచుతున్నారు. మరోవైపు పదోతరగతి విద్యార్థులకు నిఘంటువులను కొనుగోలు చేసి ఇచ్చారు. పాఠశాలకు రూ.12వేల విలువైన గడియారాన్ని కొనుగోలు చేసి ఇచ్చారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్దంటి సురేష్ తదితరులు

కాలమానిని ఆవిష్కరణ

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ మార్కండేయ పద్మశాలీయ సేవాసంఘం కులదైవం భావనారుషి పూజా కార్యక్రమంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు ఉద్దంటి సురేష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పందిరి నూకరాజు, నామాల సూరిబాబు, చుక్కల వెంకటరమణ, గోలి రమేష్‌కుమార్, ఉద్దండం నాని తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాల పంపిణీ

మధురానగర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా గుణదల లెనిన్‌నగర్‌లో సోమవారం ఉదయం గాడ్స్ గ్రేస్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ నిర్వాహకులు శివయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది మహిళలకు నూతన వస్త్రాలను బహూకరించారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న శివయ్య

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధన

చిట్టినగర్, న్యూస్‌టుడే: చిట్టినగర్ శ్రీనగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవారి కల్యాణ మండపంలో దుర్గాభవానీ నాదస్వర డోలు బ్యాండ్ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం చేపట్టిన త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం అలరించింది. ముందుగా నాదస్వర కళాకారులు త్యాగరాజస్వామి వారి చిత్రపటాన్ని చిట్టినగర్ పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ద్వారకా తిరుమల ఆస్థాన విద్యాంసుడు నర్సీపురం రామజోగులు నాదస్వర కచేరీ ఆకట్టుకుంది. ఆయనకు దుర్గగుడి నాదస్వరం ఆస్థాన విద్వాంసుడు రాళ్లపాటి అచ్చన్న సహకారం అందించారు. డోలు వాయిద్యం దుర్గగుడి ఆస్థాన విద్వాంసుడు రామవరపు చక్రధరరావుకు, జాతీయ అవార్డు గ్రహీత కూర్మాపు సీతారామ్ సహకరించారు. కంచికామకోటి పీఠం ఆస్థాన విద్వాంసుడు డాక్టర్ వి.సత్యనారాయణ నాదస్వర కచేరీ కూడా ఏర్పాటు చేశారు. ఆయనకు ఎంవీ సుబ్బరామయ్య నాదస్వరంతో.. బీఆర్ వెంకటేష్, ఎస్.ఎం.ప్రభు డోలుతో సహకారం అందించారు.



త్యాగరాజస్వామి చిత్రపటం ఊరేగింపులో నాదస్వర విద్యాంసులు

ఉత్తమ లక్ష్యంతో బంగారు భవిత

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, అనుకున్న లక్ష్యాలను ఛేదించాలని సత్యనారాయణపురం సీఐ సత్యనారాయణ తెలిపారు. అజిత్‌సింగ్‌నగర్ డాబాకొట్ల కూడలిలో సోమవారం రాత్రి అజిత్‌సింగ్‌నగర్ యువకులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన యువకులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ యువకులు మద్యం, సిగిరెట్, గుట్కా, జూదం వంటి వాటికి దూరంగా ఉండాలని హితవు పలికారు. తల్లిదండ్రుల కష్టాలను చూసి, వారిని మంచి ఉన్నతస్థితికి చేర్చేందుకు ప్రతి ఒక్కరూ లక్ష్యం నిర్ణయించుకొని అధిగమించాలన్నారు. సమాజంలో జరిగే అన్యాయాలను, అక్రమాలను అరికట్టేందుకు, ముఖ్యంగా నేరాలు అరికట్టేందుకు పోలీసులకు సహకరించాలన్నారు. పోలీసు కమిషనర్ యువత కోసం కొన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేశారని, వారికి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

జిల్లా ఓపెన్ చెస్ టోర్నీ విజేత వెంకట సాయితేజ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా చెస్ సంఘం సహకారంతో బెజవాడ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో గొల్లపూడిలోని ఎన్‌ఆర్‌ఐ ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్స్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నీలో టి.వెంకట సాయితేజ విజేతగా నిలిచాడు. మొత్తం నాలుగు రౌండ్లపాటు నిర్వహించిన టోర్నీలో ఎస్‌కేగఫాల్, ఎన్‌ఎంఫణికుమార్‌లు తర్వాతి రెండు స్థానాల్లో నిలిచారు. జూనియర్స్ కేటగిరీలో సీహెచ్.అభినవ్, టి.పూజ, భువన తేజ వరుసగా తొలి మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు. సీనియర్స్ కేటగిరీలో డీఎల్‌కేశంకరి ప్రథమ, పి.బృంద గీతిక ద్వితీయ, టి.మోహిత్ తృతీయ స్థానాల్లో నిలిచారు. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర చెస్ సంఘం కార్యదర్శి డి.శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించారు. బెజవాడ చెస్ అకాడమీ కోచ్ చైతన్య కృష్ణ పర్యవేక్షించారు.

గ్రంథాలయ అధికారి నియామకం



మధుసూదనరాజు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయం రిఫరెన్స్ గ్రంథాలయ అధికారిగా కళ్లేపల్లి మధుసూదనరాజు నియమితులయ్యారు. ఠాగూర్ గ్రంథాలయం గ్రేడ్ 1 గ్రంథాలయాధికారిణి ఎం.ఝాన్సీరాణి సమక్షంలో సోమవారం మధుసూదనరాజు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఠాగూర్ గ్రంథాలయంలో 16 సంవత్సరాలు పనిచేసి పదోన్నతిపై కంకిపాడు శాఖా గ్రంథాలయానికి బదిలీ అయ్యారు. కంకిపాడు నుంచి విజయవాడకు డిప్యుటేషన్‌పై వచ్చారు.

శివారులో కోడి పందేలకు సన్నద్ధం

పాయకాపురం, న్యూస్‌టుడే : ప్రభుత్వం నిబంధనలు పెట్టినా.. పోలీసులు ఆంక్షలు విధించినా... మా పని మాది అంటున్నారు పందెంరాయుళ్లు. ఎవరేమనుకున్నా పందాలకు మేం సై అంటూ తమ పుంజులకు రోషం నింపుతున్నారు. రానున్న సంక్రాంతి పండుగకు పందెం కోళ్లను సిద్ధం చేస్తున్నారు. పట్టపగలు పందెం కోళ్లకు పోటీ పెడుతూ సంక్రాంతి పందెంలకు సిద్ధమవుతున్నారు. పాయకాపురం, ప్రశాంతినగర్, శాంతినగర్, కండ్రిక, పాతపాడు ప్రాంతాల్లో పందేలకు అనువుగా పలు ప్రాంతాలుండడంతో పోటీల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. పందెం నిర్వహించేవారు ఇటీవల సమావేశమై పోటీలు కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం. కొద్దిరోజుల కిందట అజిత్‌సింగ్‌నగర్ ఎక్సెల్‌ప్లాంటు రహదారిలో పందెంరాయుళ్లు చేసిన అలజడికి స్థానికులు పట్టుకుని నున్న పోలీసులకు అప్పగించారు. నున్న గ్రామీణ పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జాతీయ నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: దిల్లీలో ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు జరిగే జాతీయ జూనియర్ (అండర్-19)నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు మాచవరంలోని వాణీ హైస్కూల్‌కు చెందిన బి.నవీన్‌కుమార్ ఎంపికయ్యాడని స్కూల్ ప్రధానోపాధ్యాయిని ఎ.ఝాన్సీలక్ష్మి తెలిపారు. గత నెల 23 నుంచి వారం రోజుల పాటు స్థానిక ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొని ఆదివారం రాత్రి నగరం నుంచి దిల్లీ పయనమయ్యాడని పేర్కొన్నారు.



దాసాంజనేయస్వామి దేవస్థానంలో ప్రకాష్ ఆర్ట్స్ అధినేతలు సుబ్బారావు, మోహన్‌లు రూ.4లక్షల వ్యయంతో శీతలీకరణ యంత్ర పరికరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారితో ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ వల్లభనేని సతీష్, సభ్యులు, పాలనాధికారి నూతక్కి వెంకట సాంబశివరావు అభినందించారు

- మాచవరం (సీతారాంపురం, న్యూస్‌టుడే)

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

వెటర్నరీకాలనీ (కరెన్సీనగర్): స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా మూడో డివిజన్ సున్నపు బట్టీల సెంటర్, ఎల్‌ఐసీ కాలనీ ప్రాంతాల్లో వీధి కళాకారులచే పరిసరాల పరిశుభ్రత, డస్ట్‌బిన్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కలిగేలా వీధి నాటకాన్ని ప్రదర్శించారు..

విజయవాడ మధ్య



డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీపీఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు బాబూరావు



సీపీఐ కార్యాలయంలో నగర కార్యదర్శి దోనేపూడి శంకర్‌ను సన్మానిస్తున్న నాయకులు



మంత్రి దేవినేని ఉమాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటరు నెలిబండ్ల బాలస్వామి తదితరులు

సంబరాలు..!

★ కొత్త సంవత్సర వేడుకల్లో ప్రజాప్రతినిధులు

★ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. నగర శివారుల్లో సోమవారం పలుచోట్ల కేక్ కటింగ్, కాలమానిని ఆవిష్కరణలతో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ప్రజలతో మమేకమయ్యారు. మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు కాలమానిని ఆవిష్కరించగా గొట్టుముక్కల రఘురామరాజు పాల్గొన్నారు. అజిత్‌సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడాకారులతో కలిసి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్.బాబూరావు కేక్ కోశారు. కొత్త సంవత్సరంలో చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. హనుమాన్‌పేట సీపీఐ కార్యాలయంలో మూడోసారి ఎన్నికైన దోనేపూడి శంకర్‌ను సన్మానించారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాలకు వైకాపా నగర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లాది విష్ణు, కార్పొరేటర్ ఎం.డి కరీమున్నీసాలు హాజరై కేక్ కోశారు. కార్యక్రమంలో షేక్ నాగూల్‌మీరా హాజరయ్యారు. వాంబేకాలనీలోని మదర్ థెరిసా సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కె.వి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావులకు శుభాకాంక్షలు తెలుపుతున్న



బొప్పన ముకుందరావును సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

మంత్రి దేవినేని ఉమా కార్యాలయంలో ..

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విడిది కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర సందడి నెలకొంది. ఈసందర్భంగా మంత్రి ఉమా కేకును కత్తిరించారు. ఆ తర్వాత రాష్ట్రం, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు, తెదేపా శ్రేణులు మంత్రి ఉమాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావడంతో బారులు తీరి ఉమాకు శుభాకాంక్షలు చెప్పారు. పలువురు మంత్రిని సత్కరించగా, డైరీలు, క్యాలెండర్లను మంత్రి ఆవిష్కరించారు. సాయంత్రం వరకూ కార్యాలయంలో సందడి నెలకొంది.

ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు..

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని తెదేపా నాయకులు ఆకాక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఉదయం తెదేపా సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయం ఇన్‌చార్జి కళ్లే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్నలను కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వృద్ధుల సంక్షేమ సంఘంలో..

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం గవర్నర్‌పేటలోని స్వాతంత్ర్య సమర యోధుల భవనం ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పన ముకుందరావు కేక్ కోసి వృద్ధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వృద్ధుల సంఖ్యతో పాటు సంఘాల ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి నిధులు కేటాయించాలని కోరారు. పిల్లలు తమను సక్రమంగా చూడటం లేదంటూ అనేక మంది తల్లిదండ్రులు ఫిర్యాదులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బొప్పన ముకుందరావును అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాటూరి రవీంద్ర త్రివిక్రమ్, వేమూరు బాబూరావు, ఎస్.ఎస్.ఆర్.మూర్తి, నరసింహారావు, నాదెళ్ల సుమతిదేవి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ మెడికల్ బ్రాంచి కార్యదర్శి బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సంఘ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాఘవేంద్ర, ఆమంచి వెంకటేశ్వరరావు అన్ని రైల్వే కార్యాలయాలు తిరిగి కార్మికులకు శాభాకాంక్షలు తెలియజేశారు. రైల్వే ఆస్పత్రిని సందర్శించి రోగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ్ నాయకులు యడ్ల నాగేంద్రబాబు, రజనీకుమారి, డేగల శ్రీనివాసరావు, శివాజీ, పి.వి.ఎన్.మూర్తి, ఆలీ, మామిళ్లయ్య, మస్తాన్‌రావు, డి.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న ఆమంచి వెంకటేశ్వరరావు

వైకాపా సేవాదళ్ నగర అధ్యక్షుడిగా అక్కిపెద్ది

చిట్టినగర్, న్యూస్‌టుడే: పార్టీని బలోపేతం చేయాలనే దృక్పథంతో వైకాపా సేవాదళ్ ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ నగర అధ్యక్షుడు వెలపంల్లి శ్రీనివాసరావు చెప్పారు. వైకాపా సేవాదళ్ నగర అధ్యక్షుడిగా అక్కిపెద్ది శ్రీనివారావును నియమించడంతో ఆయన వెలంపల్లిని మర్యాదపూర్వకంగా పాతబస్తీలోని అతని కార్యాలయంలో సోమవారం కలిశారు. అక్కిపెద్దికి వెలంపల్లి శాలువా కప్పి అభినందించారు. పదవికి వన్నె తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని వైకాపా నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భవానీపురంలోని హజరత్‌గాలీబ్ షాహీద్ దర్గాలో సోమవారం ఆయన ప్రార్థనలు చేశారు.

ప్రజాసంకల్ప యాత్ర దిగ్విజయంగా సాగాలి

చిట్టినగర్, న్యూస్‌టుడే: వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర దిగ్విజయంగా సాగాలని, నూతన సంవత్సరం ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు వైకాపా నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా దర్గా, చర్చి, ఆలయాల్లో ప్రార్థనలు, పూజలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఆంగ్ల సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పలువురు వెలంపల్లిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

శరీరంపై వేడినీళ్లు పడి...

పుట్టినరోజునమూడేళ్ల పాపకు తీవ్రగాయాలు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : శరీరంపై వేడినీళ్లు పడి ఓ మూడేళ్ల చిన్నారి తీవ్రగాయాలు పాలైన సంఘటన అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు, సేకరించిన వివరాల ప్రకారం.. అజిత్‌సింగ్‌నగర్ జి+3 పక్కాగృహాల వద్ద నివసించే జొన్నలగడ్డ నారాయణ కుమార్తె మానస(3) మూడో సంవత్సర జన్మదిన వేడుకలు జరిపారు. రాత్రి 11గంటల సమయంలో పాపకు స్నానం చేయించేందుకు పొయ్యిపై వేడినీళ్లు పెట్టారు. పాప ఆడుకుంటూ వేడినీళ్ల వద్దకు వెళ్లి కాలు తగిలి కింద పడిపోయింది. ఆ నీళ్లు ఒంటిపై పడటంతో తీవ్రంగా గాయపడింది. వెంటనే కుటుంబసభ్యులంతా మానసను ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం గుంటూరు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రి నుంచి తమకు ఎలాంటి సమాచారం రాలేదని పోలీసులు చెబుతున్నారు.

వ్యక్తిపై బ్లేడుతో దాడి

పటమట, న్యూస్‌టుడే: రోడ్డు మీద గొడవపడుతున్న వారిని మందలించినందుకు ఒక వ్యక్తిపై దాడి చేసి బ్లేడుతో గాయపరిచిన సంఘటన ఆదివారం రాత్రి పటమటలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పటమట అచ్చమ్మవీధికి చెందిన చాకిరి రామలింగేశ్వర స్వామి (37) ఆదివారం రాత్రి నూతన సంవత్సరం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. రాత్రి 12.30 గంటల సమయంలో ఇంటి బయటకు వచ్చి రోడ్డు మీద నిలుచున్నారు. కొద్ది దూరంలో కొంత మంది వ్యక్తులు గొడవపడుతున్నారు. ఆయన అక్కడికి వెళ్లి అందరూ వెళ్లిపోవాలని మందలించారు. దీంతో నలుగురు వ్యక్తులు రామలింగేశ్వరస్వామిపై దాడి చేశారు. ఒక వ్యక్తి అతని చెంపలపై బ్లేడుతో గాయపరిచాడు. బాధితుడు పటమట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఒక వ్యక్తి పరారీలో ఉన్నారు.

ఆటోనగర్ అభివృద్ధికి కృషి



కేకును కత్తిరించి పంపిణీ చేస్తున్నదుర్గాప్రసాద్, శివనాగేశ్వరరావు తదితరులు

ఆటోనగర్, న్యూస్‌టుడే: జవహర్ ఆటోనగర్‌లోని ప్రముఖులు, పెద్దల సూచనలు, సలహాలతో సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి బాటలో పయనించేందుకు ఐలా పాలకవర్గం కృషి చేస్తుందని ఛైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ అన్నారు. ఐలా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం నిర్వహించారు. ఛైర్మన్ దుర్గాప్రసాద్ కేకు కోసి సభ్యులందరికీ తినిపించారు. అనంతరం పాలకవర్గ సభ్యులకు, ఐలా ఉద్యోగులకు మిఠాయి ప్యాకెట్లను పంపిణీ చేశారు. సీఎం పిలుపునకు స్పందించి నీరు-చెట్టు కార్యక్రమాన్ని ఆటోనగర్‌లో కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐలా కార్యదర్శి అన్నే శివనాగేశ్వరరావు, కోశాధికారి బాయన బాబూజీ, సంయుక్త కార్యదర్శి మహబూబ్ ఖాన్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

లయోల వాకర్స్‌లో నూతన సంవత్సర సంబరాలు

భారతీనగర్ (కరెన్సీనగర్), న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో వాకర్స్ అంతా నిరంతర వ్యాయామంతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అవినీతి నిరోధక శాఖ డీజీ ఠాకూర్ అన్నారు. లయోల కళాశాల వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకు కోశారు. సంఘం అధ్యక్షులు తాతినేని వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు బోయెళ్ల శ్రీనివాసరావు, నర్రా పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ తూర్పు

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

వెటర్నరీకాలనీ (కరెన్సీనగర్): స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా మూడో డివిజన్ సున్నపు బట్టీల సెంటర్, ఎల్ఐసీ కాలనీ ప్రాంతాల్లో వీధి కళాకారులచే పరిసరాల పరిశుభ్రత, డస్టబిన్ల అవగాహనపై వీధి నాటాకాన్ని ప్రదర్శించారు.

మురుగుతో అవస్థలు



సమస్య: పటమట పంటకాలువ రోడ్ న్యూ పీ అండ్ టీ కాలనీ రెండో రోడ్డు చర్చి దగ్గర భూగర్భ డ్రైనేజీ మురుగునీరు రోజూ పొంగి రోడ్డును ముంచెత్తుతోంది.

- ఎం.ఎం.బాషా

సమాధానం: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **- నాగేశ్వరరావు, ఏఈ**

నీరు వృథా..



సమస్య: రెండో డివిజన్ గురునానక్ కాలనీ సత్నం అపార్ట్‌మెంట్ ఎదురుగా పైపులైను లీకై నీరు వృథాగా రోడ్డుపై పారుతోంది. అధికారులు పట్టించుకోవడం లేదు.

- లక్ష్మి తంగెళ్లమూడి

సమాధానం: తగు చర్యలు తసుకుంటాం. **- ఆయూబ్, శానిటరీ అధికారి**

గోతులతో ఇక్కట్లు



సమస్య: కృష్ణలంక రాణిగారి తోట రాధా కృష్ణమూర్తి రోడ్డులో సైడు కాల్వలకు తవ్విన గోతులతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. త్వరితగతిన పనులు పూర్తి చేయాలి. **- నాగమణి**

సమాధానం: త్వరగా నిర్మాణం చేస్తాం. **-ఫణి భూషణరావు, డీఈ**

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే

వాట్సప్ నంబరు: 89854 57904

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

పూడిక తీయరూ..



సమస్య: పటమట డొంకరోడ్డు సైడు కాలువ పూడిక తీయడంలేదు. దీంతో రాత్రిళ్లు దుర్వాసన, దుర్గంధంతో ఉండలేకపోతున్నాం.

- శ్రీనివాస్

సమాధానం: పూడిక తీయిస్తాం. **- జానకి రామయ్య, శానిటరీ అధికారి**

సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే



కూరగాయలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రజలు స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాల గురించి, వ్యక్తిగతంగా ఇబ్బందులు ఉన్నా తన కార్యాలయంలో సంప్రదిస్తే సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. బందరు రోడ్డు అశోక్‌నగర్‌లోని నియోజకవర్గ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ షేక్ నజీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కట్ చేశారు. వెనిగళ్ల శేషగిరిరావు, గద్దె ప్రసాద్, ధూళిపాళ్ల రమేష్, గద్దె రమేష్, గొంది శివకోటేశ్వరరావుల ఆధ్వర్యంలో ఏడు రకాల కూరగాయలను ఒక్కొక్కరికి ఐదు కేజీల చొప్పున వెయ్యిమందికి పంపిణీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా తెదేపా నాయకులు ముంద్రించిన ఏడు రకాల క్యాలెండర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా గద్దె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా తన కార్యాలయంలో సంప్రదించాలన్నారు. రానున్న కాలంలో ప్రతి ముప్పై కుటుంబాలకు ఒక ప్రతినిధిని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

బ్యాడ్మింటన్ డబుల్స్ విజేతలు శివప్రసాద్, హరనాథ్‌రెడ్డి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: కేదారేశ్వరపేటలోని లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టార్-2లో డిసెంబరు 27 నుంచి అయిదు రోజుల పాటు నిర్వహించిన బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీల్లో సీహెచ్‌శివప్రసాద్, హరనాథ్‌రెడ్డిల జోడీ విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో శివప్రసాద్, హరనాథ్‌రెడ్డిల జోడీ ఎ.సురేష్, ప్రసాదరావు జోడీపై విజయం సాధించింది. మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్. . విజేతలకు ట్రోఫీలు బహూకరించారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

పటమట, న్యూస్‌టుడే: ఆధునిక, పాశ్చాత్య వస్త్రధారణ, ఆకట్టుకునే అలంకరణతో.. వినసొంపైన సంగీతం నడుమ.. చిన్నారుల ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. నలంద విద్యానికేతన్‌లో నూతన సంవత్సర వేడుకలు, ఫెట్ విద్యార్థుల కేరితంల నడుమ సోమవారం ఉత్సాహంగా జరిగింది. వేడుకల్లో చిన్నారుల ఫ్యాషన్ షో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ర్యాంప్‌పై వయ్యారంగా క్యాట్ వాక్ చేస్తూ.. తమ ముద్దు మాటలతో.. అల్లరి చేష్టలతో అందరినీ అలరించారు. పెద్దలను తలదన్నేలా ర్యాంప్‌పై నడుస్తూ, హావభావాలను ప్రదర్శించారు. చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య నృత్యాలు ఉర్రూతలూగించాయి. విద్యార్థులు ఆలపించిన గీతాలు అందరినీ అలరించాయి. ఫెట్‌లో భాగంగా వివిధ రకాల ఆహార పదార్థాలు, సరదా ఆటలు, బహుమతుల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వల్లూరుపల్లి ఆటోమొబైల్ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్ వి.ప్రభుప్రసాద్ హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, బృంద స్ఫూర్తిని పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ లతా నారాయణ్‌పాటిల్, హెడ్ మిస్ట్రెస్ మాదల పద్మజ తదితరులు పాల్గొన్నారు.







ఫ్యాషన్ షోలో చిన్నారుల ర్యాంప్ వాక్



ఆకట్టుకున్న జానపద నృత్యం

ఐకమత్యంతోనే సమస్యలు పరిష్కారం

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సంఘీయులందరూ ఐకమత్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు గోలి భాస్కరరావు అన్నారు. పైడయ్య వీధిలోని సంఘం కార్యాలయంలో సోమవారం పద్మశాలీ సేవా సంఘం నూతన సంవత్సర కాలమానినిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మట్లాడుతూ ఎవరికి ఆపద వచ్చిన కష్టాల్లో ఉన్నా అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి దివి మురళీకృష్ణ, కోశాధికారి కొల్లి సాంబశివరావు, ఉపాధ్యక్షుడు నీలి ప్రసాద్, పంచుమర్తి ప్రసాదరావు, ఎం.శ్రీనివాసరావు, భావన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు

కాలమానినిల ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న వైకాపా నాయకుడు చౌదరి

కృష్ణలంక, న్యూస్‌టుడే: వైకాపా నాయకుడు ఎమ్వీఆర్ చౌదరి సోమవారం ఆ పార్టీ కార్యకర్తలు రాణిగారితోటలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. కేకును కోసి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వీర్ల పవన్, తాడి శివ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్పెంటర్స్ సంఘం ఆధ్వర్యంలో..



కాలమానిని ఆవిష్కరిస్తున్న మంత్రి పితాని సత్యనారాయణ, తదితరులు

కరెన్సీనగర్: ఆంధ్రప్రదేశ్ కార్పెంటర్స్ సంఘంచే రూపొందించిన నూతన సంవత్సరం కాలమానినిని కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ తన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధికార ప్రతినిధి శ్రీపల్లి సిద్ధార్ధ, అధ్యక్షులు కన్నా ప్రసాదు, శ్యామ్, కర్రి వేణు మాధవ్ పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు



ప్రత్యేక అలంకారంలో సాయి బాబా

కరెన్సీనగర్(విజయవాడ): నూతన ఏడాది మొదటి రోజు ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. స్టెల్లా కళాశాల సమీపంలోని సాయిబాబా మందిరంలో పంచామృతాలతో బాబాకు అభిషేకాలు నిర్వహించారు. యువత, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

☛ కరెన్సీనగర్‌లోని దాసాంజనేయ స్వామి ఆలయంలో పెద్ద సంఖ్యలో భక్తులు అష్టోత్తర, సహస్రనామార్చనలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ప్రత్యేక ప్రసాదాలు పంపిణీ చేశారు. నాగార్జుననగర్‌లోని షిర్డి సాయి ధ్యాన మందిరంలోనూ బాబాను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. మాచవరం వెంకటస్వామి వీధిలో కొలువైన దుర్గామల్లేశ్వర దేవస్థానంలో ఉదయం చండీహోమం, శివునికి రుద్రాభిషేకం జరిపారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



గాస్పిల్ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

ప్రజాశక్తినగర్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ప్రజలు సుఖ, సంతోషాలు, సౌభాగ్యాలతో విలసిల్లాలని గాస్పిల్ చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ బి.ఏసుపాదం అన్నారు. నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా సోమవారం ప్రజాశక్తినగర్‌లోని గాస్పిల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గీతాలు ఆలపించారు.

విజయవాడ తూర్పు

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధన

చిట్టినగర్: చిట్టినగర్‌లో దుర్గాభవానీ నాదస్వర డోలు బ్యాండ్ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం అలరించింది. నాదస్వర కళాకారులు త్యాగరాజస్వామి వారి చిత్రపటాన్ని చిట్టినగర్ పురవీధుల్లో ఊరేగించారు.



కొత్త ఏడాది వేడుకలు అదిరే...




ఉద్యోగులకు మిఠాయి ప్యాకెట్లను అందజేస్తున్న ఐలా ఛైర్మన్ దుర్గాప్రసాద్, లయోలాలో కేక్ కట్ చేస్తున్న ఏసీబీ డీజీ ఠాకూర్



చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అవినాష్

గుణదల,న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెదేపా నాయకులు దేవినేని అవినాష్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కడియాల బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్, న్యూస్‌టుడే: జవహర్ ఆటోనగర్‌లోని ప్రముఖులు, పెద్దల సూచనలు, సలహాలతో సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి బాటలో పయనించేందుకు ఐలా పాలకవర్గం కృషి చేస్తుందని ఛైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ అన్నారు. ఐలా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం నిర్వహించారు. ఛైర్మన్ దుర్గాప్రసాద్ కేకు కోసి సభ్యులందరికీ తినిపించారు. అనంతరం పాలకవర్గ సభ్యులకు, ఐలా ఉద్యోగులకు మిఠాయి ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఐలా కార్యదర్శి అన్నే శివనాగేశ్వరరావు, కోశాధికారి బాయన బాబూజీ, సంయుక్త కార్యదర్శి మహబూబ్ ఖాన్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

లయోల వాకర్స్‌లో...

భారతీనగర్ (కరెన్సీనగర్): లయోల కళాశాల వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకల్లో అవినీతి నిరోధక శాఖ డీజీ ఠాకూర్ పాల్గొని కేకు కోశారు. సంఘం అధ్యక్షులు తాతినేని వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు బోయెళ్ల శ్రీనివాసరావు, నర్రా పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పటమట: పటమటలోని శ్రీ చైత్ర ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గుణదలలోని మదర్‌థెరిస్సా ప్రేమ్‌సదన్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ప్రేమ్‌సదన్‌లోని బాలలతో కలసి కేక్ కట్ చేశారు. 250 కిలోల బియ్యం, సబ్బులు, దుస్తులు ప్రేమ్‌సదన్‌కు విరాళంగా అందజేశారు.



ప్రేమ్‌సదన్‌లోని బాలలతో కలిసి కేకు కోస్తున్న విద్యార్థులు

విజయవాడ క్రీడలు: ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో యునైటెడ్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి మహేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా ఇంటర్నేషనల్ వాకర్స్ 202 గవర్నరు దారా కరుణశ్రీ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. పలువురు వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

★ 24వ డివిజన్ ఎస్వీరెడ్డి నగరపాలకసంస్థ పాఠశాలలో కార్పొరేటర్ చందన సురేష్.. పింఛనుదారులు, శానిటరీ సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో కేకును కోసి వేడుకలను నిర్వహించారు. శానిటరీ ఇనస్పెక్టర్ సుభాష్ చంద్రబోస్, యలబర్ల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుణదల,న్యూస్‌టుడే: రానున్న 2019 ఎన్నికల్లో తెదేపా బలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలని తెదేపా నాయకులు దేవినేని అవినాష్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పలువురు నాయకులు, విద్యార్థి సంఘాలు గుణదలలోని దేవినేని నెహ్రూ ఇంటి వద్దకు పెద్ద ఎత్తున చేరుకుని అవినాష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేకు కోశారు.

కరెన్సీనగర్: తూర్పు నియోజక వర్గ పరిధిలోని వైకాపా కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. పార్టీ ఇన్‌ఛార్జి బొప్పన భవకుమార్ విచ్చేసి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రెండో డివిజన్ ఏపీఐఐసీ కాలనీలోనూ వేడుకలు జరిగాయి.

పటమట: పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డం నారాయణరావు, కె. శ్రీనివాసరాజు, నాయకులు సోమవారం సీఎం చంద్రబాబు నాయుడును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పీఆర్‌టీయూ దైనందిని ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ కృష్ణా జిల్లా అధ్యక్షులు డి. శ్రీను, ఇతర నాయకులు ఉన్నారు.

కృష్ణలంకలో..

కృష్ణలంక: 23వడివిజన్ తెదేపా కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేకు కోశారు. కార్పొరేటర్ గొరిపర్తి నరసింహారావు, వేములపల్లి రంగారావు, కొమ్మా రెడ్డి పట్టాబి తదితరులు పాల్గొన్నారు.



23వడివిజన్ తెదేపా కార్యాలయంలో వేడుకలు

బ్లేడుతో దాడి

పటమట, న్యూస్‌టుడే: రోడ్డు మీద గొడవపడుతున్న వారిని మందలించినందుకు ఒక వ్యక్తిపై దాడి చేసి బ్లేడుతో గాయపరిచిన సంఘటన ఆదివారం రాత్రి పటమటలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పటమట అచ్చమ్మవీధికి చెందిన చాకిరి రామలింగేశ్వరస్వామి (37) ఆదివారం రాత్రి నూతన సంవత్సరం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. రాత్రి 12.30 గంటల సమయంలో ఇంటి బయటకు వచ్చి రోడ్డు మీద నిలుచున్నారు. కొద్ది దూరంలో కొంత మంది వ్యక్తులు గొడవపడుతున్నారు. ఆయన అక్కడికి వెళ్లి అందరూ వెళ్లిపోవాలని మందలించారు. దీంతో నలుగురు వ్యక్తులు రామలింగేశ్వరస్వామిపై దాడి చేశారు. ఒక వ్యక్తి అతని చెంపలపై బ్లేడుతో గాయపరిచాడు. బాధితుడు పటమట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఒక వ్యక్తి పరారీలో ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

కృష్ణలంక, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. రాణిగారితోట కరకట్ట ప్రాంతానికి చెందిన కర్రిబోతుల సన్యాసిరావు(36), సన్యాసమ్మలకు 15 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. భర్త ముఠాపని చేస్తుండగా భార్య జ్యూయలరీ దుకాణంలో స్వీపర్‌గా పనిచేస్తోంది. సన్యాసిరావు వ్యసనాలకు బానిసగా మారి కొద్ది రోజులుగా పనికి వెళ్లకుండా ఇంటివద్దనే ఉండడంతో దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈక్రమంలో సోమవారం ఉదయం భార్య పనికి వెళ్లగా ఇద్దరు కుమార్తెలు ఇంటివద్దనే ఉన్నారు. ఉదయాన్నే బయటకెళ్లిన తండ్రి మధ్యాహ్నానికి ఇంటికి రావడంతో కుమార్తెలు ఆడుకునే నిమిత్తం బయటకు వెళ్లారు. మధ్యాహ్నం 3గంటల సమయంలో పెద్ద కుమార్తె ఇంటికి వచ్చి చూడగా గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని తండ్రి వేలాడుతుండటాన్ని గమనించి ఇరుగుపొరుగువారికి తెలపగా, వారు వచ్చి పరిశీలించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు అతడు మృతిచెందినట్లుగా నిర్ధారించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

నిరుపేదల మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ



కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు అందుకున్న మహిళలతో ఫౌండేషన్ ఛైర్మన్ సజ్జా రత్నకుమార్

ఆటోనగర్, న్యూస్‌టుడే: సమాజంలో నిరాదరణకు గురైన వితంతువులకు, నిరుపేద మహిళలకు ఆదరణ ఫౌండేషన్ ఆర్థిక చేయూతను అందిస్తోందని సంస్థ ఛైర్మన్ సజ్జా రత్నకుమార్ అన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆటోనగర్ వంద అడుగుల రోడ్డులోని మెస్సీయ ఫెలోషిప్ ప్రాంగణంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు అందజేశారు. మెస్సీయ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు సజ్జా ఏలియాజర్, సజ్జా కమల, సజ్జా జ్యోతి, తమ్మారెడ్డి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఓపెన్ చెస్ టోర్నీ విజేత వెంకట సాయితేజ


విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా చెస్ సంఘం సహకారంతో బెజవాడ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో గొల్లపూడిలోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్స్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నీలో టి. వెంకట సాయితేజ విజేతగా నిలిచాడు. మొత్తం నాలుగు రౌండ్ల పాటు నిర్వహించిన టోర్నీలో ఎస్‌కే గఫాల్, ఎన్ఎంఫణికుమార్‌లు తర్వాతి రెండు స్థానాల్లో నిలిచారు. జూనియర్స్ కేటగిరీలో సీహెచ్. అభినవ్, టి. పూజ, భువన తేజ వరుసగా తొలి మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు. సీనియర్స్ కేటగిరీలో డీఎల్‌కేశంకరి ప్రథమ, పి. బృంద గీతిక ద్వితీయ, టి. మోహిత్ తృతీయ స్థానాల్లో నిలిచారు. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర చెస్ సంఘం కార్యదర్శి డి. శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించారు. బెజవాడ చెస్ అకాడమీ కోచ్ చైతన్య కృష్ణ పర్యవేక్షించారు.

జాతీయ స్కేటర్‌కు అభినందనలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరానికి చెందిన బచ్చు వరుణ్‌కృష్ణను సోమవారం తెదేపా నాయకుడు దేవినేని అవినాష్ తన కార్యాలయంలో సన్మానించారు. గత నెలలో కర్ణాటక రాష్ట్రం బెల్గాంలో జరిగిన జాతీయ స్పీడ్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన వరుణ్‌కృష్ణ కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అర్బన్ తెలుగు మహిళా కార్యదర్శి మాధవీకృష్ణ, బెజవాడ రోలర్ స్కేటింగ్ సంఘం కార్యదర్శి బచ్చు మురళీకృష్ణ పాల్గొన్నారు.

జాతీయ నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: దిల్లీలో ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు జరిగే జాతీయ జూనియర్ (అండర్-19)నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు మాచవరంలోని వాణీ హైస్కూల్‌కు చెందిన బి. నవీన్‌కుమార్ ఎంపికయ్యాడని స్కూల్ ప్రధానోపాధ్యాయిని ఎ. ఝాన్సీలక్ష్మి తెలిపారు. గత నెల 23 నుంచి వారం రోజుల పాటు స్థానిక ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొని ఆదివారం రాత్రి నగరం నుంచి దిల్లీ పయనమయ్యాడని పేర్కొన్నారు.



విజయవాడ పశ్చిమ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

భవానీపురం: కుమ్మరిపాలెం సెంటర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుంటూరు జిల్లా మహానాడుకు చెందిన పిల్లి శ్రీనివాసరావు గాయపడ్డాడు. ద్విచక్రవాహనంపై వెళ్తున్న అతనిని కారు ఢీకొనటంతో గాయపడ్డాడు. అతడిని ఆసుపత్రిలో చేర్పించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

క్షణాల్లో వాహనం మాయం!

పైవంతెన మార్గంలో చోరీలు
దుర్గమ్మ భక్తులే లక్ష్యం



వాహనాలు వెళ్లకుండా అడ్డుగా పెట్టిన బారికేడ్లు

భవానీపురం, న్యూస్‌టుడే

ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసే వారు దుర్గమ్మ భక్తులనే లక్ష్యంగా చేసుకుంటున్నారు. దర్శనం చేసి వచ్చేలోగా దొంగతనానికి పాల్పడుతున్నారు. భక్తుల వాహనాలనే లక్ష్యం చేసుకోవటానికి కారణం లేకపోలేదు. కనకదుర్గ పైవంతెన నిర్మాణం నేపథ్యంలో దుర్గగుడి కుమ్మరిపాలెం సెంటర్ వైపు వచ్చే వాహనాలను హెడ్‌వాటర్‌వర్క్స్ సమీపంలో నిలిపేస్తున్నారు. అక్కడ అడ్డంగా ట్రాఫిక్ బారికేడ్లు, సిమెంటు దిమ్మలను ఏర్పాటు చేయటంతో వాహనాలు ముందుకు వెళ్లలేని పరిస్థితి. చేసేది లేక ద్విచక్ర వాహనచోదకులు బారికేడ్లకు సమీపంలోనే తమ వాహనాలను నిలుపుకుని దుర్గమ్మ దర్శనానికి వెళ్తున్నారు. అలా వెళ్లే వారిపై వాహనాల చోరులు నిఘా ఉంచుతున్నారు. దర్శనం చేసుకుని తిరిగి రావటానికి ఎక్కువ సమయమే పట్టే అవకాశం ఉండటంతో తమ హస్తలాఘవాన్ని ప్రదర్శిస్తున్నారు. నిఘా కూడా తక్కువగా ఉండటంతో వారి పని సులువవుతోంది. నిమిషాల వ్యవధిలో వాహనాలను దొంగిలించుకుని వెళ్లిపోతున్నారు. ఇటీవల ఈ విధమైన దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. హెడ్‌వాటర్‌వర్క్స్ సమీపంలో నిలిపి ఉంచిన వాహనాలు కనిపించటం లేదంటూ భవానీపురం స్టేషన్‌లో కేసులు కూడా నమోదవుతున్నాయి.



హెడ్‌వాటర్‌వర్క్స్ సమీపంలో నిలిపిన ద్విచక్ర వాహనాలు

అప్రమత్తత అవసరం

వాహన చోదకులు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం దుర్గగుడి ఘాట్‌లో వాహనాలను అనుమతిస్తున్న దృష్ట్యా కొంచెం దూరమైనా వన్ టౌన్ వైపు నుంచి వెళ్లడమే మంచిది. లేకుంటే వాహనాల హ్యాండిల్ కీతో పాటు చక్రానికి కూడా సేఫ్టీగా మరొక కీ ఏర్పాటు చేసుకుంటే మంచిది. గతంలో వాహనాన్ని దొంగిలించిన తర్వాత ఏదో ఒక ప్రాంతంలో దాచేవారు. ప్రస్తుతం నిమిషాల వ్యవధిలో విడి భాగాలుగా మార్చేస్తున్నారు. కొన్నింటిని గంటల వ్యవధిలోనే సరిహద్దులు దాటించేస్తున్నారు. ఫలితంగా పోలీసులు వాహనాలను దొంగిలించే వారిని గుర్తించటం కూడా కష్టంగా మారుతోంది. ముఖ్యంగా యువకులు వాహనాల దొంగలుగా మారడంతో వారిని పట్టుకోవటం ఆలస్యం అవుతోంది. ముఖ్యంగా రీ సేల్ ఎక్కువగా ఉండే వాహనాలనే ఎంచుకుంటున్నారు. అత్యాధునిక వాహనాలను కూడా దొంగతనాలకు పాల్పడుతున్నారు. దుర్గగుడి మార్గం వద్దనే కాకుండా పున్నమి ఘాట్, భవానీపురం, విద్యాధరపురం ప్రాంతాల్లో వారానికి ఒకటి, రెండు వాహనాలైనా మాయమవుతున్నాయి. గత 5 నెలల్లో 15 ద్విచక్రవాహనాలు చోరీకి గురైనట్లు అంచనా. ముఖ్యంగా కొండలపై ఉండే వారు తమ వాహనాలను దిగువన నిలుపుకుని ఇళ్లకు వెళ్తున్నారు. అలాంటి వాహనాలు చాలా వరకు కనిపించడం లేదు. పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

దొంగతనాల నివారణపై దృష్టి పెట్టాం

హెడ్‌వాటర్ వర్క్స్ సమీపంలో వాహనాలు మాయమవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. కేసులు కూడా నమోదు చేశాం. స్టేషన్ పరిధిలో జరిగే వాహనాల దొంగతనాలపై కూడా దృష్టి సారించాం. కొన్ని వాహనాలను రికవరీ కూడా చేశాం. దొంగలపై నిరంతర నిఘా ఏర్పాటు చేస్తాం. **- కె.శ్రీనివాసరావు, సీఐ, భవానీపురం స్టేషన్**

పేదల సంక్షేమానికి తెదేపా కృషి



ట్రై సైకిళ్లను అందిస్తున్న ఎంపీ కేశినేని నాని

భవానీపురం, న్యూస్‌టుడే: పేదల సంక్షేమం కోసం తెదేపా కృషి చేస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని నాని పేర్కొన్నారు. వికలాంగులకు ట్రైసైకిళ్ళను పంపిణీ చేసే కార్యక్రమం కేశినేని భవన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ నూతన సంవత్సరంలో వికలాంగులకు ట్రైసైకిళ్ళు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. సాధు ప్రకాషరావు (49వ డివిజన్), పొట్నూరి మోనికా కుమారి(25వ డివిజన్)లకు సైకిళ్ళను అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.పట్టాభిరామ్, కార్పొరేటర్ ఉమ్మడి చంటి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఆర్.మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలి



క్యాలెండరును ఆవిష్కరిస్తున్న శాసన మండలి విప్ బుద్ధా వెంకన్న, తదితరులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని శాసనమండలి విప్, తెదేపా అర్బన్ అధ్యక్షుడు బుద్ధా వెంకన్న అన్నారు. మల్లికార్జున పేటలోని తెదేపా కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పశ్చిమ నియోజక వర్గ నాయకులు తయారు చేయించిన నూతన సంవత్సరం క్యాలెండరును సోమవారం ఆయన విడుదల చేశారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ కార్యకర్త మొదలు, నాయకుని వరకు పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. తెదేపా నాయకులు జలసూత్రం శ్రీనివాస్, గుజ్జల వెంకటరెడ్డి, కాండ్రేగుల రవీంద్ర, వికాస్ జైన్, అశోక్‌కుమార్, గుర్రం ప్రసాద్ పాల్గొన్నారు.

✦ కనకదుర్గానగర్‌లో శ్రీదుర్గామల్లేశ్వర ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కేక్‌ను వెంకన్న కోశారు. ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు భక్తులకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా ఫ్లోరు లీడరు హరిబాబు, ఆటో యూనియన్ గౌరవాధ్యక్షుడు రవీంద్ర, అధ్యక్షుడు అప్పారావు పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరల పంపిణీ



మహిళకు చీర అందిస్తున్న కోటేశ్వరరావు

భవానీపురం, న్యూస్‌టుడే: జక్కంపూడికాలనీలో పేద మహిళలకు సీపీఐ నగర సహాయ కార్యదర్శి జి.కోటేశ్వరరావు సోమవారం ఉదయం చీరలు పంపిణీ చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒక స్వచ్ఛంద సంస్థ సహకారంతో యాభై మంది మహిళలకు చీరలను అందజేశారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలకు స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు.

వైకాపా సేవాదళ్ నగర అధ్యక్షుడిగా అక్కిపెద్ది

చిట్టినగర్, న్యూస్‌టుడే: పార్టీని బలోపేతం చేయాలనే దృక్పథంతో వైకాపా సేవాదళ్ ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. వైకాపా సేవాదళ్ నగర అధ్యక్షుడిగా అక్కిపెద్ది శ్రీనివారావును నియమించడంతో ఆయన వెలంపల్లిని మర్యాదపూర్వకంగా పాతబస్తీలోని అతని కార్యాలయంలో సోమవారం కలిశారు. అక్కిపెద్దికి వెలంపల్లి శాలువా కప్పి అభినందించారు. పదవికి వన్నె తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.



భవానీపురం దర్గాలో ప్రార్థనలు చేస్తున్న శ్రీనివాసరావు

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని వైకాపా నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భవానీపురంలోని హజరత్‌గాలిబ్ షాహీద్ దర్గాలో సోమవారం ఆయన ప్రార్థనలు చేశారు.

చిట్టినగర్, న్యూస్‌టుడే: వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర దిగ్విజయంగా సాగాలని, నూతన సంవత్సరం ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు వైకాపా నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా దర్గా, చర్చి, ఆలయాల్లో ప్రార్థనలు, పూజలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఆంగ్ల సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పలువురు వెలంపల్లిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గ్యాస్ సిబ్బంది సేవలు కీలకం



సిబ్బందికి దుస్తులు అందజేస్తున్న రమేష్, హరిబాబు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: గ్యాస్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో క్షేత్రస్థాయి సిబ్బంది పాత్ర కీలకమని భారత్ గ్యాస్ టెరిటరీ మేనేజర్ బి. రమేష్ అన్నారు. చెరువు సెంటరు సమీపంలోని భవానీ గ్యాస్ కంపెనీలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని క్షేత్రస్థాయి సిబ్బందికి ఏక రూప దుస్తులను సోమవారం ఆయన పంపిణీ చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ గ్యాస్ వినియోదారుల సమస్యలపై తక్షణం స్పందించే అవకాశం క్షేత్రస్థాయి సిబ్బందికి ఉంటుందన్నారు. గృహ అవసరాలకు వినియోగించే సిలెండర్లు వ్యాపార అవసరాలకు వినియోగించకుండా హోటళ్లు, తోపుడు బండ్ల వ్యాపారులకు అవగాహన కలిగించే బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. భవానీ గ్యాస్ కంపెనీ నిర్వాహకుడు హరిబాబు మాట్లాడుతూ విజయవాడ టెరిటరీ పరిధిలోని ఏడు జిల్లాల్లో ఉన్న గ్యాస్ కంపెనీలో భవానీ గ్యాస్ వినియోగదారులకు సేవలు అందించడంలో ద్వితీయ స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో సేల్స్ ఆఫీసర్ బ్రహ్మానందం, మేనేజర్ నీలిమ, నాయకులు రాము, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో 20 మంది

భవానీపురం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో మద్యం తాగి వాహనాలను నడుపుతున్న 20 మందిని భవానీపురం స్టేషన్ పోలీసులు ఆదివారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. బైపాస్, క్రాంబ్వే, జాతీయ రహదారులపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వెళ్తున్న వారికి బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేశారు. ఆ పరీక్షల్లో అతిగా మద్యం సేవించి వెళ్తున్న ఇరవై మందిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు.

ప్రారంభానికి సిద్ధంగా విశ్రాంతి భవనం

గొల్లపూడి, న్యూస్‌టుడే: గొల్లపూడి మార్కెట్ యార్డులో హమాలీల కోసం నిర్మించిన విశ్రాంతి భవన నిర్మాణం పూర్తయ్యింది. దాదాపు రూ.15 లక్షల వ్యయంతో నిర్మాణాన్ని పూర్తి చేశారు. భవనాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని అధికారులు పేర్కొన్నారు.

విజయవాడ పశ్చిమ

నూతన సంవత్సర ప్రత్యేక పూజలు

★ భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కేఎల్‌రావునగర్(చిట్టినగర్), న్యూస్‌టుడే: పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గమ్మతో పాటు వినాయకుడు, ఆంజనేయస్వామి, శివుడిని దర్శించుకొని తరించారు. ఆలయ అర్చకుడు వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. చిట్టినగర్‌లోని నగరాల సీతారామ స్వామి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ కట్టారు. అక్కడే కొలువైన పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు కిటకిటలాడారు. కేఎల్‌రావునగర్ వీఎంసీ కాలనీలో ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో, కొత్తపేట గంగానమ్మ అమ్మవారి ఆలయంలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

★ నైజాంగేటు సెంటర్‌లో వైకాపా ముస్లిం మైనార్టీ నగర అధ్యక్షుడు షేక్ గౌస్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజల సమక్షంలో కార్పొరేటర్ బీజాన్‌బీ కేక్ కోశారు. కొత్త సంవత్సరం సుఖసంతోషాలతో ఉండాలని డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, తదితరులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: జగన్మాత కనకదుర్గమ్మ, కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామి, షిర్డీ సాయి విగ్రహాలను అలంకరించిన మండపంలో ఉంచి భజనలు చేస్తూ కామకోటినగర్ వాసులు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కామకోటినగర్‌లోని సిమెంట్ రోడ్డులో వ్యాపారి రామకృష్ణ ఆధ్వర్యంలో మండపాన్ని ఏర్పాటు చేసి ఆయా విగ్రహాలను పెట్టి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నాయకులు గుడివాడ నరేంద్రరాఘవ, జూలూరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

దైవారాధనతో కొత్త ఏడాదికి స్వాగతం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: భగవారాధనతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికితే శుభం కలుగుతుందని కూరపాటి చంద్రశేఖరరావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ జి.యుగంధారాచార్య అన్నారు. పాత బస్తీలోని పాఠశాలలో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ శ్రీకృష్ణ భగవానుడికి 5 వేల గులాబీ పుష్పాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పుష్పారాధన నిర్వహించారు.



శ్రీకృష్ణుడికి పుష్పార్చన చేస్తున్న విద్యార్థులు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని ఆరాధనతో ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కూరపాటి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పెజ్జోనిపేట,న్యూస్‌టుడే: శ్రీనవభారతి పబ్లిక్ పాఠశాలలో కొత్త సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపల్ ముద్దాడ జ్యోతి కేక్ కోసిన అనంతరం మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వర్ణజ్యోతి, సామ్రాజ్యం, సత్య తదితరులు పాల్గొన్నారు.



విజయదుర్గ ఆలయంలో పూజలు



నైజాంగేటు కేంద్రంలో ...

రేపే ముగ్గురమ్మల జాతర



బోనాలు తీసుకెళ్తున్న భక్తులు

కాచవరం (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే : కాచవరం గ్రామంలోని ముగ్గురమ్మల ఆలయం లో అమ్మవార్లకు సోమవారం భక్తులు బోనాలు సమర్పించారు. ముగ్గురమ్మల జాతర బుధవారం నిర్వహించన్ను సందర్భంగా వారం రోజులుగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. కాచవరం పరిసర గ్రామాల్లోని తమిళ క్వారీ కార్మికులు గత 30 ఏళ్ల నుంచి గ్రామస్థుల సహకారంతో ఈ జాతర నిర్వహిస్తున్నారు. వారు కాచవరం కార్వీల సముదాయంలో మరెమ్మ, కాళమ్మ, సత్యమ్మ లకు గుడి నిర్మించి నిత్యం పూజలు చేస్తున్నారు. జాతర సందర్భంగా మహిళలు నిప్పుల కుంపటిని తలపై ఉంచుకుని మొక్కులు తీర్చుకుంటారు. జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయపాలక కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పేర్కొన్నారు.

రైల్వే ఆస్పత్రిలో పండ్ల పంపిణీ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ మెడికల్ బ్రాంచి కార్యదర్శి బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సంఘ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాఘవేంద్ర, ఆమంచి వెంకటేశ్వరరావు అన్ని రైల్వే కార్యాలయాలు తిరిగి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రైల్వే ఆస్పత్రిని సందర్శించి రోగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ్ నాయకులు యడ్ల నాగేంద్రబాబు, రజనీకుమారి, డేగల శ్రీనివాసరావు, శివాజీ, పి.వి.ఎన్.మూర్తి, ఆలీ, మామిళ్లయ్య, మస్తాన్‌రావు, డి.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారికి పండ్లు అందజేస్తున్న వెంకటేశ్వరరావు

స్వచ్ఛ సర్వేక్షణ్ విజయవంతం చేయాలి

పంజాసెంటర్(చిట్టినగర్), న్యూస్‌టుడే: ప్రభుత్వం ఈనెల 4 నుంచి చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షణ-2018 విజయవంతం చేయాలని వీధి నాటకం ద్వారా నగరపాలక సంస్థ ప్రచార కార్యక్రమం చేపట్టింది. వించిపేట, నైజాంగేటు సెంటర్‌లో సోమవారం సాయంత్రం గంగాధర్ కళా బృందం స్వచ్ఛ భారత్‌పై వీధి నాటకం ద్వారా అవగాహన కల్పించింది. తడి, పొడి చెత్తను ఇంటి వద్దనే వేరు చేసేందుకు రెండు బుట్టలను అందించారని, వాటిల్లోనే చెత్తను వేసి పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని సూచించారు. చెత్తను రోడ్లు, కాల్వల్లో పడేస్తే వచ్చే అనర్థాలను వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించాలని, బహిరంగ మల విసర్జన చేయకూడదని సూచించారు.

ఆహ్లాదంగా ఆర్టీసీ ప్రాంగణం



పచ్చదనంతో నిండిన ఆర్టీసీ హౌస్ పరిసరాలు

బస్టేషన్, న్యూస్‌టుడే: పండిట్ నెహ్రూ బస్టేషన్ పరిసరాలు పచ్చదనంతో ప్రయాణికులకు ఆహ్లాదం కలిగిస్తున్నాయి. గతంలో బస్టేషన్ పరిసరాల్లో ప్రయాణికులు రాకపోకలు సాగించాలంటే ముక్కుపుటాలు అదిరేవి. ప్రస్తుతం అధికారులు పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించి పచ్చని మొక్కలతో ఆహ్లాదంగా తీర్చిదిద్దారు. ప్రయాణికులు ఆ పచ్చికలో కాసేపు సేదతీరేందుకు మక్కువ చూపుతున్నారు.

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధన

చిట్టినగర్, న్యూస్‌టుడే: చిట్టినగర్ శ్రీనగరాల సీతా రామస్వామి మహాలక్ష్మి అమ్మవారి కల్యాణ మండపంలో దుర్గాభవానీ నాదస్వర డోలు బ్యాండ్ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం చేపట్టిన త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం అలరించింది. ముందుగా నాదస్వర కళాకారులు త్యాగరాజస్వామి వారి చిత్రపటాన్ని చిట్టినగర్ పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ద్వారకా తిరుమల ఆస్థాన విద్యాంసుడు నర్సీపురం రామజోగులు నాదస్వర కచేరీ ఆకట్టుకుంది. ఆయనకు దుర్గగుడి నాదస్వరం ఆస్థాన విద్వాంసుడు రాళ్లపాటి అచ్చన్న సహకారం అందించారు. డోలు వాయిద్యం దుర్గగుడి ఆస్థాన విద్వాంసుడు రామవరపు చక్రధరరావుకు, జాతీయ అవార్డు గ్రహీత కూర్మాపు సీతారామ్ సహకరించారు. కంచికామకోటి పీఠం ఆస్థాన విద్వాంసుడు డాక్టర్ వి.సత్యనారాయణ నాదస్వర కచేరీ కూడా ఏర్పాటు చేశారు. ఆయనకు ఎంవీ సుబ్బరామయ్య నాదస్వరంతో.. బీఆర్ వెంకటేష్, ఎన్.ఎం.ప్రభు డోలుతో సహకారం అందించారు.



త్యాగరాజస్వామి చిత్రపటం ఊరేగింపులో నాదస్వర విద్వాంసులు



ఆకట్టుకున్న కచేరీ

రహదారి నిర్మాణం పూర్తి



ఇటీవల నిర్మించిన సిమెంటు రహదారి



రోడ్డుకు అడ్డుగా నిర్మాణ సామగ్రి

చిట్టినగర్, న్యూస్‌టుడే: మహంతిపురం రాఘవరెడ్డి రోడ్డు లోతట్టుగా ఉండటంతో ఎత్తు పెంచి సీసీ రహదారి వేస్తున్నారు. సుమారు రూ.19 లక్షల వ్యయంతో నిర్మించే ఈ రోడ్డు పనులను కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి పర్యవేక్షించారు. సుమారు 20 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కళాశాల వరకు పనులు పూర్తి చేశారు. అక్కడ నుంచి సమీపంలోని వినాయకుడి గుడి వరకు ప్రస్తుతం పనులు ఆపారు. రోడ్డంతా వేసి, గుడి ప్రాంతానికి వచ్చే సరికి నిధుల కొరత సాకుతో పనులు ఆపివేస్తున్నారని ప్రజలు గోల పెడుతున్నారు. స్థానిక కార్పొరేటర్ మాత్రం రోడ్డు పనులు ఆపడం లేదని చెబుతున్నారు. దాదాపు రెండు నెలలకు పైగా ఆ రోడ్డుపై వేసిన క్వారీ డస్టుతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. సీసీ రోడ్డు నిర్మాణం చేయడంతో గాలిపీల్చుకున్నారు. అయితే ఇసుక, కంకర, నిర్మాణ సామగ్రి రోడ్డుకు అడ్డంగా ఉంచడంతో పాదచారులు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు. వాటిని పక్కకు తొలగించాలని కోరుతున్నారు.